చిత్ర పరిశ్రమ విశాఖ వచ్చేలా కృషి

- అల్లు అరవింద్ వంటి నిర్మాతలు స్టూడియోల ఏర్పాటుకు ఆసక్తి చూపిస్తున్నారు
- మధ్య తరగతికి సైతం వైజాగ్ ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్ అందుబాటులో ఉండేలా చూస్తాం
- భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



విలేకరులతో మాట్లాడుతున్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, పక్కన విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, తదితరులు

విశాఖపట్నం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి):
హైదరాబాద్‌లో ఉన్న తెలుగు చిత్ర పరిశ్రమ విశాఖపట్నం తరలి వచ్చేలా ప్రయత్నిస్తున్నామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. భీమిలి బీచ్‌రోడ్డులోని తిమ్మాపురంలో గల వైజాగ్ ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్‌ను ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుతో కలిసి శనివారం ఆయన సందర్శించారు. అక్కడ విలేకరులతో మాట్లాడుతూ, విశాఖలో చిత్ర పరిశ్రమకు సంబంధించి వివిధ వర్గాలకు శిక్షణ ఇచ్చే ఉద్దేశంతో పదకొండేళ్ల క్రితం తిమ్మాపురంలో ఈ క్లబ్ (కల్చరల్ సెంటర్) ఏర్పాటు చేశామన్నారు. అయితే వైసీపీ హయాంలో రాజకీయ పునరావాస కేంద్రంగా క్లబ్ మారిపోయిందని, కమిటీ సభ్యులు, వారి వారసులు కూడా అదే పదవుల్లో కొనసాగేలా నిబంధనలు మార్చేశారని ఆరోపించారు. వాటన్నింటినీ సవరించి మధ్య తరగతికి సైతం క్లబ్ అందుబాటులో ఉండేలా చేస్తామన్నారు. విశాఖలో చిత్ర పరిశ్రమ అభివృద్ధి కోసం గతంలో

... మిగతా 8వ పేజీలో

ఇంటర్ ఫలితాలు మెరుగు

ఫస్టియర్‌లో 79%, సెకండియర్‌లో 87% ఉత్తీర్ణత

- గడిచిన ఏడాదితో పోల్చితే ప్రథమ సంవత్సరం 2 శాతం, ద్వితీయ సంవత్సరం 3 శాతం మెరుగుదల
- రాష్ట్ర స్థాయిలో 4, 6 స్థానాల్లో విశాఖ జిల్లా
- ఫలితాల్లో ప్రైవేటు కళాశాలల జోరు



కూర్మదాసు శ్రీజ
992 మార్కులు, ఎంపీసీ



ఆకెళ్ల మేఘనాశర్మ
991 మార్కులు, ఎంపీసీ



శంబంగి మనస్విని
991 మార్కులు, ఎంపీసీ



పి.మహేంద్ర
990 మార్కులు, ఎంపీసీ



కె.జ్వలిత
990 మార్కులు, బైపీసీ



కాళ్ల ఉమా
988 మార్కులు, బైపీసీ

మద్దిలపాలెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి):
ఇంటర్మీడియట్ పరీక్షల్లో జిల్లా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. గత ఏడాదితో పోల్చితే ఉత్తీర్ణతా శాతం ప్రథమ సంవత్సరంలో రెండు శాతం, ద్వితీయ సంవత్సరంలో మూడు శాతం పెరిగింది. ప్రథమ సంవత్సరం 40,098 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 31,866 మంది (79 శాతం), ద్వితీయ సంవత్సరం 36,479 మందికి 31,761 మంది (87 శాతం) ఉత్తీర్ణత సాధించారు.



రాష్ట్రస్థాయిలో విశాఖ జిల్లా ప్రథమ సంవత్సరం ఫలితాల్లో నాలుగు, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఆరో స్థానంలో నిలిచింది. గత ఏడాది ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో రాష్ట్రస్థాయిలో నాలుగో స్థానంలో నిలిచిన జిల్లా ఈ ఏడాది సీనియర్ ఇంటర్‌కు వచ్చేసరికి రెండు స్థానాలు దిగజారింది. గత ఏడాది ప్రథమ సంవత్సరం పరీక్షలు 38,818 మంది రాయగా 30,050 (77 శాతం), ద్వితీయ సంవత్సరం 34,672 మందికి 29,258 మంది (84 శాతం) ఉత్తీర్ణులయ్యారు. 2023లో మొదటి సంవత్సరంలో 63 శాతం, రెండో సంవత్సరంలో 70 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో అన్ని యాజమాన్యాల పరిధిలో మొత్తం 174 జూనియర్ కళాశాలలు (రెసిడెన్షియల్, హైస్కూలు ప్లస్, కేజీబీవీలు, ప్రైవేటు కళాశాలలు కలిపి) ఉన్నాయి. వాటిలో 147 ప్రైవేటు విద్యా సంస్థలు ఫలితాల సాధనలో ముందంజలో ఉన్నాయి. ప్రైవేటు కళాశాలల్లో ప్రథమ సంవత్సరం 35,897 మంది పరీక్షలు రాయగా 28,778 మంది (80.16 శాతం), ద్వితీయ ఏడాది 32,267 మందికి 27,944 మంది (86.6 శాతం) ఉత్తీర్ణులయ్యారు. కాగా ఫలితాలకు సంబంధించి బాలురు, బాలికల వివరాలు విడుదలలో ఇంటర్ బోర్డు అధికారులు విఫలమయ్యారు.



భోగి శ్రీకర్
466 (ఎంపీసీ, ఫస్టియర్)

జిల్లాలో గత నాలుగేళ్లలో ఇంటర్ ఫలితాలు

సంవత్సరం	ప్రథమ	ద్వితీయ
2021-22	59%	65%
2022-23	63%	70%
2023-24	77%	84%
2024-25	79%	87%

ఒకకేషనల్ ఫలితాలు

ఒకేషనల్ గ్రూపు పరీక్షల్లో జిల్లా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. జిల్లాలోని 17 కళాశాలల నుంచి 2,820 మంది పరీక్షలు రాయగా 2,086 మంది (74 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరం 69 శాతం, రెండో సంవత్సరం 79.25 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. గత ఏడాది ప్రథమ సంవత్సరంలో 68 శాతం, రెండో సంవత్సరంలో 80 శాతం ఉత్తీర్ణత పొందారు. గత ఏడాదితో పోల్చితే ఈ

... మిగతా 8వ పేజీలో

ఇంటర్‌లో ప్రభుత్వ కళాశాలలు ఫెయిల్

రాష్ట్ర స్థాయిలో అట్టడుగున విశాఖ జిల్లా

- ప్రథమ సంవత్సరం 34.17 శాతం, ద్వితీయ సంవత్సరం 55 శాతం ఉత్తీర్ణత
- తీరుమారని 'హైస్కూల్ ప్లస్'
- కొమ్మాది గిరిజన సంక్షేమ కళాశాలలో 98.73 శాతం ఉత్తీర్ణత
- కేజీబీవీల్లో 63.82%, బీసీ సంక్షేమ కళాశాలల్లో 88.04, సాంఘిక సంక్షేమ శాఖలో 70.96 శాతం పాస్

విశాఖపట్నం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి):
ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు పేలవమైన పనితీరు కనబరచాయి. ప్రథమ సంవత్సరం 34.17 శాతం, ద్వితీయ సంవత్సరం 55 శాతం ఉత్తీర్ణతతో విశాఖ జిల్లా రాష్ట్రంలో చివరి స్థానం (26)లో నిలిచింది. తొమ్మిది జనరల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రథమ ఏడాది 1,539 మందికి 526 (34.17 శాతం), ద్వితీయ ఏడాది 1,260 మందికి 687 మంది (55 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ ఏడాదికి సంబంధించి వీఎస్ కృష్ణా జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత మరీ దారుణంగా ఉంది. ఆ కళాశాలలో 481 మందికి కేవలం 79 మంది (16.42 శాతం) ఉత్తీర్ణత సాధించారు. మల్కాపురం కళాశాలలో 23 మందికి నలుగురు (17.39 శాతం), ఇస్లాంపేటలో 40 మందికి తొమ్మిది మంది (22.5 శాతం), పెందుర్తిలో 144కి 46 (32 శాతం), మధురవాడలో 116 మందికి 33 మంది (28.45 శాతం), భీమిలిలో 139 మందికి 47 మంది (33.8 శాతం), అగనంపూడిలో 129 మందికి 56 మంది (43.41 శాతం), ఆనందపురంలో 12 మందికి ఆరుగురు (50 శాతం), నగరంలోని మహిళా జూనియర్ కళాశాలలో 455 మందికి 246 మంది (54.07) ఉత్తీర్ణులయ్యారు.



ద్వితీయ సంవత్సరం...ఆనందపురంలో ఎనిమిది మందికి ఇద్దరు(25శాతం), ఇస్లాంపేటలో 37 మందికి 13 మంది (33 శాతం), మల్కాపురంలో 27 మందికి పది మంది (37.04 శాతం), కృష్ణా జూనియర్ కళాశాలలో 377కి 155 మంది (41.11 శాతం), పెందుర్తిలో 163 మందికి 73 మంది (44.79 శాతం), మధురవాడలో 64 మందికి 32 మంది (50 శాతం), భీమిలిలో 109 మందికి 65 మంది (59.3 శాతం), అగనంపూడిలో 87 మందికి 59 మంది (68 శాతం), మహిళా జూనియర్ కళాశాలలో 388 మందికి 278 మంది (71.65 శాతం) మంది పాసయ్యారు.

ఒకేషనల్‌లో...

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఒకేషనల్ విద్యార్థులు ప్రథమ సంవత్సరం 951 మందికి 665 మంది (69.9 శాతం), ద్వితీయ సంవత్సరం 918 మందికి 745 మంది (81.15 శాతం) ఉత్తీర్ణులయ్యారు. వీఎస్ కృష్ణా ఒకేషనల్ కళాశాలలో ప్రథమ ఏడాది 296 మందికి 167 మంది (56.4శాతం), ద్వితీయ ఏడాది 305 మందికి 217 మంది (71.15 శాతం) ఉత్తీర్ణత సాధించారు.

'హైస్కూల్ ప్లస్' తీరు మారలేదు

జిల్లాలోని ఆరు ఉన్నత పాఠశాలల్లో (హైస్కూలు ప్లస్) ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహిస్తున్నారు. అయితే

... మిగతా 8వ పేజీలో

యూజీడీ నిర్వహణపై మహా నిర్లక్ష్యం

ఇంజనీరింగ్ అధికారుల మధ్య సమన్వయలోపం

- నగరవాసులకు శాపం
- మూడు నెలలుగా పనిచేయని పాండురంగాపురం పంప్‌హౌస్
- వ్యర్థాలను నేరుగా సముద్రంలోకి వదిలేస్తున్న సిబ్బంది
- 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితం కావడంతో అధికారుల్లో చలనం
- సమస్య ఇప్పుడే తెలిసినందున ప్రతిపాదనలు తయారుచేస్తామని ఏఈ ప్రకటన
- అబ్బే ఎప్పుడో పైప్‌లైన్ మార్చడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని ఈఈ వివరణ
- బీచ్‌రోడ్డులోని పంప్‌హౌస్‌ల నిర్వహణ స్మార్ట్ సిటీ ప్రాజెక్టు విభాగానిదని మరొక అధికారి వాదన



(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)
జీవీఎంసీలోని భూగర్భ డ్రైనేజీ (యూజీడీ) ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది మధ్య సమన్వయం లోపించిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించడం లేదు. అదేవిధంగా కిందిస్థాయి అధికారులు, సిబ్బంది సమస్యలను పైకి తెలియజేయడం లేదు. దీంతో నెలల తరబడి సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. బీచ్‌రోడ్డులోని పాండురంగాపురం వద్ద ఉన్న యూజీడీ పంప్‌హౌస్ మూడు నెలలుగా పనిచేయకపోవడంతో

... మిగతా 8వ పేజీలో

రుషికొండలో అక్రమ నిర్మాణాలు

నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్న జీవీఎంసీ సిబ్బంది

ఏడాదైనా చర్యలు చేపట్టని వైనం

- బీచ్‌రోడ్డులో పెరిగిపోతున్న అనధికార కట్టడాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి):
రుషికొండలో ప్రభుత్వ భూములను ఆక్రమించి పలువురు వాణిజ్య సముదాయాలు నిర్మించారు. అనుమతులు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. మరికొందరు సీఆర్‌జెడ్ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు చేపట్టారు. వీటిపై స్థానికులు ఫిర్యాదు చేస్తే జీవీఎంసీ అధికారులు గత ఏడాది మే నెలలో నోటీసులు జారీచేసి చేతులు దులుపుకున్నారు. దాంతో ఫిర్యాదీలు నేరుగా హైకోర్టును ఆశ్రయించారు. ఫిర్యాదును స్వీకరించిన హైకోర్టు...ఆక్రమణదారులపై ఏమి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని ఈ నెల 11న జీవీఎంసీకి నోటీసులు జారీ చేసింది.



రుషికొండ ప్రధాన రహదారి పక్కన అనుమతులు లేకుండా నిర్మించిన వాణిజ్య సముదాయాలు.


అధికారుల ఉదాసీన వైఖరి వల్ల బీచ్ రోడ్డులో అక్రమ నిర్మాణాలు పెరుగుతున్నాయి. రుషికొండ ప్రధాన రహదారి పక్కన జిరాయితీ భూమి కలిగిన కొందరు...వెనుక గల ప్రభుత్వ భూమి (బీచ్)ని ఆక్రమించి అదనపు నిర్మాణాలు చేపట్టారు. వాటికి జీవీఎంసీ అనుమతులు లేవు. ఈ రహదారి ప్రస్తుతం 40 మీటర్ల వెడల్పున ఉంది. వీఎంఆర్‌డీఏ మాస్టర్ ప్లాన్‌లో 60 మీటర్లకు విస్తరించాలని మూడేళ్ల క్రితమే

... మిగతా 8వ పేజీలో



వైసీపీకి మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డి కుమారుడు గుడ్‌బై

- జనసేనలో చేరుతున్నట్టు ప్రకటించిన 74వ వార్డు కార్పొరేటర్ వంశీరెడ్డి
- ఆక్రమణలు కాపాడుకోవడానికేనని ప్రచారం



తిప్పల వంశీరెడ్డి

విశాఖపట్నం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి):
గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కుమారుడు, 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పారు. త్వరలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరనున్నట్టు శనివారం ప్రకటించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు... తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని కుమారులిద్దరూ రెచ్చిపోయారనే విమర్శలు వెల్లువెత్తాయి. 74వ వార్డు కార్పొరేటర్‌గా ఉన్న వంశీరెడ్డి తన వార్డులో పెద్దఎత్తున ప్రభుత్వ భూముల ఆక్రమణకు పాల్పడ్డారని, దయాల్‌నగర్ కొండపై ఇళ్లు నిర్మించుకున్నవారి నుంచి డబ్బులు డిమాండ్ చేశారని, అడిగినంత ఇవ్వకపోతే జీవీఎంసీ, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదుచేసి నిర్మాణాలను కూల్చివేయించారనే ఆరోపణలు ఉన్నాయి. వంశీరెడ్డి ఆక్రమణలపై ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. పెదగంట్యాడలో ప్రైవేటు భూమిని కొనుగోలు చేసిన వ్యక్తులు కొందరు దానిని అనుకుని ఉన్న ప్రభుత్వ

... మిగతా 8వ పేజీలో



వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

నగరంలోని ఆర్‌కే బీచ్‌లో హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

- వివరాలు 10వ పేజీలో

ఎస్సీ నిరుద్యోగులకు స్వయం ఉపాధి రుణాలు

- జిల్లాకు 406 యూనిట్లు మంజూరు
- రూ.16.88 కోట్లు కేటాయింపు
- రూ.6.68 కోట్లు సబ్సిడీ
- 14 నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకూ దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం

విశాఖపట్నం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి):
జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంస్థ ఆధ్వర్యంలో 2025-25 ఆర్థిక సంవత్సరానికిగాను ఎస్సీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14 నుంచి మే పదో తేదీ వరకు దరఖాస్తు

... మిగతా 8వ పేజీలో



చోర సంవాదం పఠిస్తున్న వైదికులు



నీలుడుగా (దొంగ) సీతారామాచార్యుల బృందం



రాజాలంకరణలో గోవిందరాజస్వామి

అప్పన్న ఉంగరం అపహరణ

- బృందంపై దొంగల దాడి
- భక్తి తత్వాన్ని చాటిన మృగయోత్సవం

సింహాచలం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి వార్షిక తిరుకల్యాణ మహోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి మృగయోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా స్వామివారు తన దేవేరులతో, మంది మార్బలంతో కలిసి అడవికి వేటకు వెళ్లారు. ఆ సమయంలో నీలుడు (తిరుమంగై ఆళ్వార్) అనే చోరుడు దారి కాచి ఆ మార్గం గుండా వెళ్లే వారిని దోచుకునే క్రమంలో స్వామి వారి బృందాన్ని కూడా అటకాయించి నగలు అపహరిస్తాడు, ఈమేరకు స్వామివారి వేలికి ఉన్న ఉంగరాన్ని కూడా అపహరిస్తాడు. ఈ ఉదంతాన్ని ఆలయ అర్చకులు వేడుకగా నిర్వహించారు. రాత్రి ఆరాధన తరువాత ఉత్సవ మూర్తి గోవిందరాజస్వామిని స్వర్ణాభరణాలతో అలంకరించి అశ్వవాహనం మీద, మరో పల్లకిలో తిరుమంగై ఆళ్వార్ (నీలుడు)ను, అమ్మవార్లను ఇంకొక పల్లకిలో ఉంచి మాడవీధుల మా ర్గంలో తీసుకువచ్చారు. మార్గ మధ్యలో నీలుడు (చోరుడు)గా ఆలయ పురోహితుడు కరి సీతారామాచార్యులు నటించి హడావిడి చేసిన తీరు భక్తులను ఆకట్టుకుంది.ఈ సందర్భంలో నీలుడు విగ్రహానికి స్వామి శరసంధానం చేసినట్టు భావించి విగ్రహ మెడను ఒరిగినట్టు చేయడం ఉత్సవంలో విశేషం. అనంతరం అంతరాలయం లో స్వామివారికి పవళింపు సేవ మంగళాశాసనములు జరిపి కావాట బంధనముతో ఆరవ రోజు కార్యక్రమాలు ముగిసాయి. ఉత్సవాన్ని స్థానాచార్యులు రాజగోపాల్ నడిపించగా ఈఓ సుబ్బారావు ఆదేశాల మేరకు ఏఈఓ ఆనందకుమార్, పర్యవేక్షణాధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ ఉత్సవానికి కొనసాగింపుగా ఆదివారం ఉద యం 8 గంటలకు వినోదోత్సవం పేరుతో ఉంగా రాన్ని వెతికే ఉత్సవం నిర్వహించనున్నారు.



స్వామివారికి చక్రస్నానం చేస్తున్న వైదికులు

సంప్రదాయబద్ధంగా చక్రస్నానం

ఉత్సవాల్లో భాగంగా చూర్ణోత్సవాలు, వసంతోత్సవం, చక్రస్నానాలు నిర్వహించి మహా పూర్ణాహుతి సమర్పించారు. దీంతో విశేష హోమాలు పరిసమాప్తమయ్యాయి. వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభారాధనలు పూర్తిచేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులు, ఆళ్వార్లతో శోభాయమానంగా అలంకరించి కల్యాణ మండపంలోని ప్రత్యేక వేదికపై అధిష్టింపజేశారు. స్థానాచార్యులు రాజగోపాల్ సారథ్యంలో షోడశోపచారాల పూజలు చేసి పురాణ, ఇతిహాసాలు, చతుర్వేదాలు, శాంతిపాఠం పఠించారు. అనంతరం యాగశాలలో నిత్య హోమం చేసి మహాపూర్ణాహుతి జరపడంతో నిత్య హోమాలు ముగిసాయి. తరువాత చక్ర పెరుమాళ్‌ను పల్లకిలో ఉంచి మాడ వీధుల్లో తిరువీధి జరిపి, గంగధార వద్దకు తీసుకువెళ్లారు.అక్కడ స్వామి, అమ్మవార్లు, ఆళ్వార్లకు పంచామృతాభిషేకాలు చేసి గంగధారలో చక్ర స్వామివారిని ఉంచి స్నానాన్ని జరపగా ఆ ధారల్లో భక్తులు, దేవస్థానం ఈఓ సుబ్బారావు, వైదికులు స్నానాలు ఆచరించారు. అనంతరం వసంతోత్సవం పురస్కరించుకుని వైదికులు, సిబ్బంది, భక్తులు రంగులు చల్లుకున్నారు.



శిలాఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విద్యార్థులకు కళాశాల దిశ కీలకం

ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు చదువులో రాణించి నూతన ఆవిష్కరణలు చేపట్టాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచించారు. శనివారం ఆయన గొల్లలపాలెం కేజీబీవీలో రూ.34.80 లక్షలతో నిర్మించిన ప్రహరీ గోడ, రూ. 41. 60 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవితానికి కళాశాల విద్య కీలకమని, ఇంటర్ నుంచే భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని చెప్పారు. నేర్చుకోవాలనే తపన, జిజ్ఞాస, ఆసక్తి జీవితాన్ని ప్రభావితం చేస్తాయన్నారు. బాలికలు అన్ని రంగాల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గాడు చిన్నికుమారిలక్ష్మి, గంటా అప్పలకొండ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, నాయకులు గొలగాని నరేంద్రకుమార్, ఎరబాల అనిల్ ప్రసాద్, విద్యాలయం ఎస్ఎంసీ ఛైర్మన్ చందవరపు కుమార్, డీఈవో ప్రేమ్‌కుమార్, సమగ్ర శిక్ష ఏపీసీ చంద్రశేఖర్‌రావు, జడ్పీ ప్రసన్నవాణి, ఎస్ఎంసీ వైస్ ఛైర్మన్ ఇంటి రవణమ్మ, ప్రిన్సిపాల్ గంగా కుమారి, బీజేపీ నాయకులు రామానాయుడు, జనసేన నాయకుడు దివాకర్ పాల్గొన్నారు.

ఎన్‌డీఏలో తేజేశ్వర్‌కు 84వ ర్యాంకు



పద్మనాభం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన ఎర్నింటి తేజేశ్వర్ యూపీ ఎస్సీ నిర్వహించిన నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డీఏ)లో జాయతీ స్థాయిలో 84వ ర్యాంకు సాధించాడు. తేజేశ్వర్ కోరుకొండ సైనిక్ స్కూల్‌లో ప్లస్ టూ చదువుతున్నాడు. 2018-25 పాసింగ్ అవుట్ బ్యాచ్‌కు చెందిన ఆయన ఇంటర్ చదువుతుండగానే ఎస్ఎస్‌బీలోని 154వ ఎన్‌డీఏ పరీక్షలకు హాజరయ్యాడు. దేశం మొత్తమ్మీద లక్షలాది మంది ఈ పరీక్షలకు హాజరుకాగా 8303 మంది ఉత్తీర్ణత సాధించారు.. తుది జాబితాలో 792 మందిని ఎంపిక చేయగా అందులో తేజేశ్వర్ 84వ స్థానంలో నిలిచాడు. ఈ ర్యాంకుతో రక్షణ రంగంలో ఆఫీసర్ క్యాడర్‌లో విధులు నిర్వర్తించే అవకాశం కలుగుతుంది. నేవీలో చేరాలన్న కలతో లక్ష్య సాధన కోసం కృషి చేసి ఈ ఫలితాన్ని సాధించానని విద్యార్థి తెలిపారు. తల్లిదండ్రులు ఎర్నింటి పద్మనాభం, ఆదిలక్ష్మి దంపతులు వ్యాపారం ద్వారా జీవనం సాగిస్తూ కుమారుడ్ని చదివించారు.

26 నుంచి పోలమాంబ జాతర

సాగర్‌నగర్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : రుషికొండ ప్రజల ఆరాధ్య దైవం పోలమాంబ అమ్మవారి జాతర ఈనెల 26 నుంచి 29 వరకు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. జాతర గురించి ఈనెల 24న చాటింపు వేయిస్తామని చెప్పారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు మూడు రోజులు కూడా ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారన్నారు.

వాంబే కాలనీలో లైట్లు ఏర్పాటు

మధురవాడ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ ఏడో వార్డు పరిధి లోని వాంబే కాలనీలో ఏర్పాటు చేసిన రింగ్ లైట్లను కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ శనివారం ప్రారంభించారు. జోన్-2 అధికారులు ప్రధాన కూడళ్లలో ఈ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంగమ్మ మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వార్డులో అభివృద్ధి పనులు జోరందుకున్నాయన్నారు. త్వరలో మిగతా కాలనీల్లో కూడా లైట్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి పిళ్లా వెంకటరావు, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

అప్పన్న కల్యాణోత్సవాల్లో నేటి కార్యక్రమాలు

సింహాచలం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : అప్పన్న స్వామి వార్షిక తిరు కల్యాణ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం 6 గంటలకు సుప్రభాత దర్శనం, అవకాశ దర్శనం, 8 గంటలకు వినోదోత్సవం, ముత్యాల పల్లకి సేవ జరగ నున్నాయి. 11.30 నుంచి 2.30 వరకు మహా సంప్రోక్షణ, ఆరాధన, బాలభోగం, రాజభోగం నివేదనలు చేస్తారు. ఆ సమయంలో భక్తులకు దర్శనాలు నిలిపివేస్తారు. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 6 వరకు దర్శనాలు కల్పిస్తారు. సాయంత్రం 6 నుంచి దర్శనాలు నిలిపివేసి రాత్రి ఆరాధన, పుష్పయాగం, ద్వాదశారాధనలు, సప్తావరణం, దర్పణ సేవ, ఉంజల్ సేవ, పవళింపు సేవ, ఏకాంతసేవ జరుగుతాయి.

ఇద్దరిని కాపాడిన లైఫ్ గార్డులు

సాగర్‌నగర్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : రుషికొండ బీచ్‌లో సముద్ర స్నానాలకు దిగి ప్రమాదానికి గురైన ఇద్దర్ని లైఫ్‌గార్డులు రక్షించారు. ఛత్తీస్‌గఢ్‌లోని రాయపూర్ ప్రాంతానికి చెందిన ఆరుగురు రుషికొండ బీచ్‌కు శనివారం విహార యాత్రకు వచ్చారు. వారిలో అయుష్ ఠాకుర్ (17), సత్యం ఠాకుర్ (17) స్నానాలు చేస్తూ.. ప్రమాదంలో చిక్కుకున్నారు. కెరటాల్లో కొట్టుకుపోతున్న వారిని గమనించిన మిగతా వారు కేకలు వేయడంతో సమీపంలో విధులు నిర్వర్తిస్తున్న లైఫ్‌గార్డులు స్పందించి రక్షించారు. మెరైన్ పోలీసులు వారికి కౌన్సిలింగ్ ఇచ్చి విడిచిపెట్టారు.

రేవిడిలో సీపీఎం ఆందోళన

పద్మనాభం రూరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రేవిడి గ్రామంలో విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిరసిస్తూ.. సీపీఎం నాయకులు శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎం. పైడిరాజు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వల్ల ప్రజలపై భారం పడుతుందన్నారు. కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు ఆదినారాయణ, నరసింగరావు, అప్పారావు, రాము, అప్పలనాయుడు పాల్గొన్నారు.

చిత్ర పరిశ్రమ విశాఖ వచ్చేలా కృషి

... 7వ పేజీ తరువాయి

రామానాయుడు స్టూడియో నిర్మాణానికి ప్రభుత్వం భూమి కేటాయించిందన్నారు. ఇప్పుడు అల్లు అరవింద్ వంటి నిర్మాతలు ఇక్కడ స్టూడియోల ఏర్పాటుకు ఆసక్తి చూపిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ, ఈ క్లబ్‌ను ఉన్నత స్థాయిలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చామన్నారు. రాజకీయాలు, గ్రూపులకు తావు లేకుండా చేస్తామని చెప్పారు.

ఇంటర్ ఫలితాలు మెరుగు

... 7వ పేజీ తరువాయి

ఏడాది ఒకేషనల్ ఫలితాలు కాస్త అటుఇటుగా నమోదయ్యాయి.

కార్పొరేట్ కళాశాలదే పైచేయి

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో మార్కులపరంగా కార్పొరేట్ కళాశాలల విద్యార్థులు ముందువరుసలో నిలిచారు. ఎంపీసీలో శ్రీచైతన్య విద్యార్థులు కూర్మ దాసు శ్రీజ (కూర్మన్నపాలెం) 1000కి 992 మార్కులు, ఆకెళ్ల మేఘనాశర్మ 991 మార్కులు, శంబంగి మనస్విని 991, పి.మహేంద్ర 990 మార్కులు తెచ్చుకున్నారు. బైపీసీలో కె. జ్వలిత 990 మార్కులు సాధించింది. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో శ్రీచైతన్య, నారాయణ విద్యా సంస్థల విద్యార్థులు భోగి శ్రీకర్ 470కి 466, బి.భావనికృతి 466, కె.నైనిష 466 మార్కులు, బైపీసీలో కె.మేఘన, కె.మధురిమ, వెంకటసాయి శ్రీకర్, ఎం.ముస్కాన్, ఎంవీ కీర్తన, పి.యామిని, ఎస్.దీపిక, ఎం.భార్గవి 435 మార్కులు సాధించారు.

ఇంటర్ ఫలితాల్లో బాలికల ప్రతిభ

భీమునిపట్నం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్ ఫలితాల్లో భీమిలి కేజీబీవీ బాలికలు ప్రతిభ చూపారు. బైసీపీ ప్రథమ సంవత్సరం నుంచి 38 మంది పరీక్షలకు హాజరు కాగా 26 మంది ఉత్తీర్ణత సాధించారు. వారిలో ప్రణతి 434 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది.

పద్మనాభం కేజీబీవీలో 88 శాతం

పద్మనాభం : పద్మనాభంలోని కేజీబీవీ విద్యార్థినులు ద్వితీయ ఇంటర్‌లో 88.4 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ నుంచి 26 మంది పరీక్షలకు హాజరు కాగా 23 మంది ఉత్తీర్ణత సాధించారు. జి. దివ్య 907 మార్కులు, ఆర్.శిరీష 895 మార్కులు పొందారు. ప్రథమ సంవత్సరంలో ఎం. సుస్మిత 452 మార్కులు పొందారు. ప్రథమ సంవత్సరం పరీక్షల్లో 34 మందికి 14 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. కాగా రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో ప్రారంభించిన ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో 7 మంది పరీక్షలకు హాజరు కాగా అందరూ ఫెయిల్ అయ్యారు. సీఈసీలో 24 మంది పరీక్షలు రాయగా కేవలం ముగ్గురు మాత్రమే ఉత్తీర్ణత



హేమలత (958), వసంత (975)

సాధించారు. కొత్తగా జూనియర్ కళాశాల ఏర్పాటు చేసినా, సిబ్బంది నియామకం చేయక పోవడంతో ఉత్తీర్ణత దెబ్బతింది.

ఆనందపురం : మండలంలోని ఎల్‌వీపాలెంలో ఉన్న కేజీబీవీ బాలికల విద్యాలయం విద్యార్థినులు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. విద్యాలయానికి చెందిన ఎస్. వసంత 975/1000, కె. హేమలత 958/1000 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ద్వితీయ సంవత్సరంలో 26 మంది పరీక్షలకు హాజరుకాగా 22 మంది పాసయ్యారు. అందులో నలుగురు 900 దాటి మార్కులు సాధించారు.

పరీక్ష ఫెయిల్ కావడంతో విద్యార్థి ఆత్మహత్య



తగరపువలస, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : తగరపువలసలోని కొండపేటకు చెందిన ఇంటర్ విద్యార్థి గుండు చరణ్ తేజ (18) పరీక్ష ఫెయిల్ కావడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భీమిలి సీఐ తిరుమలరావు తెలిపిన వివరాలు ప్రకారం... కొంటపేటకు చెందిన శివప్రసాద్ ఒడిశాలో కాంట్రాక్ట్ పనులు చేస్తుంటారు. అతనికి భార్య అరుణ కుమారి, ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు యశ్వంత్ డిగ్రీ చదువుతుండగా, చిన్న కుమారుడు చరణ్ తేజ తగరపువలసలోని ప్రైవేటు పాఠశాలలో ఇంటర్ చది వాడు. శనివారం విడుదలైన ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో ఫిజిక్స్ తప్పిపోయాడు. ఎంతో బాగా పరీక్ష రాసినా తప్పిపోవడంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఉన్న ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్సాహంగా హనుమాన్ జయంతి

ఆనందపురం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : హనుమాన్ జయంతి పురస్కరించుకుని బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆనందపురం కూడలిలో శనివారం భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పద్మనాభం, ఆనందపురం, భీమిలి మండలాల నుంచి యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహమూర్తి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత భక్తిభావం పెంపొందించుకుని ముందుకు సాగాలన్నారు. అనం తరం సుమారు 1500 బైక్‌లతో ప్రారంభమైన ర్యాలీ ఆనందపురం పూలమార్కెట్, మధురవాడ, పీఎంపాలెం మీదుగా విశాలాక్షినగర్ నుంచి కాళీమాత ఆలయం వరకు సాగింది. అక్కడ హనుమాన్ విజయోత్సవ కమిటీ ప్రతినిధి తమ్మిన నరసింగరావు ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు.

భీమిలి నుంచి రెండు వేల మంది

భీమునిపట్నం (రూరల్) : నగరంలోని ఆర్‌కే బీచ్‌లో శనివారం జరిగిన హనుమాన్ శోభా యాత్రకు భీమిలి మండలంలోని పలు గ్రామాల నుంచి రెండు వేల మంది బీజేపీ కార్యకర్తలు బైక్‌లపై ర్యాలీగా వెళ్లారు. చిప్పాడ, అన్నవరం, సింగనబంద, గొల్లలపాలెం, నగరపాలెం, తాటితూరు గ్రామాలతో పాటు జీవీఎంసీ పరిధిలోని చిల్లపేట, జీరుపేట, వలందపేట, సంగివలస, తగరపువలస ప్రాంతాలకు చెందిన వారు కూడా వెళ్లారు. తొలుత వారంతా ఆయా గ్రామా ల్లోని రామాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి, అనంతరం బైక్‌లపై భీమిలి క్రాస్ రోడ్డు వరకు వెళ్లారు. అక్కడి నుంచి ఆనందపురం మండలానికి చెందిన కార్యకర్తలతో కలిసి ఆర్‌కే బీచ్‌కు వెళ్లారు. పార్టీ నాయకులు రామానాయుడు, కైలాస్‌రెడ్డి, తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.



ఆనందపురం : బైక్ ర్యాలీలో పాల్గొన్న యువత

మధురవాడ : జీవీఎంసీ ఏడో వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. మానం ఆంజనేయనగర్‌లో ఉన్న హనుమాన్ విగ్రహాన్ని సుందరంగా అలంకరించి, భక్తులు వడమాలలు సమర్పించారు. కొందరు సింధూర పూజలు, తమలపాకులతో అర్చనలు చేశారు. అనంతరం జైశ్రీరామ్ నినాదంతో నగర సంకీర్తనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో లలిత త్రిపుర సుందరీదేవి సమేత మహా కామేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త బొడ్డేపల్లి సురేశ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రభుత్వ కళాశాలలు ఫెయిల్

... 7వ పేజీ తరువాయి

తొలి నుంచి హైస్కూలు ప్లస్‌లు ఫలితాల సాధనలో విఫలమవుతూనే ఉన్నాయి. ఈ ఏడాది ప్రథమ సంవత్సరం 167 మందికి 25 మంది (14.97 శాతం), ద్వితీయ సంవత్సరం 111 మందికి 22 మంది (19.81 శాతం) ఉత్తీర్ణత సాధించారు.

గిరిజన సంక్షేమ శాఖ కళాశాల విద్యార్థులు ప్రతిభ

కొమ్మాదిలో గల గిరిజన సంక్షేమ శాఖ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ చూపారు. ప్రథమ ఏడాది 79 మందికి 78 మంది (98.73 శాతం), ద్వితీయ ఏడాది 81 మందికి 78 మంది (96.29 శాతం) మంది పాసయ్యారు. జిల్లాలో మూడు సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం 155 మందికి 110మంది (70.96 శాతం), ద్వితీయ సంవత్సరం 173 మందికి 135 మంది (78.03 శాతం), సింహాచలం బీసీ గురుకుల జూనియర్ కళాశాలలో ప్రథమ ఏడాది 92కి 81 మంది (88.04 శాతం), ద్వితీయ ఏడాది 79కి 74 మంది (93.67శాతం), నగరంలో ఉన్న ఏకైక ఎయిడెడ్ కళాశాలలో ప్రథమ ఏడాది 294కి 202 మంది (68.7శాతం), ద్వితీయ ఏడాది 250కి 180 మంది (72శాతం) ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలోని మూడు కేజీబీవీల్లో ప్రథమ ఏడాది 94 మందికి 60 మంది (63.82 శాతం), ద్వితీయ ఏడాదిలో 90కి 53 మంది (58.88 శాతం) ఉత్తీర్ణులయ్యారు.

రుషికొండలో అక్రమ నిర్మాణాలు

... 7వ పేజీ తరువాయి

నిర్ణయించారు. అలాగే అటు,ఇటు మరో 10 మీటర్ల చొప్పున గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయాల్సి ఉంది. దాని ప్రకారం రహదారిని అభివృద్ధి చేస్తే ఇప్పుడు అక్కడ నిర్వహిస్తున్న వాణిజ్య సముదాయాలు ఏవీ మిగలవు.

అనధికార నిర్మాణాలు

వాణిజ్య సముదాయం నిర్మించాలంటే తప్పనిసరిగా జీవీఎంసీ నుంచి ప్లాన్ అప్రూవల్ తీసుకోవాలి. అలా ప్లాన్ కోసం దరఖాస్తు చేస్తే...అది మాస్టర్ ప్లాన్ రహదారి కాబట్టి అనుమతులు ఇవ్వరు. విస్తరణలో పోయే స్థలానికి టీడీఆర్ మాత్రమే వస్తుందని, నిర్మాణం చేయకూడదని చెబుతారు. ఈ విషయం తెలిసే అక్కడ ప్రైవేటు (జిరాయితీ) భూమి ఉన్నవారు ఎవరూ ప్లాన్‌కు దరఖాస్తు చేయకుండా అక్రమంగా కట్టేస్తున్నారు. పనిలో పనిగా వెనుక సీఆర్‌జెడ్‌లోని ప్రభుత్వ భూమి కలిపేసుకుంటున్నారు. ఫిర్యాదు వచ్చిన తరువాత కనీసం వాటిపై చర్యలు చేపట్టాల్సిన యంత్రాంగం మిన్నకుండిపోయింది. దీని వెనుక భారీగా నగదు చేతులు మారిందని, ఎనిమిదో వార్డు జీవీఎంసీ సిబ్బందికి లబ్ధి చేకూరిందని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవలె గీతం యూనివర్సిటీని ఆనుకొని కూడా ఇలాగే వాణిజ్య సముదాయం నిర్మించారు. ఎవరూ అనుమతులు తీసుకోవడం లేదు. వీటిని జీవీఎంసీ పట్టించుకోవడం లేదు. అసలు ప్లానింగ్ అధికారులు ఏమి చేస్తున్నారో తెలియడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

వైసీపీకి నాగిరెడ్డి కుమారుడు గుడ్‌బై

... 7వ పేజీ తరువాయి

భూమిని ఆక్రమించుకుంటే వారిని బెదిరించి రూ.45 లక్షలు వసూలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. అదే భూమిలో తనకు గతంలో అనుచరుడిగా వ్యవహరించిన వ్యక్తి కల్యాణ మండపం నిర్మిస్తుంటే అధికారులను అటువైపు వెళ్లకుండా ఒత్తిడితెచ్చారు. దీనిపై 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమవడంతో రెవెన్యూ అధికారులు కల్యాణమండపాన్ని తొలగించారు. అదే సర్వేనంబర్‌లో వంశీరెడ్డి కొన్ని షెడ్‌లు నిర్మించి అద్దెకు ఇచ్చినట్టు ఆరోపణలు ఉండడంతో వాటిని తొలగించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఆయా షెడ్లను కాపాడుకునేందుకు వంశీరెడ్డి అన్ని విధాలుగా యత్నిస్తున్నారని, అందులో భాగంగానే వైసీపీని వీడి జనసేనలో చేరాలని నిర్ణయించుకున్నారని ప్రచారం జరుగుతోంది. వంశీరెడ్డి శుక్రవారం మధ్యాహ్నం రామ్‌నగర్‌లోని ఒక హోటల్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారనే ప్రచారం జరిగింది. ఇంతలోనే తిరిగి జనసేనలో చేరుతున్నట్టు ప్రకటించడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

రామాలయంలో పూజలు

విశాలాక్షినగర్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : భక్త తుకారాం రామాలయంలో అయ్యప్ప స్వామి జన్మదినం పురస్కరించుకుని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విశాలాక్షినగర్ శ్రీరామ అయ్యప్ప అన్నదానం ట్రస్టు ఆధ్వర్యంలో పడి పూజ చేశారు.

యూజీడీ నిర్వహణపై మహా నిర్లక్ష్యం

... 7వ పేజీ తరువాయి

యూజీడీ వ్యర్థాలను నేరుగా సముద్రంలోకి వదిలేస్తున్నారు. అయితే ఆ విషయం ఇప్పటివరకూ ఉన్నతాధికారులకు తెలియకపోవడం ఆశ్చర్యకరం.

నగరంలో యూజీడీ నిర్వహణ పనులకు ప్రత్యేకంగా ఒక సూపరింటెండెంట్ ఇంజనీర్‌తో పాటు ముగ్గురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, జోన్‌ల వారీగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఉన్నారు. వీరంతా యూజీడీ నెట్‌వర్క్, పైప్‌లైన్ ద్వారా వ్యర్థాలు సక్రమంగా ఎస్‌టీపీలకు, పంప్‌హౌస్‌లకు ప్రవహించేలా చూడాల్సి ఉంటుంది. ఎక్కడైనా యూజీడీ బ్లాక్ అయి మ్యాన్‌హోల్ నుంచి మురుగునీరు పొంగి రోడ్లపైకి వస్తే, సిబ్బందిని పంపించి సమస్య పరిష్కరించాలి. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది, అధికారుల నుంచి ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందాలి. అలాగే ఏఈ నుంచి ఎస్ఈ స్థాయి అధికారులు తరచూ యూజీడీ పనితీరును క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించాల్సి ఉంటుంది.

అయితే యూజీడీ నిర్వహణ విభాగంలో కొంతమంది ఉన్నతాధికారులకు, కిందిస్థాయిలో అధికారులకు మధ్య ఎందుచేతనో సమన్వయం ఉండడం లేదు. అసలు పంప్‌హౌస్‌లు, ఎస్‌టీపీలు ఎలా పనిచేస్తున్నాయనే దానిని అధికారులు గాలికి వదిలేశారు. నిర్వహణ పేరుతో ఏదైనా పని ప్రతిపాదిస్తే దానికి అంచనాలు రూపొందించడం, కాంట్రాక్టర్‌తో పని చేయించడం, తర్వాత బిల్లు చెల్లింపు జరిగేలా చూడడానికి పరిమితం అవుతున్నారు తప్పితే యూజీడీ నెట్‌వర్క్ పనితీరు గురించి పట్టించుకోవడం లేదని సిబ్బందే ఆరోపిస్తున్నారు. పాండురంగాపురం వద్ద ఉన్న పంప్‌హౌస్‌లో మోటార్లు మూడు నెలలుగా పనిచేయకపోవడంతో పైప్‌లైన్ ద్వారా వచ్చే వ్యర్థాలను నేరుగా సముద్రంలోకి వదిలేస్తున్నారు. అలాగే శాంతిపురం, అప్పుఘర్ పంప్ హౌస్‌లలో కూడా తరచూ అదేపని పనిచేస్తున్నారు. సమస్యను పరిష్కరించకుండా మోటార్ల మరమ్మతుల పేరిట నిధులు మాత్రం బొక్కేస్తున్నారు.

పాండురంగాపురంలో పంప్‌హౌస్ పనిచేయకపోవడంతో సముద్రంలోకి మానవ మల,మూత్రాలను వదిలేస్తున్నారని ఈనెల పదో తేదీన 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై యూజీడీ నిర్వహణ పనులుచూసే ఏఈ విల్సన్ వివరణ ఇస్తూ, పాండురంగాపురం నుంచి బీచ్‌రోడ్డుకు వెళ్లే పైప్‌లైన్ మరమ్మతుకు గురైందని, అందుకే మోటార్లు ఆపామని వివరించారు. పైప్‌లైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని, పరిపాలనా ఆమోదం రాగానే సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. యూజీడీ ఈఈ సుధాకర్ వివరణ ఇస్తూ, పైప్‌లైన్ పాడైపోవడమే కాకుండా మోటార్లు పనిచేయడం లేదని దీని కోసం ఇప్పటికే అంచనాలు తయారుచేసి కౌన్సిల్ ఆమోదం తీసుకున్నామని, టెక్నికల్ పర్మిషన్ కోసం ఎదురుచూస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇంకా ప్రతిపాదనలు తయారుచేస్తామని ఏఈ చెబుతుంటే...ఈఈ మాత్రం ఎప్పుడో కౌన్సిల్ ఆమోదం పొందామని చెబుతున్నారు. ఏది వాస్తవమో అనేది అర్థం కావడం లేదు. మరొక ఇంజనీరింగ్ అధికారి స్పందిస్తూ వారిద్దరూ చెప్పిన దాంట్లో వాస్తవం లేదని, బీచ్‌రోడ్డులోని యూజీడీ పంప్‌హౌస్‌లను స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద అప్పగించేశామని, ఆ ప్రాజెక్టు ఈఈ ఆ పనులను చూస్తున్నారని అంటున్నారు. దీంతో యూజీడీ విభాగంలో ఏం జరుగుతుందనేది అర్థం కాని పరిస్థితి నెలకొంది.

ఎస్సీ నిరుద్యోగులకు స్వయం ఉపాధి రుణాలు

... 7వ పేజీ తరువాయి

చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్టు వెల్లడించారు. అభ్యర్థుల వయసు 21 నుంచి 50 ఏళ్లలోపు ఉండాలన్నారు. ఆధార్ కార్డు, పాన్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ట్రాన్స్‌పోర్టు సెక్టార్‌కు దరఖాస్తు చేసుకున్న వారికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని సూచించారు. జిల్లాలో 406 యూనిట్లకు రూ.16.88 కోట్లు మంజూరయ్యా యని, అందులో రూ.6.68 కోట్లు సబ్సిడీగా, రూ.9.35 కోట్లు బ్యాంకు రుణంగా, రూ.0.84 కోట్లు లబ్ధిదారుల వాటాగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు వెల్లడించారు. కనిష్ఠంగా రూ.లక్ష నుంచి గరిష్ఠంగా రూ. 4 లక్షల వరకూ సబ్సిడీ (ఐఎస్‌బీ సెక్టార్, ట్రాన్స్‌పోర్ట్, అగ్రి కల్చర్ సెక్టార్) ఉంటుందన్నారు.

ఇవీ యూనిట్లు..

ఫ్లవర్ బొకే మేకింగ్ అండ్ డెకరేషన్, వర్మీ కంపోస్ట్, వెబ్‌సైట్ డెవలప్‌మెంట్ అండ్ ఐటీ సర్వీసెస్, ఎల్ఈడీ బల్బులు అండ్ ఎనర్జీ సేవింగ్ డివైజ్ అసెంబ్లింగ్, ప్లంబింగ్ అండ్ ఎలక్ట్రీషియన్ సర్వీసెస్, వాటర్ బాటిల్ రీఫిల్ అండ్ ప్యూరిఫికేషన్ కియోస్క్, వాటర్ రీసైక్లింగ్ అండ్ అప్ సైక్లింగ్ బిజినెస్, మొబైల్ రిపేరింగ్ అండ్ ఎలక్ట్రానిక్ సర్వీసెస్, సోప్, డిటర్జెంట్ మేకింగ్స్, ఫిష్ ఫార్మింగ్ (అగ్రి కల్చర్), అడ్వంచర్ టూరిజం (ట్రెక్కింగ్ అండ్ క్యాంపింగ్), మొబైల్ కార్ వాష్ అండ్ సర్వీస్, బేకరీ అండ్ కన్ఫెక్షనరీ యూనిట్, ఫ్లైయాష్ బ్రిక్ ప్రొడక్షన్, స్కిల్ ప్రొడక్షన్, వాటర్ ప్యూరిఫికేషన్, వెల్డింగ్ అండ్ ఫ్యాబ్రికేషన్, జూట్ బ్యాగ్ అండ్ ఎకో ఫ్రెండ్లీ ప్రొడక్ట్ మేకింగ్, సోలార్ ఎనర్జీ ప్రొడక్ట్ సేల్స్ అండ్ ఇన్‌స్టాలేషన్, సోలార్ ప్యానెల్ అసెంబ్లింగ్ అండ్ ఇన్‌స్టాలేషన్, కాయిర్ ప్రొడక్ట్ మ్యానుఫ్యాక్చరింగ్, ఫొటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ, ఆయుర్వేదిక్ క్లినిక్, జనరిక్ మెడికల్ షాప్, బ్యూటీ పార్లర్, మెడికల్ ల్యాబ్, ఈవీ బ్యాటరీ చార్జింగ్ యూనిట్, పాసింజర్ ఆటో (3 వీలర్-ఈ ఆటో), పాసింజర్ ఆటో (4 వీలర్), పాసింజర్ కార్స్ (4 వీలర్), గూడ్స్ ట్రక్, డ్రోన్స్ ఫర్ అగ్రికల్చర్ (గ్రూప్ యాక్టివిటీ) వంటి వాటికి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

రూ.1.4 కోట్లతో కంబాలకొండ పార్కు అభివృద్ధి

- అన్ని వర్గాల వారినీ ఆకట్టుకునేలా వసతులు
- పిల్లల కోసం కొత్తగా క్రీడా పరికరాల ఏర్పాటు
- గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా క్యాంటీన్
- సందర్శకులకు చక్కని అనుభూతి పంచేలా పరిసరాలు


సరికొత్తగా రూపొందించిన ఆట స్థలం, క్రీడా పరికరాలు



గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా ఉన్న క్యాంటీన్

ఆరిలోవ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : కంబాలకొండ పార్కులో వన సంరక్షణ నిధులు సుమారు రూ.1.40 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఇందులో భాగంగా సందర్శకులకు ఆకట్టుకునేలా పార్కును తీర్చిదిద్దారు. అలాగే కంబాలకొండలోని వన క్యాంటీన్‌ను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. క్యాంటీన్ ప్రవేశ ద్వారం వద్ద పచ్చికలతో చక్కని రూపాన్ని రూపొందించారు. అలాగే ఫౌంటెన్ పనులు కూడా చేపట్టారు. పల్లె అందాలు తలపించేలా అందంగా కుటీరంలా దీనిని రూపొందిద్దారు. పిల్లలు ఆడుకోవడానికి అమ్యూజ్‌మెంట్ పార్కు కూడా మంచి రంగవల్లులతో మలిచారు. పలు రకాలు క్రీడా పరికరాలను ఏర్పాటు చేశారు. పార్కు లోపలకు వెళ్లి చూడగానే ఆహ్లాదం కలిగేలా పార్కు రూపురేఖలు మార్చారు.

ఈ పార్కును ఇన్‌చార్జి డీఎఫ్‌వో మంగమ్మతో పాటు స్క్వాడ్ డీఎఫ్‌వోలు శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ పార్కులో ఏర్పాటు చేసిన కొత్త అందాలు అందరినీ ఆకట్టుకుంటాయని వారు పేర్కొన్నారు. సందర్శకులు ముచ్చట పడేలా, ఆహ్లాదం పొందేలా పార్కు తీర్చిదిద్దినట్టు చెప్పారు.

లాసన్స్ బే బీచ్‌లో క్లీన్-అప్ డ్రైవ్


లాసన్స్ బే పార్కు సముద్ర తీర ప్రాంతంలో చెత్తాచెదారాలను ఏరిన రవీంద్ర తదితరులు

పెదవాల్తేరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛ్ సాగర్-స్వచ్ఛ్ భారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం నగరంలోని లాసన్స్ బే కాలనీ బీచ్ వద్ద ప్లాటిపస్ ఫౌండేషన్-గ్రీన్ పోయేట్స్ సొసైటీ సహకారంతో బీచ్ క్లీనప్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర విచ్చేశారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ అధికారులు తక్షణమే స్పందించి ఈ లాసన్స్ బే డ్రైనేజ్‌ని పంప్‌హౌస్ ద్వారా ఫిల్టర్ యూనిట్‌కు పంపించాలని చెప్పి తద్వారా అక్కడ ఫిల్టర్ అయిన తరువాత ఆ జలాలను మాత్రమే సముద్రంలో కలిసేలా చేయాలని, ప్లాస్టిక్ వ్యర్థాల్ని రీ-సైక్లింగ్‌కు పంపాలని, అత్యంత ప్రమాదకరమైన మెడికల్ వ్యర్థాలు సముద్రంలో కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు చెత్తను రహదారులపై, మురుగు కాలవలో వేయకుండా తడి చెత్త, పొడి చెత్త వేస్ట్ చెత్తబుట్టల్లో మాత్రమే వేయాలని సూచించారు. తద్వారా వాతావరణ కాలుష్యం నుంచి విశాఖను రక్షించాలని కోరారు. విశాఖలో పర్యాటక రంగానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని ఒకవైపు ఎత్తైన కొండలు, ఒకవైపు సముద్రం ఉంటాయని వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. ప్లాటిపస్ ఎస్కేప్స్ బృందం వ్యవస్థాపకులు సుభాష్‌చంద్ర మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా స్వచ్ఛ సాగరం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సముద్రంలోకి చేరుకున్న ప్లాస్టిక్ వ్యర్థాలను సుమారుగా రెండు లక్షల కిలోలకు పైగా ఇప్పటికే వెలికి తీశామని తెలిపారు. అయితే ప్రజల్లో మార్పు రానంతవరకూ ఏం చేసినా ప్రయోజనం లేదని, అధికారులు కూడా దీనిపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గీతం యూనివర్శిటి విద్యార్థులు పాల్గొన్నారు.

'వక్ఫ్‌బోర్డు సవరణ చట్టం బిల్లును రద్దు చేయాలి'

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి

సిరిపురం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ప్రజాస్వామ్య హక్కులను పాతర వేస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు సవరణ చట్టాన్ని బలవంతంగా పార్లమెంటులో ఆమోదింపజేసుకుందని, మెజార్టీ ఉందన్న మదంతో ఈ బిల్లును పాస్ చేయడం దుర్మార్గమైన చర్య అని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి విమర్శించారు. శనివారం సీపీఐ ఆధ్వర్యంలో వక్ఫ్‌బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు హిందూ ధార్మిక సంస్థల్లో అన్యమతస్థులు ఉన్నారన్న నెపంతో వారిని తొలగిస్తున్న నేపథ్యంలో వక్ఫ్‌బోర్డు సవరణ చట్టం సంబంధించి పార్లమెంటు స్టాండింగ్ కమిటీలో ప్రతిపక్షాలకు చెందిన సభ్యులు అనేక సవరణలు ప్రతిపాదించినా, వాటిని స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ బోర్డులో ముస్లిమేతరులను సభ్యులుగా చేయడం సరైన పద్ధతి కాదన్నారు. తక్షణమే బిల్లును రద్దు చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ.విమల, రెహమాన్, క్షేత్రపాల్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోవాలాపై హత్యాయత్నం?

- అపస్మారక స్థితిలో కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధితుడు

సీతంపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : అక్కయ్యపాలెం అబిద్‌నగర్‌కు చెందిన ఒకరిని గుర్తు తెలియని వ్యక్తులు బండరాయితో మోది హత్య చేయడానికి ప్రయత్నించారు. ఈ ఘటన శుక్రవారం రాత్రి జరిగి ఉంటుందని పలువురు అనుమానిస్తున్నారు. ఇందుకు సంబంధించి నాలుగో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అబిద్‌నగర్‌కు చెందిన ఆవాల నరసింగరావు (40) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తుంటాడు. ఏం జరిగిందో గాని.. శనివారం ఉదయం అక్కయ్యపాలెం ప్రాంతంలో ఓ వ్యక్తి రక్తపు మడుగులో పడి ఉండి మూలుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఘటనాస్థలానికి సీఐ సత్యనారాయణ సిబ్బందితో చేరుకొని పరిశీలించారు. గాయపడిన వ్యక్తి పక్కన బండరాయి ఉండటం, ఆ రాయికి రక్తం, వెంట్రుకలు అంటుకొని ఉండటంతో రాయితో మోదీ ఉంటారని భావిస్తున్నారు. గాయపడిన నరసింగరావును చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. అతడు అపస్మారక స్థితిలో ఉండటంతో ఎవరు, ఎందుకు కొట్టారో తెలియలేదు. సీఐ సత్యనారాయణ కేసుదర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తిపై దాడి : కేసు నమోదు

ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : తన సోదరితో స్నేహంగా ఉంటున్నాడనే కారణంగా యువకుడిపై ఇనుప రాడ్డుతో దాడి చేయడంతో పెదవాల్తేరుకు చెందిన అంజూరి కనకరాజు అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. కనకరాజు ఫ్లెక్సీ ఫిక్సింగ్, లైటింగ్ వంటి పనులు చేస్తుంటాడు. నాలుగేళ్ల క్రితం ఇతడికి కార్తీక్ రెడ్డి అనే వ్యక్తితో విభేదాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో తన సోదరితో చనువుగా ఉంటున్నాడనే కారణంతో కార్తీక్ రెడ్డి ఈ నెల పదో తేదీ అర్థరాత్రి పెదవాల్తేరు పోలమాంబ ఆలయం వద్ద పని చేస్తున్న కనకరాజుపై ఇనుప రాడ్డుతో దాడి చేశాడు. దీంతో కనకరాజు తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడు కనకరాజు ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ సత్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సినిమా గైడ్

- గుడ్, బ్యాడ్, అగ్లీ : శ్రీవెంకటేశ్వర, సంగం, నరసింహ (గోపాలపట్నం), ఊర్వశి (కంచరపాలెం), మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం) అరుణ (పెదగంట్యాడ)
- జాక్ : జగదాంబ, శ్రీకన్య, కామేశ్వరి, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం),
- రాబిన్‌హుడ్ : శ్రీలీలామహల్, గోకుల్,
- మ్యాడ్ : జగదాంబ, శరత్, కన్య (గాజువాక)
- పెళ్ళికాని ప్రసాద్ :శ్రీ వెంకటేశ్వర-2, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), వరౌర్య (గోపాలపట్నం), తాతా(తగరపువలస)

కోర్ట్ : జగదాంబ, మినీ మోహిని (గాజువాక), సప్తగిరి (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 20, టమాటా 17, వంకాయలు (తెలుపు) 18, వంకాయలు (నలుపు) 18, బెండకాయలు 30, పచ్చిమిర్చి 30, కాకరకాయలు 34, బీరకాయలు 42, ఆనపకాయ 12, కాలీఫ్లవర్ 18, క్యాబేజీ 12, క్యారెట్ 28 దొండకాయలు 22, బంగాళ దుంపలు 17, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 34,అల్లం (పాతది) 48, బరబాటి 26, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 125, బద్దచిక్కుడు 62, దోసకాయలు 26, వెల్లుల్లి (పెద్దవి) 100, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 52, కీరదోస 24, కాప్సికమ్ 46, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 28 చిలగడ దుంపలు 36, కంద 64, దేముడు చిక్కుడు 64, గోరుచిక్కుడు 38, కూర పెండలం 26, బ్రకోలి 4, పనసపొట్టు 200, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 45, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 3, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 50, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 18, మామిడి అల్లం 48, బొప్పాయి 42, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	415
విజయనగరం	419
శ్రీకాకుళం	419

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	110
లైవ్ ధర	130
విత్ స్కిన్	230
స్కిన్‌లెస్	240

15న కరకచెట్టు పోలమాంబ అనుపు ఉత్సవం

- ఆలయ ఈవో గాయత్రి


పెదవాల్తేరులోని కరకచెట్టు పోలమాంబ అమ్మవారు


ఆలయ ఈవో గాయత్రి

పెదవాల్తేరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : శ్రీకరకచెట్టు పోలమాంబ అమ్మవారి పండగ ఉత్సవం ఈ నెల 15న నిర్వహించనున్నట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.గాయత్రి తెలిపారు. శనివారం పెదవాల్తేరు కరకచెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానం అవరణలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ టి.అన్నపూర్ణ ఉత్సవ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. ప్రతి ఏడాది ఈ ఉత్సవాల్లో చుట్టూ ప్రక్కల 14 గ్రామల ప్రజలతో పాటు విశాఖ జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజలు పాల్గొని మొక్కుబడులు తీర్చుకుంటారని తెలిపారు. అమ్మవారి పండుగలో భాగంగా ఈ నెల 14న తొలేళ్ల ఉత్సవం, 15న అనుపు ఉత్సవం జరుగుతుందన్నారు. 22న మారువారం ఉత్సవం, 26న మహా అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నట్టు వెల్లడించారు. ఈ ఉత్సవాల్లో పోలీసులు, క్రైమ్, ట్రాఫిక్ పోలీసులు, జీవీఎంసీ మెడికల్, శానిటేషన్, సిబ్బంది, శ్రీహరి సేవా వలంటీర్లు, వివిధ దేవాలయాల అధికారులు, గ్రామ సభ్యులు తదితరులు వారి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఐరన్ మెస్‌లతో కీయు లైన్లు, తాగునీరు, మజ్జిగ, ఉచిత ప్రసాదం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. చిన్నపిల్లలతో వచ్చిన భక్తులకు పాలు, బిస్కెట్ ప్యాకెట్స్ ఉచితంగా అందియనున్నట్టు తెలిపారు. భక్తులకు ఎండ తగలకుండా పందిళ్లు, ఆలయానికి విద్యుద్దీలంకరణ, చుట్టు పక్కల లైటింగ్ షామియానాలు ఏర్పాటు చేశామన్నారు. జీవీఎంసీ ఆధ్వర్యంలో పారిశుధ్యం, నీటిసరఫరా, అత్యవసర మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. భక్తులకు రక్షణ నిమిత్తం పోలీసు కమిషనర్ ఆధ్వర్యంలో బందోబస్తు, నేరములు, చోరీలు జరగకుండా క్రైమ్ సిబ్బంది ఉంటారన్నారు. ఆలయ ప్రాంగణంతో పాటు చుట్టు పక్కల 40 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అవగాహన కల్పించే బ్యానర్ల ప్రదర్శన, మైకుల ద్వారా హెచ్చరికలు తదితర ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో దేవస్థానం అర్చకులు అప్పలాచారి, చక్రవర్తి ఆచార్యులు, సుదర్శన శ్రీనివాస్, బైరెడ్డి పోతన్నరెడ్డి, పెదవాల్తేరు గ్రామ గౌరవ అధ్యక్షుడు బోర అప్పలదాసు రెడ్డి, అధ్యక్షుడు బి.తవిటిరెడ్డి, జనరల్ సెక్రటరీ మరడ శ్రీనివాసరెడ్డి, కోశాధికారి వి.బాపిరెడ్డి, సహాయకార్యదర్శి చినిపిల్లి ఆనంద్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఇవేం ఫలితాలు..కృష్ణా!

- కృష్ణా జూనియర్ కళాశాలలో నిరాశాజనకంగా ఇంటర్ ఫలితాలు
- ప్రథమ సంవత్సరంలో 16.42 శాతం, ద్వితీయలో 41.11 శాతం ఉత్తీర్ణత

మద్దిలపాలెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉత్తీర్ణత దారుణంగా పడిపోయింది. మొదట సంవత్సరంలో 16.42 శాతంతో చతకిలబడింది. అయితే, ద్వితీయ సంవత్సరంలో 41.11 శాతం ఉత్తీర్ణతతో కాస్త తేరుకుంది. కృష్ణా కళాశాల నుంచి ఈ ఏడాది ప్రథమ సంవత్సరం పరీక్ష 481 మంది రాయగా, కేవలం 79 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. రెండో సంవత్సరంలో 377 మందికి 155 మంది ఉత్తీర్ణులయ్యారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది మొదటి సంవత్సరం ఫలితాలు దారుణంగా దెబ్బతిన్నాయి. రెండో సంవత్సరంలో మాత్రం 6 శాతం మెరుగైన ఫలితాలు సాధించారు.

మద్దిలపాలెంలో ఉన్న కృష్ణా కళాశాలలో పూర్తి మౌలిక సదుపాయాలున్నాయి. నిష్ణాతులైన అధ్యాపకులున్నారు. కాంట్రాక్ట్ అధ్యాపకులు ఆరుగురు, రెగ్యులర్ అధ్యాపకులు 14 మంది విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. పూర్తి స్థాయిలో లెక్చరర్లు, సదుపాయాలు ఉన్న ఉత్తమ ఫలితాలు సాధనలో కృష్ణా కళాశాల వెనకబడుతుండడం గమనార్హం.

విద్యార్థుల డుమ్మా...

కృష్ణా కళాశాలకు విద్యార్థులు డుమ్మా కొడుతున్నారు. ఈ కళాశాలలో ప్రతీ ఏడాది దాదాపు వెయ్యి మంది విద్యార్థులు చదువుతుంటారు. కానీ హాజరు శాతం మాత్రం 50 శాతానికి మించి ఉండడం లేదు. ఈ ఏడాది ప్రథమ, ద్వితీయ సంవత్సరం నుంచి 858 మంది పరీక్షలు రాయగా, వారిలో 60 శాతం లోపు హాజరు శాతం ఉన్న విద్యారులు 400 మంది ఉన్నారు. వీరిలో 30 శాతం హాజరున్న విద్యార్థులు దాదాపు 150 మంది వరకు ఉన్నారు. అంటే.. క్లాసులకు డుమ్మా కొట్టిన విద్యార్థులు సగానికిపైగా పరీక్షలు రాస్తున్నారు. అందుకే కృష్ణా కళాశాల ఉత్తీర్ణత శాతం దిగజారిపోతుంది. ప్రతి విద్యార్థి కళాశాలకు వచ్చేలా చూడడం లెక్చరర్స్ బాధ్యత. కృష్ణా కళాశాలలో మాత్రం విద్యార్థులు డుమ్మా కొట్టకుండా చర్యలు తీసుకోవడంలో లెక్చరర్స్ విఫలమవుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ ఏడాది నుంచి అయినా విద్యార్థుల హాజరు శాతం పెంచి మెరుగైన ఫలితాలు సాధిస్తారో లేదోచూడాలి.

నేడు విగ్రహాల ప్రతిష్ఠాపన

వెంకోజీపాలెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : కొత్త వెంకోజీపాలెంలోని శ్రీసమర్థ సద్గురు సాయినాథ్ ఆలయ ప్రాంగణంలో ఆదివారం ప్రతిష్ఠించనున్న శ్రీపంచనాగ సహిత నాగబంధ సమేత శ్రీవల్లీదేవసేన సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ, యంత్ర ప్రతిష్ఠలో భాగంగా శనివారం సాయంత్రం పుర వీధులలో దేవతామూర్తులను ఊరేగించారు. గ్రామ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు దేవతా మూర్తులను తలపై మోస్తూ గ్రామ ప్రదక్షిణ చేశారు. ఆలయ అర్చకులు ప్రభాకరశర్మ, సుబ్రహ్మణ్య శాస్త్రి, ఆరవెల్లి సూర్యప్రకాష్‌శర్మలు దేవతా మూర్తులకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి ఊరేగించారు.

అనంతరం దేవతామూర్తులను శంకుచక్రాల పై ఉంచి, విఘ్నేశ్వర పూజతో ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పీల కనకరాజు, ప్రధాన కార్యదర్శి కాళ్ల పోలినాయుడు, ఉపాధ్యక్షుడు పీల నాగేశ్వరరావు, ఆడిటర్ కాండ్రేగుల నూకేష్, ఆలయ కమిటీ సభ్యులు బొడ్డేటి నర్సింగరావు, మద్దాల నరసింగరావు, సుంకరి నరసింహారెడ్డి, ద్రాక్షరపు నూకరాజు, బొడ్డేటి సూర్యనారాయణ, మద్దాల వీరవెంకట అప్పారావు, టీడీపీ నాయకులు బోర ధనరెడ్డి, కాళ్ల శంకర్, ఆడారి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చందనోత్సవానికి 51 ప్రత్యేక బస్సులు

- ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు


మాట్లాడుతున్న ఆర్ఎం అప్పలనాయుడు

ద్వారకాబస్‌స్టేషన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సింహాచల వరాహలక్ష్మీనృసింహస్వామి చందనోత్సవానికి 51 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ప్రణాళికను రూపొందించామని ఆర్టీసీ విశాఖ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు పేర్కొన్నారు. ఇందుకోసం బాగా ఫిట్‌గా ఉన్న బస్సులను ఎంపిక చేయాలని సింహాచలం డిపో అధికారులు, మెకానికల్ ఇంజనీర్లకు ఆయన ఆదేశించారు. శనివారం ఆయన సింహాచలం డిపోను, గ్యారేజీని సందర్శించారు. అనంతరం డిపో ఆవరణలో అధికారులు, సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. ఈ నెల 30న జరగనున్న చందనోత్సవానికి ఉత్తరాంధ్రతో పాటు రాష్ట్రంలోని నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారన్నారు. అందువల్ల జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సింహాచలం వరకు షెడ్యూల్ సర్వీసులతో పాటు 51 ప్రత్యేక బస్సులను నడుపుతామన్నారు. గోశాల నుంచి సింహాచలం కొండపైకి 35, అడవివరం నుంచి సింహాచలం కొండపైకి 12 బస్సులు, కొండ దిగువ నుంచి సింహాచలం కొండపైకి నాలుగు షటిల్ సర్వీసులను ఆపరేట్ చేయనున్నట్టు పేర్కొన్నారు. షటిల్ సర్వీసుల్లో భక్తులు ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. చందనోత్సనోత్సవం రోజున అన్ని డిపోల అధికారులు, సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణలో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ రాజశేఖర్, ఏఈ నాయుడు, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్ ఎంఎస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీరామానుజం విద్యార్థుల ప్రతిభ


ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీరామానుజం కళాశాల విద్యార్థులు

సిరిపురం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : పెదవాల్తేర్ డాక్టర్స్ కాలనీలోని శ్రీరామానుజం జూనియర్ కళాశాల విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివరామ దత్తాత్రేయ వెలగ తెలిపారు. వీరిలో 32 శాతం మంది విద్యార్థులకు 90 శాతం మించి మార్కులు వచ్చాయన్నారు. ముగ్గురు గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీలో శతశాతం మార్కులు సాధించారన్నారు. అలాగే గత మూడేళ్లలో మెడికల్ ఎంట్రన్స్ పరీక్షలో ఉత్తీర్ణత పొంది 11 మంది విద్యార్థులను ఎంబీబీఎస్ కోర్సుకు పంపిన ఘనత కళాశాలకు దక్కిందని ఆనందం వ్యక్తపరిచారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాల విద్యార్థుల జయకేతనం

ఆరిలోవ ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) :ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. సెకండ్ ఇయర్‌లో 86.48 శాతం, ఫస్టియర్‌లో 71.72 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ వి.రత్నవల్లి శనివారం తెలిపారు. ఎంపీసీలో టి.రాజేష్ 945 మార్కులు సాధించాడు. బైపీసీలో విశాల్‌రాజ్ 957 మార్కులు సాధించినట్టు ఆమె తెలిపారు. ఉత్తమ ఫలితలు సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు అభినందించారు.

బైపీసీలో నగర విద్యార్థిని ప్రతిభ

1000కి 988 మార్కులు


ఆనందోత్సాహంలో ఉమా తల్లిదండ్రులు, అధ్యాపకులు

వెంకోజీపాలెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బైపీసీ గ్రూపులో నగరంలోని పాతవెంకోజీపాలేనికి చెందిన రేషన్ డీలర్ కుమార్తె కాళ్ల అప్పలరాజు కుమార్తె ఉమా మంచి మార్కులు సాధించింది. నారాయణ కళాశాలలో చదివిన ఆమె 1000కి 988 మార్కులు తెచ్చుకుని రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. డాక్టర్ కావాలన్నదే తన లక్ష్యమని తెలిపింది. కష్టపడి చదివి కచ్చితంగా డాక్టర్ అయి తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం నింపుతానని చెప్పింది. ఈ సందర్భంగా ఉమాను నారాయణ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, స్థానిక సీతా రామ సేవా సంఘం అభినందనలు తెలిపారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

పెదవాల్తేరు ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : కనకమహాలక్ష్మి (దుర్గ) అమ్మవారి పండుగ మహోత్సవాల్లో భాగంగా యాదవ్ స్టార్స్ కల్చరల్ క్లబ్ అధ్వర్యంలో వాలీబాల్ పోటీలు శనివారం చినవాల్తేరులోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల అవరణలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తనయుడు ప్రతాప్‌రుద్ర విచ్చేసి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు.

కట్నం వేధింపులకు వివాహిత ఆత్మహత్య

- పోలీసులకు మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు

ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : వరకట్న వేధింపులకు ఓ వివాహిత బలైంది. కట్నం వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన తర్వాత పలుసార్లు కౌన్సెలింగ్ నిర్వహించినా అత్తింటి వారిలో మార్పు రాకపోవడంతో ఆమె ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇందుకు సంబంధించి ఎంవీపీ సీఐ మురళి తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

శ్రీకాకుళం జిల్లా మబగాం గ్రామం ధర్మానవీధికి చెందిన ధర్మాన భాస్కరరావు తన మూడో కుమార్తె కల్పన కుమారి(28)ని నగరంలోని మద్దిలపాలెంలో గల చైతన్యనగర్ నారాయణ రెసిడెన్సీలో ఉంటున్న సిమ్మా రాంబాబుతో 2022 ఫిబ్రవరిలో వివాహం జరిపించారు. వివాహ సమయంలో కట్నం కింద రూ.ఏడు లక్షలు ఇచ్చారు. అయితే.. తర్వాత కూడా అత్తమామలు సిమ్మా భాస్కరరావు, సిమ్మా వరలక్ష్మి కుటుంబ సభ్యులు అదనపు కట్నం కోసం వేధిస్తుండడంతో పలుసార్లు పెద్దల సమక్షంలో కౌన్సెలింగ్ చేశారు. అయినా వారిలో మార్పు రాకపోవడంతో ఈ ఏడాది ఫిబ్రవరిలో శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల కౌన్సెలింగ్‌లో.. ఇకపై తాము బాగా చూసుకుంటామని మామ సిమ్మా భాస్కరరావు హామీ ఇవ్వడంతో కుమార్తెను తిరిగి విశాఖ పంపించారు. అంతా సర్దుకుంటుందని, కుమార్తె జీవితం గాడిన పడుతుందని భాస్కరరావు దంపతులు ఆనందపడ్డారు. అంతలోనే మీ కుమార్తె ఉరి వేసుకుని చనిపోయిందంటూ అల్లుడు శుక్రవారం రాత్రి ఫోన్ చేసి సమాచారం అందించడంతో వారు విశాఖ చేరుకున్నారు. అత్తింటి వేధింపుల వల్లే తమ కుమార్తె చనిపోయిందంటూ భాస్కరరావు దంపతులు విలపిస్తూ ఆరోపించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ మురళి తెలిపారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, ARISETTY VIJAYA LAKSHMI (Old Name), W/o. Arisetti Gopalakrishna, resident of 1-92, Opp. MIG-1/6, Ratnagiri HB Col, Visakhapatnam. Change my name from ARISETTY VIJAYA LAKSHMI (Old Name) to ARISETTI JAYA LAKSHMI (New Name). Henceforth I am being called as ARISETTI JAYA LAKSHMI (New Name) for all purposes. AJV_231574

CHANGE OF NAME

I, SARAKAPU RAVI SHANKER (Old Name), resident of H.No.201/2, Maredipudi Colony, Anakapalli Village, Anakapalli Mandal, Anakapalli Dist - 531001. Change my name from SARAKAPU RAVI SHANKER (Old Name) to SARAKAPU RAVI SANKAR (New Name). Henceforth I am being called as SARAKAPU RAVI SANKAR (New Name) for all purposes.

FLAT FOR SALE

★ Ready to Occupy 3 BHK 1495 Sft. Gayathri College back gate. 1050 Sft, 1150 Sft., 1450 Sft. 1st Bus Stop P.M. Palem. Ph: 9440129192, 99087 18999. AJV_231173

★ Sai Lakshmi Nivasam: Madurawada Revallapalem 3BHK, North Facing 1450sft + 100sft for car parking. 15years old 48 L. No Bargain. Cont: 90300 31739. AJV_231116

★ G+3 Building, 7000 sft. 3 BHK (1) 2 BHK (5) E/F, Lift, Car Parking at Prasanthi Nagar, Near Sivalayam, PENDURTHI, VSP. Ph: 99492 27994 AJV_231187

★ 2 BHK N/F 1075 sft. U/D 50 sq.yds. Second Floor, Kirlampudi Layout, Near House of Dosas, Behind Canara Bank. Cont.: 7680945209 AJV_231577

LAND FOR SALE

★ అనకాపల్లి, మారేడుపూడి, లక్ష్మీనరసింహ లేఅవుట్ ప్రక్కన ఎ.2-70 సెంట్లు కలెక్టరు బంగ్లా దగ్గర. సంప్ర॥ 9346292339, 9949948958 AJV_231189

TO-LET COMMERCIAL

★ Commercial Space 1350+ sq.ft. carpet. Lease / Rent. Rushikonda. Near GITAM. Cont.: 7207679228 AJV_231190

JOBS

★ A Well Estd. Org. Wanted the below Positions for VSP Branch. 1) Chief Managers: M/F, Qlf: Rtd. Managers and above Cadres State & Central. 2) Business Devopment Managers : M/F, Age: 30 yrs. and above. Minimum 1 Year Exp. in Banking, Non-Banking, Chit Fund Companies and Any Insurance Sectors, 3) Part Time Jobs and Work from Home Jobs are available. Salary Negotiable. Interviews at Office Premises on Today & Tomorrow. Cont.: S.Visweswara Rao - 9985461280, Saroja - 8143216984 AJV_231175

WANTED

★ WANTED STAFF & TEACHERS (Pendurthi) * P.R.O's - SALARY 20,000. * Primary and Higher Teachers for School in Pendurthi. Cont.: 9111772777 AJV_231186

COMMERCIAL SPACE FOR SALE/ LEASE

5,400 Sft COMMERCIAL Single floor at PEDAWALTAIR, Near Visakha Eye hospital, 100 ft Road. ✆ 9177312349

PLOTS FOR SALE

★ లంకెలపాలెం దగ్గరలో మారేడుపూడి L.P.No. 69/2014 డెవలప్ లేఅవుట్ లక్ష్మీనరసింహనగర్‌లో 266, 220, 166, 90 చ॥గ॥ ప్లాట్లు కలవు. లోను సదుపాయం కలదు. సంప్ర॥ 9346292339, 9949948958 AJV_231172

★ సుమారు 2500 ఎకరాల లేఅవుట్లలో VUDA అప్రూవ్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. 200 చ.గలు నుండి 1000 గజాల వరకు, గజం ధర కేవలం 6500/- మాత్రమే. కొత్తవలసకు అతి సమీపంలో. ఈ ఆఫర్ ఈ నెల 30 వరకు మాత్రమే. సంప్ర॥ 9391471241. AJV_231184

SITE FOR SALE

Prime Farm House Site for Sale 25 Cents with Boundary Wall and Borewell, Atchuthapuram, Anakapalli 8121624309

SITE FOR SALE

Site for Sale: 0.77 Acre site abutting road North East face at Bheemannadorapalem (near Pendurthi) with Mango garden, 1RK house, open well, panchayat tap, electricity connection etc. CH V RAMAMURTY 9441482390, 9619981390

HOUSE FOR SALE

» Vijayanagaram, JNTU Jn. towards RK Township near Orissa Daba, E/F, 222 Sq yards (33.3 x 60) 3 Bed room Individual house for sale. full residential area. Vastu & Bank loan available: 97031 16256 AJB- 64

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడీవిటి

For Advertisement Contact : 9963231176, 9966165093

టెన్నిస్ టోర్నీకి రమణయ్య

విశాఖపట్నం స్పోర్ట్సు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): జర్మనీలో జరగనున్న వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్ (అవయవ మార్పిడి) గేమ్స్‌కు నగరానికి చెందిన రైల్వే పదవీ విరమణ ఉద్యోగి పి.వెంకట రమణయ్య హాజరుకానున్నారు. ఆగస్టులో జరిగే ఈ గేమ్స్‌లో టెన్నిస్ టోర్నీకి రమణయ్య ప్రాతినిధ్యం వహిస్తారు. అంతకుముందుగా ఈ నెల 21 నుంచి బెంగళూరులో జరిగే అఖిల భారత టెన్నిస్ ర్యాంకింగ్ టోర్నీలో పాల్గొంటారు. అనంతరం ఢిల్లీలో జరగనున్న సన్నాహక శిక్షణ శిబిరానికి హాజరవుతారు. జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారునిగా రైల్వేస్‌లో స్పోర్ట్సు కోటాలో ఉద్యోగంలో చేరి, వాల్తేరు డివిజన్ ప్రధాన కార్యాలయం నుంచి పదవీ విరమణ పొందిన రమణయ్య...వరుసగా రెండోసారి వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్ గేమ్స్‌లో ప్రాతినిధ్యం వహించడంపై పలువురు సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.



శంకరాచార్య విద్యా సంస్థల్లో స్పాట్ అడ్మిషన్లు

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కంచి కామకోటి పీఠాధీశ్వరులు శంకర విజయేంద్ర సరస్వతీ శంకరాచార్య స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా సంస్థల్లో చేరేందుకు శనివారం శంకరమఠంలో అడ్మిషన్లకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించారు. పాఠశాల సమన్వయకర్త లక్ష్మీ మందాత మాట్లాడుతూ అన్ని వర్గాలకు అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్య అందిస్తున్న విద్యాసంస్థల్లో స్పాట్ అడ్మిషన్లను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, అశ్విన్‌కుమార్, లోకేశ్ పాల్గొన్నారు.

మురళీనగర్‌లో నేడు ఉచిత వైద్యశిబిరం

మురళీనగర్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో మురళీనగర్‌లో ఆదివారం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తారు. సెక్టార్-4లోని ప్రశాంతి స్పిరిట్యువల్ పార్క్‌లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సేవలు అందుబాటులో ఉంటాయని వార్డు నివాస్ ప్రతినిధులు పేర్కొన్నారు. అధిక రక్తపోటు, చక్కెర వ్యాధి, ఈసీజీ పరీక్షలు, స్త్రీలకు గర్భాశయ క్యాన్సర్, దంత, నేత్ర ఇబ్బందులను వైద్యులు పరీక్షిస్తారని తెలిపారు. మందులు కూడా ఉచితంగా అందజేస్తారని పేర్కొన్నారు.

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

తగరపువలస, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): తగరపువలసలోని కొండపేటకు చెందిన ఇంటర్ విద్యార్థి గుండు చరణ్ తేజ (18) పరీక్ష ఫెయిల్ కావడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భీమిలి సీఐ తిరుమలరావు తెలిపిన వివరాలు ప్రకారం... కొంటపేటకు చెందిన శివ ప్రసాద్ ఒడిశాలో కాంట్రాక్ట్ పనులు చేస్తుంటారు. అతనికి భార్య అరుణకుమారి, ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు యశ్వంత్ డిగ్రీ చదువుతుండగా, చిన్న కుమారుడు చరణ్ తేజ తగరపువలసలోని ప్రైవేటు పాఠశాలలో ఇంటర్ చదివాడు. శనివారం విడుదలైన ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో ఫిజిక్స్ తప్పిపోయాడు. ఎంతో బాగా పరీక్ష రాసినా తప్పిపోవడంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఉన్న ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. మృతుడి పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.


చరణ్ తేజ (ఫైల్ ఫొటో)

చిత్రపరిశ్రమ విశాఖ వచ్చేలా కృషి

... 7వ పేజీ తరువాయి

రామానాయుడు స్టూడియో నిర్మాణానికి ప్రభుత్వం భూమి కేటాయించిందన్నారు. ఇప్పుడు అల్లు అరవింద్ వంటి నిర్మాతలు ఇక్కడ స్టూడియోల ఏర్పాటుకు ఆసక్తి చూపిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ, ఈ క్లబ్‌ను ఉన్నత స్థాయిలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చామన్నారు. రాజకీయాలు, గ్రూపులకు తావు లేకుండా చేస్తామని చెప్పారు.

అన్నీ ఉచితం..బోధనలో నైపుణ్యం

జీవీఎంసీ పాఠశాలలో ప్రవేశాల కోసం ఉపాధ్యాయుల వినూత్న ప్రచారం

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 26వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీలోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఒకటో తరగతిలో ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. సీతమ్మధార మండల విద్యాశాఖాధికారి రామారావు, ఎస్ఎంసీ సభ్యులు కరదీపిక బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఎంఈవో మాట్లాడుతూ ఈ పాఠశాలలో అయిదేళ్ల వయసు పిల్లలందరినీ తప్పనిసరిగా చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారన్నారు. ప్రధానోపాధ్యాయిని కె.పద్మజ రాణి మాట్లాడుతూ 20 మంది ఒకటో తరగతిలో చేరారని తెలిపారు. ప్రవేశ రుసుము లేదని, బోధన, పాఠ్య, రాత పుస్తకాలు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. 3 జతల ఏకరూప దుస్తులు, బూట్లు, సాక్సులు, బెల్ట్, సంచి ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనంలో 5 రోజులు గుడ్లు, మూడు రోజులు పల్లీ చక్కీ, మూడు రోజులు రాగి జావతో కూడిన పౌష్టికాహారం అందిస్తామన్నారు. అర్హత, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు బోధిస్తారని తెలిపారు. విశాలమైన తరగతి గదులు, ఆకర్షణీయమైన బెంచీలు, విశాలమైన ఆట స్థలం, ఆట పరికరాలు ఉన్నాయన్నారు. స్వచ్ఛమైన చల్లని తాగునీటి సదుపాయం, ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు, వారానికి ఒకసారి ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు పంపిణీ చేస్తామన్నారు. డిజిటల్ తరగతి గదులు, విద్యార్థుల కోసం ప్రత్యేక గ్రంథాలయం, బాలురు, బాలికల కోసం పరిశుభ్రమైన మరుగుదొడ్లు, ఆనందదాయకమైన పాఠశాల వాతావరణం, తల్లికి వందనం పథకం వర్తిస్తుందన్నారు. పాఠశాల ప్రాంగణం సీసీటీవీల పర్యవేక్షణలో ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఒకటి నుంచి 5వ తరగతిలో ఇంగ్లీషు మీడియంలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.


బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎంఈవో రామారావు, ప్రధానోపాధ్యాయిని పద్మజ రాణి, ఉపాధ్యాయులు

అప్పన్న ఉంగరం అపహరణ

» బృందంపై దొంగల దాడి » భక్తి తత్వాన్ని చాటిన మృగయోత్సవం


నీలుడు (దొంగ)గా సీతారామాచార్యుల బృందం

సింహాచలం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి వార్షిక తిరు కల్యాణ మహోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి మృగయోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా స్వామివారు తన దేవేరులతో, మంది మార్బలంతో కలిసి అడవికి వేటకు వెళ్లారు. ఆ సమయంలో నీలుడు (తిరుమంగై ఆళ్వార్) అనే చోరుడు దారి కాచి ఆ మార్గం గుండా వెళ్లే వారిని దోచుకునే క్రమంలో స్వామివారి బృందాన్ని కూడా అటకాయించి నగలు అపహరిస్తాడు, ఈమేరకు స్వామివారి వేలికి ఉన్న ఉంగరాన్ని కూడా అపహరిస్తాడు. ఈ ఉదంతాన్ని ఆలయ అర్చకులు వేడుకగా నిర్వహించారు. రాత్రి ఆరాధన తరువాత ఉత్సవ మూర్తి గోవిందరాజస్వామిని స్వర్ణాభరణాలతో అలంకరించి అశ్వవాహనం మీద, మరో పల్లకిలో తిరుమంగై ఆళ్వార్ (నీలుడు)ను, అమ్మవార్లను ఇంకొక పల్లకిలో ఉంచి మాడవీధుల మార్గంలో తీసుకువచ్చారు. మార్గ మధ్యలో నీలుడు (చోరుడు)గా ఆలయ పురోహితుడు కరి సీతారామాచార్యులు నటించి హడావిడి చేసిన తీరు భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంలో నీలుడు విగ్రహానికి స్వామి శరసంధానం చేసినట్టు భావించి విగ్రహ మెడను ఒరిగినట్టు చేయడం ఉత్సవంలో విశేషం. అనంతరం అంతరాలయంలో స్వామివారికి పవళింపు సేవ మంగళాశాసనములు జరిపి కావాట బంధనముతో ఆరవ రోజు కార్యక్రమాలు ముగిసాయి. ఉత్సవాన్ని స్థానాచార్యులు రాజగోపాల్ నడిపించగా ఈఓ సుబ్బారావు ఆదేశాల మేరకు ఏఈఓ ఆనందకుమార్, పర్యవేక్షణాధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ ఉత్సవానికి కొనసాగింపుగా ఆదివారం ఉదయం 8 గంటలకు వినోదోత్సవం పేరుతో ఉంగారాన్ని వెతికే ఉత్స వం వేడుకగా నిర్వహించనున్నారు.

ఈస్టర్ పండుగకు వాల్తేర్ సెమిత్రీ సిద్ధం

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈస్టర్ పండుగను జైల్‌రోడ్డులోని వాల్తేర్ సెమిత్రీ సిద్ధమైనట్టు సెమిత్రీ అధ్యక్షుడు జార్జ్ చీడి తెలిపారు. శనివారం చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సెమిత్రీలో ఉన్న డెబ్రీస్ 30 నుంచి 40 టన్నుల వరకు లారీల ద్వారా బయటకు తరలించామన్నారు. క్రైస్తవులు వారి ఆత్మీయుల సమాధుల వద్ద ప్రార్థనలు నిర్వహించుకోడానికి సమాధులను అలంకరించడానికి వీలుగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ నెల 20న ఉదయం 5 గంటల నుంచి బిజెడ్ లూథరన్ చర్చి క్వాయిర్ క్రైస్తవ భక్తి గీతాలను ఆలపిస్తారన్నారు. తమ పితరులను కోల్పోయిన వారి సమాధుల వద్ద వివిధ సంఘాల పాస్టర్లు ప్రార్థనలు చేస్తారని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం మంచినీటిని అందుబాటులో ఉంచారు. సెమిత్రీ గోడలపై బైబిల్ వాక్యాలను రంగులతో తీర్చిదిద్దినట్టు తెలిపారు. ఈస్టర్ పండుగ నాడు సెమిత్రీని విద్యుత్ దీపాలతో అలంకరిస్తామన్నారు. ఈ సమావేశంలో సెమిత్రీ కార్యదర్శి జి.మాథ్యూపీటర్, కోశాధికారి జార్జ్‌ఫులెట్ పాల్గొన్నారు.


సెమిత్రీ అధ్యక్షుడు చార్జ్ చీడి

వైభవంగా శోభాయాత్ర


మురళీనగర్‌లో ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

మురళీనగర్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): హనుమాన్ శోభాయాత్రలో శనివారం మురళీనగర్, మాధవధార ప్రాంతాల ప్రజలు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. విశాఖపట్నం హనుమాన్ విజయోత్సవ కమిటీ అధ్వర్యంలో నగరవ్యాప్తంగా అయిదు ప్రాంతాల నుంచి ఆరంభమైన ర్యాలీల్లో ఒకటైన మాధవధార మారియట్ హోటల్ నుంచి విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు జెండా ఊపి ఆరంభించారు. అనంతరం సమీప వార్డుల నుంచి వందలాదిగా ఈ ప్రాంతాన్ని చేరుకుని బైక్ ర్యాలీగా బీచ్‌రోడ్డు పార్క్ హోటల్‌కు చేరుకున్నారు. 50వవార్డులో జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రముఖ న్యాయవాది పృధ్వీరాజ్, వార్డు టీడీపీ అధ్యక్షుడు వరప్రసాద్, 49వ వార్డు బీజేపీ నాయకుడు మున్న, జనసేన నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. కాషాయ వస్త్ర ధారణతో శోభాయాత్రను జయప్రదం చేశారు.

ఘనంగా సుబ్రహ్మణ్య స్వామి పూజలు


స్వామికి పూజలు చేస్తున్న వెల్లంకి శ్రీ భరత్, కుట్టా కార్తీక్ తదితరులు

కంచరపాలెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సుబ్రహ్మణ్య స్వామివారి చైత్ర పౌర్ణమి సందర్భంగా స్థానిక రవీంద్రనగర్‌లోని ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కృష్ణ ఆధ్వర్యంలో విశిష్ట సేవలు చేపట్టారు. ఉత్తర నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి వెల్లంకి భరత్, 54వ వార్డు టీడీపీ అధ్యక్షుడు కుట్టా కార్తీక్, సీనియర్ నాయకులు సనపల వరప్రసాద్, ఈతలపాక సుజాత, బొడ్డేటి మోహన్, కీర్తి, సంగు వాసు, లలిత, లక్ష్మణ్ తదితరులు దర్శించుకున్నారు. సాయంత్రం స్వామి మాలధారణ భక్తులు పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అగ్నిగుండ ప్రవేశం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

'ఓర్వలేక వైసీపీ ఆరోపణలు'

మహారాణిపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): గతంలో టీటీడీ చైర్మన్‌గా ఉంటూ భూమన కరుణాకరరెడ్డి అవినీతికి పాల్పడి అనేక ఆస్తులు దోచుకున్నారని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్‌సీడ్స్ గ్రోవర్సు ఫెడరేషన్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండిబాబ్జి ఆరోపించారు. శనివారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోవుల సంరక్షణ కోసం టీటీడీ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తోందని, కరుణాకరరెడ్డి స్వయంగా వెళ్లి పరిశీలించాలని సూచించారు. ఆయన దోపిడీలు బయటపడతాయనే ఎదురుదాడి చేస్తున్నారని అన్నారు. టీటీడీలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారని అన్నారు. టీటీడీ భక్తులకు అన్ని వసతులు కల్పిస్తున్నామని, వైసీపీ నాయకులు ఆరోపణలు చేయటం మానుకోవాలని సలహా ఇచ్చారు. నాయకులు సత్యనారాయణ, భరత్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ

'విద్యుత్ ప్రైవేటీకరణపై పోరాడాలి'


మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింగరావు

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌రంగ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్. నరసింగరావు పిలుపునిచ్చారు. శనివారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్రం విద్యుత్ రంగాన్ని ప్రైవేట్‌పరం చేస్తోందని, గత ప్రభుత్వం ఈ రంగానికి నష్టం కలిగించే ఒప్పందాలు చేసిందన్నారు. ప్రజలపై భారం వేయబోమని టీడీపీ హామీ ఇచ్చి, దానికి భిన్నంగా ట్రూఅప్ చార్జీల పేరుతో రూ.15 వేల కోట్లు వసూలు చేస్తోందని విమర్శించారు. విద్యుత్ రంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సదస్సుకు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేపాడ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. సుదర్శన్‌రెడ్డి, సూరిబాబు, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలు మెరుగు

... 7వ పేజీ తరువాయి

ఏడాది ఒకేషనల్ ఫలితాలు కాస్త అటుఇటుగా నమోదయ్యాయి.

కార్పొరేట్ కళాశాలదే పైచేయి

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో మార్కులపరంగా కార్పొరేట్ కళాశాలల విద్యార్థులు ముందువరుసలో నిలిచారు. ఎంపీసీలో శ్రీచైతన్య విద్యార్థులు కూర్మదాసు శ్రీజ (కూర్మన్నపాలెం) 1000కి 992 మార్కులు, ఆకెళ్ల మేఘనాశర్మ 991 మార్కులు, శంబంగి మనస్విని 991, పి.మహేంద్ర 990 మార్కులు తెచ్చుకున్నారు. బైపీసీలో కె.జ్వలిత 990 మార్కులు సాధించింది. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో శ్రీచైతన్య, నారాయణ విద్యా సంస్థల విద్యార్థులు భోగి శ్రీకర్ 470కి 466, బి.భావనికృతి 466, కె.నైనిష 466 మార్కులు, బైపీసీలో కె.మేఘన, కె.మధురిమ, వెంకటసాయి శ్రీకర్, ఎం.ముస్కన్, ఎంవీ కీర్తన, పి.యామిని, ఎస్.దీపిక, ఎం.భార్గవి 435 మార్కులు సాధించారు.

ఇంటర్‌లో ప్రభుత్వ కళాశాలలు ఫెయిల్

... 7వ పేజీ తరువాయి

తొలి నుంచి హైస్కూలు ప్లస్‌లు ఫలితాల సాధనలో విఫలమవుతూనే ఉన్నాయి. ఈ ఏడాది ప్రథమ సంవత్సరం 167 మందికి 25 మంది (14.97 శాతం), ద్వితీయ సంవత్సరం 111 మందికి 22 మంది (19.81 శాతం) ఉత్తీర్ణత సాధించారు.

గిరిజన సంక్షేమ శాఖ కళాశాల విద్యార్థులు ప్రతిభ

కొమ్మాదిలో గల గిరిజన సంక్షేమ శాఖ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ చూపారు. ప్రథమ ఏడాది 79 మందికి 78 మంది (98.73 శాతం), ద్వితీయ ఏడాది 81 మందికి 78 మంది (96.29 శాతం) మంది పాసయ్యారు. జిల్లాలో మూడు సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం 155 మందికి 110మంది (70.96 శాతం), ద్వితీయ సంవత్సరం 173 మందికి 135 మంది (78.03 శాతం), సింహాయలం బీసీ గురుకుల జూనియర్ కళాశాలలో ప్రథమ ఏడాది 92కి 81 మంది (88.04 శాతం), ద్వితీయ ఏడాది 79కి 74 మంది (93.67శాతం), నగరంలో ఉన్న ఏకైక ఎయిడెడ్ కళాశాలలో ప్రథమ ఏడాది 294కి 202 మంది (68.7శాతం), ద్వితీయ ఏడాది 250కి 180 మంది (72శాతం) ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలోని మూడు కేజీబీవీల్లో ప్రథమ ఏడాది 94 మందికి 60 మంది (63.82 శాతం), ద్వితీయ ఏడాదిలో 90కి 53 మంది (58.88 శాతం) ఉత్తీర్ణులయ్యారు.

వైసీపీకి మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డి కుమారుడు గుడ్‌బై

... 7వ పేజీ తరువాయి

భూమిని ఆక్రమించుకుంటే వారిని బెదిరించి రూ.45 లక్షలు వసూలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. అదే భూమిలో తనకు గతంలో అనుచరుడిగా వ్యవహరించిన వ్యక్తి కల్యాణ మండపం నిర్మిస్తుంటే అధికారులను అటువైపు వెళ్లకుండా ఒత్తిడితెచ్చారు. దీనిపై 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమవడంతో రెవెన్యూ అధికారులు కల్యాణమండపాన్ని తొలగించారు. అదే సర్వేనంబర్‌లో వంశీరెడ్డి కొన్ని షెడ్‌లు నిర్మించి అద్దెకు ఇచ్చినట్టు ఆరోపణలు ఉండడంతో వాటిని తొలగించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఆయా షెడ్లను కాపాడుకునేందుకు వంశీరెడ్డి అన్ని విధాలుగా యత్నిస్తున్నారని, అందులో భాగంగానే వైసీపీని వీడి జనసేనలో చేరాలని నిర్ణయించుకున్నారని ప్రచారం జరుగుతోంది. వంశీరెడ్డి శుక్రవారం మధ్యాహ్నం రామ్‌నగర్‌లోని ఒక హోటల్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారనే ప్రచారం జరిగింది. ఇంతలోనే తిరిగి జనసేనలో చేరుతున్నట్టు ప్రకటించడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

రుషికొండలో అక్రమ నిర్మాణాలు

... 7వ పేజీ తరువాయి

నిర్ణయించారు. అలాగే అటు,ఇటు మరో 10 మీటర్ల చొప్పున గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయాల్సి ఉంది. దాని ప్రకారం రహదారిని అభివృద్ధి చేస్తే ఇప్పుడు అక్కడ నిర్వహిస్తున్న వాణిజ్య సముదాయాలు ఏవీ మిగలవు.

అనధికార నిర్మాణాలు

వాణిజ్య సముదాయం నిర్మించాలంటే తప్పనిసరిగా జీవీఎంసీ నుంచి ప్లాన్ అప్రూవల్ తీసుకోవాలి. అలా ప్లాన్ కోసం దరఖాస్తు చేస్తే...అది మాస్టర్ ప్లాన్ రహదారి కాబట్టి అనుమతులు ఇవ్వరు. విస్తరణలో పోయే స్థలానికి టీడీఆర్ మాత్రమే వస్తుందని, నిర్మాణం చేయకూడదని చెబుతారు. ఈ విషయం తెలిసే అక్కడ ప్రైవేటు (జిరాయితీ) భూమి ఉన్నవారు ఎవరూ ప్లాన్‌కు దరఖాస్తు చేయకుండా అక్రమంగా కట్టేస్తున్నారు. పనిలో పనిగా వెనుక సీఆర్‌జెడ్‌లోని ప్రభుత్వ భూమి కలిపేసుకుంటున్నారు. ఫిర్యాదు వచ్చిన తరువాత కనీసం వాటిపై చర్యలు చేపట్టాల్సిన యంత్రాంగం మిన్నకుండిపోయింది. దీని వెనుక భారీగా నగదు చేతులు మారిందని, ఎనిమిదో వార్డు జీవీఎంసీ సిబ్బందికి లబ్ధి చేకూరిందని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవలె గీతం యూనివర్సిటీని ఆనుకొని కూడా ఇలాగే వాణిజ్య సముదాయం నిర్మించారు. ఎవరూ అనుమతులు తీసుకోవడం లేదు. వీటిని జీవీఎంసీ పట్టించుకోవడం లేదు. అసలు ప్లానింగ్ అధికారులు ఏమి చేస్తున్నారో తెలియడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

ఎస్సీ నిరుద్యోగులకు స్వయం ఉపాధి రుణాలు

... 7వ పేజీ తరువాయి

చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్టు వెల్లడించారు. అభ్యర్థుల వయసు 21 నుంచి 50 ఏళ్లలోపు ఉండాలన్నారు. ఆధార్ కార్డు, పాన్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ట్రాన్స్‌పోర్టు సెక్టార్‌కు దరఖాస్తు చేసుకున్న వారికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని సూచించారు. జిల్లాలో 406 యూనిట్లకు రూ.16.88 కోట్లు మంజూరయ్యాయని, అందులో రూ.6.68 కోట్లు సబ్సిడీగా, రూ.9.35 కోట్లు బ్యాంకు రుణంగా, రూ.0.84 కోట్లు లబ్ధిదారుల వాటాగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు వెల్లడించారు. కనిష్ఠంగా రూ.లక్ష నుంచి గరిష్ఠంగా రూ.4 లక్షల వరకూ సబ్సిడీ (ఐఎస్‌బీ సెక్టార్, ట్రాన్స్‌పోర్ట్, అగ్రికల్చర్‌సెక్టార్) ఉంటుందన్నారు.

ఇవీ యూనిట్లు..

ఫ్లవర్ బొకే మేకింగ్ అండ్ డెకరేషన్, వర్మీ కంపోస్ట్, వెబ్‌సైట్ డెవలప్‌మెంట్ అండ్ ఐటీ సర్వీసెస్, ఎల్ఈడీ బల్బులు అండ్ ఎనర్జీ సేవింగ్ డివైజ్ అసెంబ్లింగ్, ప్లంబింగ్ అండ్ ఎలక్ట్రీషియన్ సర్వీసెస్, వాటర్ బాటిల్ రీఫిల్ అండ్ ప్యూరిఫికేషన్ కియోస్క్, వాటర్ రీసైక్లింగ్ అండ్ అప్ సైక్లింగ్ బిజినెస్, మొబైల్ రిపేరింగ్ అండ్ ఎలక్ట్రానిక్ సర్వీసెస్, సోప్, డిటర్జెంట్ మేకింగ్స్, ఫిష్ ఫార్మింగ్ (అగ్రి కల్చర్), అడ్వెంచర్ టూరిజం (ట్రెక్కింగ్ అండ్ క్యాంపింగ్), మొబైల్ కార్ వాష్ అండ్ సర్వీస్, బేకరీ అండ్ కన్ఫెక్షనరీ యూనిట్, ఫ్లైయాష్ బ్రిక్ ప్రొడక్షన్, స్కిల్ ప్రొడక్షన్, వాటర్ ప్యూరిఫికేషన్, వెల్డింగ్ అండ్ ఫ్యాబ్రికేషన్, జూట్ బ్యాగ్ అండ్ ఎకో ఫ్రెండ్లీ ప్రొడక్ట్ మేకింగ్, సోలార్ ఎనర్జీ ప్రొడక్ట్ సేల్స్ అండ్ ఇన్‌స్టాలేషన్, సోలార్ ప్యానెల్ అసెంబ్లింగ్ అండ్ ఇన్‌స్టాలేషన్, కాయిర్ ప్రొడక్ట్ మ్యానుఫ్యాక్చరింగ్, ఫొటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ, ఆయుర్వేదిక్ క్లినిక్, జనరిక్ మెడికల్ షాప్, బ్యూటీ పార్లర్, మెడికల్ ల్యాబ్, ఈవీ బ్యాటరీ చార్జింగ్ యూనిట్, పాసింజర్ ఆటో (3 వీలర్-ఈ ఆటో), పాసింజర్ ఆటో (4 వీలర్), పాసింజర్ కార్స్ (4 వీలర్), గూడ్స్ ట్రక్, డ్రోన్స్ ఫర్ అగ్రికల్చర్ (గ్రూప్ యాక్టివిటీ) వంటి వాటికి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

యూజీడీ నిర్వహణపై మహా నిర్లక్ష్యం

... 7వ పేజీ తరువాయి

యూజీడీ వ్యర్థాలను నేరుగా సముద్రంలోకి వదిలేస్తున్నారు. అయితే ఆ విషయం ఇప్పటివరకూ ఉన్నతాధికారులకు తెలియకపోవడం ఆశ్చర్యకరం. నగరంలో యూజీడీ నిర్వహణ పనులకు ప్రత్యేకంగా ఒక సూపరింటెండెంట్ ఇంజనీర్‌తోపాటు ముగ్గురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, జోన్‌లవారీగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఉన్నారు. వీరంతా యూజీడీ నెట్‌వర్క్, పైప్‌లైన్ ద్వారా వ్యర్థాలు సక్రమంగా ఎస్‌టీపీలకు, పంప్‌హౌస్‌లకు ప్రవహించేలా చూడాల్సి ఉంటుంది. ఎక్కడైనా యూజీడీ బ్లాక్ అయి మ్యాన్‌హోల్ నుంచి మురుగునీరు పొంగి రోడ్లపైకి వస్తే, సిబ్బందిని పంపించి సమస్య పరిష్కరించాలి. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది, అధికారుల నుంచి ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందాలి. అలాగే ఏఈ నుంచి ఎస్ఈ స్థాయి అధికారులు తరచూ యూజీడీ పనితీరును క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించాల్సి ఉంటుంది. అయితే యూజీడీ నిర్వహణ విభాగంలో కొంతమంది ఉన్నతాధికారులకు, కిందిస్థాయిలో అధికారులకు మధ్య ఎందుచేతనో సమన్వయం ఉండడం లేదు. అసలు పంప్‌హౌస్‌లు, ఎస్‌టీపీలు ఎలా పనిచేస్తున్నాయనే దానిని అధికారులు గాలికి వదిలేశారు. నిర్వహణ పేరుతో ఏదైనా పని ప్రతిపాదిస్తే దానికి అంచనాలు రూపొందించడం, కాంట్రాక్టర్‌తో పని చేయించడం, తర్వాత బిల్లు చెల్లింపు జరిగేలా చూడడానికి పరిమితం అవుతున్నారు తప్పితే యూజీడీ నెట్‌వర్క్ పనితీరు గురించి పట్టించుకోవడం లేదని సిబ్బందే ఆరోపిస్తున్నారు. పాండురంగాపురం వద్ద ఉన్న పంప్‌హౌస్‌లో మోటార్లు మూడు నెలలుగా పనిచేయకపోవడంతో పైప్‌లైన్ ద్వారా వచ్చే వ్యర్థాలను నేరుగా సముద్రంలోకి వదిలేస్తున్నారు. అలాగే శాంతిపురం, అప్పుఘర్ పంప్ హౌస్‌లలో కూడా తరచూ అదేపని పనిచేస్తున్నారు. సమస్యను పరిష్కరించకుండా మోటార్ల మరమ్మతుల పేరిట నిధులు మాత్రం బొక్కేస్తున్నారు. పాండురంగాపురంలో పంప్‌హౌస్ పనిచేయక పోవడంతో సముద్రంలోకి మానవ మల,మూత్రాలను వదిలేస్తున్నారని ఈనెల పదో తేదీన 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై యూజీడీ నిర్వహణ పనులుచూసే ఏఈ విల్సన్ వివరణ ఇస్తూ, పాండురంగాపురం నుంచి బీచ్‌రోడ్డుకు వెళ్లే పైప్‌లైన్ మరమ్మతుకు గురైందని, అందుకే మోటార్లు ఆపామని వివరించారు. పైప్‌లైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని, పరిపాలనా ఆమోదం రాగానే సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. యూజీడీ ఈఈ సుధాకర్ వివరణ ఇస్తూ, పైప్‌లైన్ పాడైపోవడమే కాకుండా మోటార్లు పనిచేయడం లేదని దీని కోసం ఇప్పటికే అంచనాలు తయారుచేసి కౌన్సిల్ ఆమోదం తీసుకున్నామని, టెక్నికల్ పర్మిషన్ కోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఇంకా ప్రతిపాదనలు తయారు చేస్తామని ఏఈ చెబుతుంటే..ఈఈ మాత్రం ఎప్పుడో కౌన్సిల్ ఆమోదం పొందామని చెబుతున్నారు. ఏది వాస్తవమో అనేది అర్థం కావడం లేదు. ఇంజనీరింగ్ అధికారి స్పందిస్తూ వారిద్దరూ చెప్పిన దాంట్లో వాస్తవం లేదని, బీచ్‌రోడ్డులోని యూజీడీ పంప్‌హౌస్‌లను స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద అప్పగించేశామని, ప్రాజెక్టు ఈఈ ఆ పనులు చూస్తున్నారని అంటున్నారు. దీంతో యూజీడీ విభాగంలో ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

ఇంటర్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులు


ఎన్ఎంసీహెచ్ ప్లస్ స్కూల్ విద్యార్థినులను అభినందిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, ప్రిన్సిపాల్ రాంప్రసాద్, ఉపాధ్యాయినులు

సీతమ్మధార, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సీతమ్మధార పి అండ్ టి కాలనీలో గల జీవీఎంసీ ఎన్ఎంసీహెచ్ ప్లస్ స్కూల్‌లో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న ఎం.సంజాన 470 మార్కులకు 462 సాధించింది. కె.నాగభూమిక 442, టి.సాహితి 422, జె.యోగిత 420 మార్కులు సాధించారు. బైపీసీలో బి.మల్లేశ్వరి 440 మార్కులకు 403 మార్కులు సాధించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పి.కనకమహాలక్ష్మి 782, ఎల్.దుర్గా 780 మార్కులు, బైపీసీలో ఎస్.నిహారిక 629, పి.పద్మ 610 మార్కులు సాధించారు. వీరిని ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు అభినందించారు. ప్రిన్సిపాల్ రాంప్రసాద్ విద్యార్థులకు మిఠాయిలు తినిపించారు. ఉపాధ్యాయులు అభినందించారు.

బుల్లయ్య జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

లంకపల్లి బుల్లయ్య జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఎస్.హరిణి 449, సత్య సంతోషి హర్షిణి 442 మార్కులతో, బైపీసీ విభాగంలో రేష్మ ప్రియ 411, సీఈసీలో సజియ 467 మార్కులు, ఎంఈసీలో డి.ఎస్ సిద్ధార్థ నదన్ 312 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ నుంచి పి.సౌందర్య 981, కె.జోష్నాజి లక్ష్మి 980 మార్కులు, బైపీసీలో ఎస్.కావ్యశ్రీ 951, ఎన్.హేమంత్ ఈశ్వరి 950, ఎం.ఆశాదివ్య 926 మార్కులు సాధించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.మధుకుమార్, ప్రిన్సిపాల్ కె.సోమేశ్వర్ రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.



విద్యార్థినులను అభినందిస్తున్న మాస్టర్ మైండ్ కళాశాల ప్రిన్సిపాల్ అంజిరెడ్డి

మాస్టర్‌మైండ్ విద్యార్థుల ఘనత

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మాస్టర్‌మైండ్ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించినట్టు బ్రాంచ్ అడ్మిన్ ప్రిన్సిపాల్ సీహెచ్.అంజిరెడ్డి తెలిపారు. జూనియర్ ఇంటర్మీడియట్‌లో జి.గీతిక, కె.చంద్రకళ, శిల్ప బరిక్‌లకు 491, ఎం.కులదీప్ 490, బి.నిత్యశ్రీ 489, బి.మహిమ, ఎం.పూజిత లకు 488, ఎం.చార్మీ, సుంకర బాంధవిలు 486 మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్మీడియట్‌లో బి.రక్షిత 978, జి.సాయిసూరజ్ 976, కె.పూర్ణచందు, ఎల్.వర్షిణిదేవి 974 వంతున, ఎన్.కావ్య స్వరూపిణి 973, జి.సూర్య హర్ష 970 మార్కులు సాధించారన్నారు. వీరిని ప్రత్యేకంగా అభినందించారు.

రూ.1.4 కోట్లతో కంబాలకొండ పార్కు అభివృద్ధి

- అన్ని వర్గాల వారినీ ఆకట్టుకునేలా వసతులు
- పిల్లల కోసం కొత్తగా క్రీడా పరికరాల ఏర్పాటు
- గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా క్యాంటీన్
- సందర్శకులకు చక్కని అనుభూతి పంచేలా పరిసరాలు



సరికొత్తగా రూపొందించిన ఆట స్థలం, క్రీడా పరికరాలు



గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా ఉన్న క్యాంటీన్

ఆరిలోవ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : కంబాలకొండ పార్కులో వన సంరక్షణ నిధులు సుమారు రూ.1.40 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఇందులో భాగంగా సందర్శకులకు ఆకట్టుకునేలా పార్కును తీర్చిదిద్దారు. అలాగే కంబాలకొండలోని వన క్యాంటీన్‌ను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. క్యాంటీన్ ప్రవేశ ద్వారం వద్ద పచ్చికలతో చక్కని రూపాన్ని రూపొందించారు. అలాగే ఫౌంటెన్ పనులు కూడా చేపట్టారు. పల్లె అందాలు తలపించేలా అందంగా కుటీరంలా దీనిని రూపుదిద్దారు. పిల్లలు ఆడుకోవడానికి అమ్యూజ్‌మెంట్ పార్కు కూడా మంచి రంగవల్లులతో మలిచారు. పలు రకాలు క్రీడా పరికరాలను ఏర్పాటు చేశారు. పార్కు లోపలకు వెళ్లి చూడగానే ఆహ్లాదం కలిగేలా పార్కు రూపురేఖలు మార్చారు.

ఈ పార్కును ఇన్‌చార్జి డీఎఫ్‌వో మంగమ్మతో పాటు స్క్వాడ్ డీఎఫ్‌వోలు శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ పార్కులో ఏర్పాటు చేసిన కొత్త అందాలు అందరినీ ఆకట్టుకుంటాయని వారు పేర్కొన్నారు. సందర్శకులు ముచ్చట పడేలా, ఆహ్లాదం పొందేలా పార్కు తీర్చిదిద్దినట్టు చెప్పారు.

ఆటోవాలాపై హత్యాయత్నం?

- అపస్మారక స్థితిలో కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధితుడు

సీతంపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : అక్కయ్యపాలెం అబిద్‌నగర్‌కు చెందిన ఒకరిని గుర్తు తెలియని వ్యక్తులు బండరాయితో మోది హత్య చేయడానికి ప్రయత్నించారు. ఈ ఘటన శుక్రవారం రాత్రి జరిగి ఉంటుందని పలువురు అనుమానిస్తున్నారు. ఇందుకు సంబంధించి నాలుగో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అబిద్‌నగర్‌కు చెందిన ఆవాల నరసింగరావు (40) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తుంటాడు. ఏం జరిగిందో గాని.. శనివారం ఉదయం అక్కయ్యపాలెం ప్రాంతంలో ఓ వ్యక్తి రక్తపు మడుగులో పడి ఉండి మూలుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఘటనాస్థలానికి సీఐ సత్యనారాయణ సిబ్బందితో చేరుకొని పరిశీలించారు. గాయపడిన వ్యక్తి పక్కన బండరాయి ఉండటం, ఆ రాయికి రక్తం, వెంట్రుకలు అంటుకొని ఉండటంతో రాయితో మోదీ ఉంటారని భావిస్తున్నారు. గాయపడిన నరసింగరావును చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. అతడు అపస్మారక స్థితిలో ఉండటంతో ఎవరు, ఎందుకు కొట్టారో తెలియలేదు. సీఐ సత్యనారాయణ కేసుదర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తిపై దాడి : కేసు నమోదు

ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : తన సోదరితో స్నేహంగా ఉంటున్నాడనే కారణంగా యువకుడిపై ఇనుప రాడ్డుతో దాడి చేయడంతో పెదవాల్తేరుకు చెందిన అంజూరి కనకరాజు అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. కనకరాజు ఫ్లెక్సీ ఫిక్సింగ్, లైటింగ్ వంటి పనులు చేస్తుంటాడు. నాలుగేళ్ల క్రితం ఇతడికి కార్తీక్ రెడ్డి అనే వ్యక్తితో విభేదాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో తన సోదరితో చనువుగా ఉంటున్నాడనే కారణంతో కార్తీక్ రెడ్డి ఈ నెల పదో తేదీ అర్ధరాత్రి పెదవాల్తేరు పోలమాంబ ఆలయం వద్ద పని చేస్తున్న కనకరాజుపై ఇనుప రాడ్డుతో దాడి చేశాడు. దీంతో కనకరాజు తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడు కనకరాజు ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ సత్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సినిమా గైడ్

● గుడ్, బ్యాడ్, అగ్లీ : శ్రీవెంకటేశ్వర, సంగం, నరసింహ (గోపాలపట్నం), ఊర్వశి (కంచరపాలెం), మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం) అరుణ (పెదగంట్యాడ)

● జాక్ : జగదాంబ, శ్రీకన్య, కామేశ్వరి, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం),

● రాబిన్‌హుడ్ : శ్రీలీలామహల్, గోకుల్,

● మ్యాడ్ : జగదాంబ, శరత్, కన్య (గాజువాక)

● పెళ్ళికాని ప్రసాద్ :శ్రీ వెంకటేశ్వర-2, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), వరౌర్య (గోపాలపట్నం), తాతా(తగరపువలస)

కోర్ట్ : జగదాంబ, మినీ మోహిని (గాజువాక), సప్తగిరి (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 20, టమాటా 17, వంకాయలు (తెలుపు) 18, వంకాయలు (నలుపు) 18, బెండకాయలు 30, పచ్చిమిర్చి 30, కాకరకాయలు 34, బీరకాయలు 42, ఆనపకాయ 12, కాలీఫ్లవర్ 18, క్యాబేజీ 12, క్యారెట్ 28 దొండకాయలు 22, బంగాళ దుంపలు 17, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 34,అల్లం (పాతది) 48, బరబాటి 26, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 125, బద్దచిక్కుడు 62, దోసకాయలు 26, వెల్లుల్లి (పెద్దవి) 100, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 52, కీరదోస 24, కాప్సికమ్ 46, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 28 చిలగడ దుంపలు 36, కంద 64, దేముడు చిక్కుడు 64, గోరుచిక్కుడు 38, కూర పెండలం 26, బ్రకోలి 4, పనసపొట్టు 200, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 45, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 3, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 50, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 18, మామిడి అల్లం 48, బొప్పాయి 42, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	415
విజయనగరం	419
శ్రీకాకుళం	419

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	110
లైవ్ ధర	130
విత్ స్కిన్	230
స్కిన్‌లెస్	240

15న కరకచెట్టు పోలమాంబ అనుపు ఉత్సవం

- ఆలయ ఈవో గాయత్రి



పెదవాల్తేరులోని కరకచెట్టు పోలమాంబ అమ్మవారు



ఆలయ ఈవో గాయత్రి

పెదవాల్తేరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : శ్రీకరకచెట్టు పోలమాంబ అమ్మవారి పండగ ఉత్సవం ఈ నెల 15న నిర్వహించనున్నట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.గాయత్రి తెలిపారు. శనివారం పెదవాల్తేరు కరకచెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానం అవరణలో అమె విలేకరులతో మాట్లాడుతూ జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ టి.అన్నపూర్ణ ఉత్సవ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. ప్రతి ఏడాది ఈ ఉత్సవాల్లో చుట్టూ ప్రక్కల 14 గ్రామల ప్రజలతో పాటు విశాఖ జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజలు పాల్గొని మొక్కుబడులు తీర్చుకుంటారని తెలిపారు. అమ్మవారి పండుగలో భాగంగా ఈ నెల 14న తొలేళ్ల ఉత్సవం, 15న అనుపు ఉత్సవం జరుగుతుందన్నారు. 22న మారువారం ఉత్సవం, 26న మహా అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నన్నట్టు వెల్లడించారు. ఈ ఉత్సవాల్లో పోలీసులు, క్రైమ్, ట్రాఫిక్ పోలీసులు, జీవీఎంసీ మెడికల్, శానిటేషన్, సిబ్బంది, శ్రీహరి సేవా వలంటీర్లు, వివిధ దేవాలయాల అధికారులు, గ్రామ సభ్యులు తదితరులు వారి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఐరన్ మెస్‌లతో కీయు లైన్లు, తాగునీరు, మజ్జిగ, ఉచిత ప్రసాదం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. చిన్నపిల్లలతో వచ్చిన భక్తులకు పాలు, బిస్కెట్ ప్యాకెట్స్ ఉచితంగా అందియనున్నట్టు తెలిపారు. భక్తులకు ఎండ తగలకుండా పందిళ్లు, ఆలయానికి విద్యుద్దీ లంకరణ, చుట్టు పక్కల లైటింగ్ షామియానాలు ఏర్పాటు చేశామన్నారు. జీవీఎంసీ ఆధ్వర్యంలో పారిశుధ్యం, నీటిసరఫరా, అత్యవసర మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. భక్తులకు రక్షణ నిమిత్తం పోలీసు కమిషనర్ ఆధ్వర్యంలో బందోబస్తు, నేరములు, చోరీలు జరగకుండా క్రైమ్ సిబ్బంది ఉంటారన్నారు. ఆలయ ప్రాంగణంతో పాటు చుట్టు పక్కల 40 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అవగాహన కల్పించే బ్యానర్ల ప్రదర్శన, మైకుల ద్వారా హెచ్చరికలు తదితర ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో దేవస్థానం అర్చకులు అప్పలాచారి, చక్రవర్తి ఆచార్యులు, సుదర్శన శ్రీనివాస్, బైరెడ్డి పోతన్నరెడ్డి, పెదవాల్తేరు గ్రామ గౌరవ అధ్యక్షుడు బోర అప్పలదాసు రెడ్డి, అధ్యక్షుడు బి.తవిటిరెడ్డి, జనరల్ సెక్రటరీ మరడ శ్రీనివాసరెడ్డి, కోశాధికారి వి.బాపిరెడ్డి, సహాయకార్యదర్శి చినిపిల్లి ఆనంద్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఇవేం ఫలితాలు..కృష్ణా!

- కృష్ణా జూనియర్ కళాశాలో నిరాశాజనకంగా ఇంటర్ ఫలితాలు
- ప్రథమ సంవత్సరంలో 16.42 శాతం, ద్వితీయలో 41.11 శాతం ఉత్తీర్ణత

మద్దిలపాలెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉత్తీర్ణత దారుణంగా పడిపోయింది. మొదట సంవత్సరంలో 16.42 శాతంతో చతకిలబడింది. అయితే, ద్వితీయ సంవత్సరంలో 41.11 శాతం ఉత్తీర్ణతతో కాస్త తేరుకుంది. కృష్ణా కళాశాల నుంచి ఈ ఏడాది ప్రథమ సంవత్సరం పరీక్ష 481 మంది రాయగా, కేవలం 79 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. రెండో సంవత్సరంలో 377 మందికి 155 మంది ఉత్తీర్ణులయ్యారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది మొదటి సంవత్సరం ఫలితాలు దారుణంగా దెబ్బతిన్నాయి. రెండో సంవత్సరంలో మాత్రం 6 శాతం మెరుగైన ఫలితాలు సాధించారు.

మద్దిలపాలెంలో ఉన్న కృష్ణా కళాశాలలో పూర్తి మౌలిక సదుపాయాలున్నాయి. నిష్ణాతులైన అధ్యాపకులున్నారు. కాంట్రాక్ట్ అధ్యాపకులు ఆరుగురు, రెగ్యులర్ అధ్యాపకులు 14 మంది విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. పూర్తి స్థాయిలో లెక్చరర్లు, సదుపాయాలు ఉన్న ఉత్తమ ఫలితాలు సాధనలో కృష్ణా కళాశాల వెనకబడుతుండడం గమనార్హం.

విద్యార్థుల డుమ్మా...

కృష్ణా కళాశాలకు విద్యార్థులు డుమ్మా కొడుతున్నారు. ఈ కళాశాలలో ప్రతీ ఏడాది దాదాపు వెయ్యి మంది విద్యార్థులు చదువుతుంటారు. కానీ హాజరు శాతం మాత్రం 50 శాతానికి మించి ఉండడం లేదు. ఈ ఏడాది ప్రథమ, ద్వితీయ సంవత్సరం నుంచి 858 మంది పరీక్షలు రాయగా, వారిలో 60 శాతం లోపు హాజరు శాతం ఉన్న విద్యారులు 400 మంది ఉన్నారు. వీరిలో 30 శాతం హాజరున్న విద్యార్థులు దాదాపు 150 మంది వరకు ఉన్నారు. అంటే.. క్లాసులకు డుమ్మా కొట్టిన విద్యార్థులు సగానికిపైగా పరీక్షలు రాస్తున్నారు. అందుకే కృష్ణా కళాశాల ఉత్తీర్ణత శాతం దిగజారిపోతుంది. ప్రతి విద్యార్థి కళాశాలకు వచ్చేలా చూడడం లెక్చరర్స్ బాధ్యత. కృష్ణా కళాశాలలో మాత్రం విద్యార్థులు డుమ్మా కొట్టకుండా చర్యలు తీసుకోవడంలో లెక్చరర్స్ విఫలమవుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ ఏడాది నుంచి అయినా విద్యార్థుల హాజరు శాతం పెంచి మెరుగైన ఫలితాలు సాధిస్తారో లేదోచూడాలి.

నేడు విగ్రహాల ప్రతిష్ఠాపన

వెంకోజీపాలెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : కొత్త వెంకోజీపాలెంలోని శ్రీసమర్థ సద్గురు సాయినాథ్ ఆలయ ప్రాంగణంలో ఆదివారం ప్రతిష్ఠించనున్న శ్రీపంచనాగ సహిత నాగబంధ సమేత శ్రీవల్లీదేవసేన సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ, యంత్ర ప్రతిష్ఠలో భాగంగా శనివారం సాయంత్రం పుర వీధులలో దేవతామూర్తులను ఊరేగించారు. గ్రామ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు దేవతా మూర్తులను తలపై మోస్తూ గ్రామ ప్రదక్షిణ చేశారు. ఆలయ అర్చకులు ప్రభాకరశర్మ, సుబ్రహ్మణ్య శాస్త్రి, ఆరవెల్లి సూర్యప్రకాష్‌శర్మలు దేవతా మూర్తులకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి ఊరేగించారు.

అనంతరం దేవతామూర్తులను శంకుచక్రాలపై ఉంచి, విఘ్నేశ్వర పూజతో ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పీల కనకరాజు, ప్రధాన కార్యదర్శి కాళ్ల పోలినాయుడు, ఉపాధ్యక్షుడు పీల నాగేశ్వరరావు, ఆడిటర్ కాండ్రేగుల నూకేష్, ఆలయ కమిటీ సభ్యులు బొడ్డేటి నర్సింగరావు, మద్దాల నరసింగరావు, సుంకరి నరసింహారెడ్డి, ద్రాక్షరపు నూకరాజు, బొడ్డేటి సూర్యనారాయణ, మద్దాల వీరవెంకట అప్పారావు, టీడీపీ నాయకులు బోర ధనరెడ్డి, కాళ్ల శంకర్, ఆడారి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చందనోత్సవానికి 51 ప్రత్యేక బస్సులు

- ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు



మాట్లాడుతున్న ఆర్ఎం అప్పలనాయుడు

ద్వారకాబస్‌స్టేషన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సింహాచల వరాహలక్ష్మీనృసింహస్వామి చందనోత్సవానికి 51 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ప్రణాళికను రూపొందించామని ఆర్టీసీ విశాఖ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు పేర్కొన్నారు. ఇందుకోసం బాగా ఫిట్‌గా ఉన్న బస్సులను ఎంపిక చేయాలని సింహాచలం డిపో అధికారులు, మెకానికల్ ఇంజనీర్లకు ఆయన ఆదేశించారు. శనివారం ఆయన సింహాచలం డిపోను, గ్యారేజీని సందర్శించారు. అనంతరం డిపో ఆవరణలో అధికారులు, సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. ఈ నెల 30న జరగనున్న చందనోత్సవానికి ఉత్తరాంధ్రతో పాటు రాష్ట్రంలోని నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారన్నారు. అందువల్ల జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సింహాచలం వరకు షెడ్యూల్ సర్వీసులతో పాటు 51 ప్రత్యేక బస్సులను నడుపుతామన్నారు. గోశాల నుంచి సింహాచలం కొండపైకి 35, అడవివరం నుంచి సింహాచలం కొండపైకి 12 బస్సులు, కొండ దిగువ నుంచి సింహాచలం కొండపైకి నాలుగు షటిల్ సర్వీసులను ఆపరేట్ చేయనున్నట్టు పేర్కొన్నారు. షటిల్ సర్వీసుల్లో భక్తులు ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. చందనోత్సనోత్సవం రోజున అన్ని డిపోల అధికారులు, సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణలో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ రాజశేఖర్, ఏఈ నాయుడు, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్ ఎంఎస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీరామానుజం విద్యార్థుల ప్రతిభ



ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీరామానుజం కళాశాల విద్యార్థులు

సిరిపురం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : పెదవాల్తేర్ డాక్టర్స్ కాలనీలోని శ్రీరామానుజం జూనియర్ కళాశాల విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివరామ దత్తాత్రేయ వెలగ తెలిపారు. వీరిలో 32 శాతం మంది విద్యార్థులకు 90 శాతం మించి మార్కులు వచ్చాయన్నారు. ముగ్గురు గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీలో శతశాతం మార్కులు సాధించారన్నారు. అలాగే గత మూడేళ్లలో మెడికల్ ఎంట్రన్స్ పరీక్షలో ఉత్తీర్ణత పొంది 11 మంది విద్యార్థులను ఎంబీబీఎస్ కోర్సుకు పంపిన ఘనత కళాశాలకు దక్కిందని ఆనందం వ్యక్తపరిచారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాల విద్యార్థుల జయకేతనం

ఆరిలోవ ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) :ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. సెకండ్ ఇయర్‌లో 86.48 శాతం, ఫస్టియర్‌లో 71.72 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ వి.రత్నవల్లి శనివారం తెలిపారు. ఎంపీసీలో టి.రాజేష్ 945 మార్కులు సాధించాడు. బైపీసీలో విశాల్‌రాజ్ 957 మార్కులు సాధించినట్టు ఆమె తెలిపారు. ఉత్తమ ఫలితలు సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు అభినందించారు.

బైపీసీలో నగర విద్యార్థిని ప్రతిభ

1000కి 988 మార్కులు



ఆనందోత్సాహంలో ఉమా తల్లిదండ్రులు, అధ్యాపకులు

వెంకోజీపాలెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బైపీసీ గ్రూపులో నగరంలోని పాతవెంకోజీపాలేనికి చెందిన రేషన్ డీలర్ కుమార్తె కాళ్ల అప్పలరాజు కుమార్తె ఉమా మంచి మార్కులు సాధించింది. నారాయణ కళాశాలలో చదివిన ఆమె 1000కి 988 మార్కులు తెచ్చుకుని రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. డాక్టర్ కావాలన్నదే తన లక్ష్యమని తెలిపింది. కష్టపడి చదివి కచ్చితంగా డాక్టర్ అయి తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం నింపుతానని చెప్పింది. ఈ సందర్భంగా ఉమాను నారాయణ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, స్థానిక సీతారామ సేవా సంఘం అభినందనలు తెలిపారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

పెదవాల్తేరు ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : కనకమహాలక్ష్మి (దుర్గ) అమ్మవారి పండుగ మహోత్సవాల్లో భాగంగా యాదవ్ స్టార్స్ కల్చరల్ క్లబ్ అధ్వర్యంలో వాలీబాల్ పోటీలు శనివారం చినవాల్తేరులోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల అవరణలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తనయుడు ప్రతాప్‌రుద్ర విచ్చేసి వాటీబాల్ పోటీలను ప్రారంభించారు.

కట్నం వేధింపులకు వివాహిత ఆత్మహత్య

- పోలీసులకు మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు

ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : వరకట్న వేధింపులకు ఓ వివాహిత బలైంది. కట్నం వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన తర్వాత పలుసార్లు కౌన్సెలింగ్ నిర్వహించినా అత్తింటి వారిలో మార్పు రాకపోవడంతో ఆమె ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇందుకు సంబంధించి ఎంవీపీ సీఐ మురళి తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

శ్రీకాకుళం జిల్లా మబగాం గ్రామం ధర్మానవీధికి చెందిన ధర్మాన భాస్కరావు తన మూడో కుమార్తె కల్పన కుమారి(28)ని నగరంలోని మద్దిలపాలెంలో గల చైతన్యనగర్ నారాయణ రెసిడెన్సీలో ఉంటున్న సిమ్మా రాంబాబుతో 2022 ఫిబ్రవరిలో వివాహం జరిపించారు. వివాహ సమయంలో కట్నం కింద రూ.ఏడు లక్షలు ఇచ్చారు. అయితే.. తర్వాత కూడా అత్తమామలు సిమ్మా భాస్కరరావు, సిమ్మా వరలక్ష్మి కుటుంబ సభ్యులు అదనపు కట్నం కోసం వేధిస్తుండడంతో పలుసార్లు పెద్దల సమక్షంలో కౌన్సెలింగ్ చేశారు. అయినా వారిలో మార్పు రాకపోవడంతో ఈ ఏడాది ఫిబ్రవరిలో శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల కౌన్సెలింగ్‌లో.. ఇకపై తాము బాగా చూసుకుంటామని మామ సిమ్మా భాస్కరరావు హామీ ఇవ్వడంతో కుమార్తెను తిరిగి విశాఖ పంపించారు. అంతా సర్దుకుంటుందని, కుమార్తె జీవితం గాడిన పడుతుందని భాస్కరరావు దంపతులు ఆనందపడ్డారు. అంతలోనే మీ కుమార్తె ఉరి వేసుకుని చనిపోయిందంటూ అల్లుడు శుక్రవారం రాత్రి ఫోన్ చేసి సమాచారం అందించడంతో వారు విశాఖ చేరుకున్నారు. అత్తింటి వేధింపుల వల్లే తమ కుమార్తె చనిపోయిందంటూ భాస్కరరావు దంపతులు విలపిస్తూ ఆరోపించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ మురళి తెలిపారు.

లాసన్స్ బే బీచ్‌లో క్లీన్-అప్ డ్రైవ్



లాసన్స్ బే పార్కు సముద్ర తీర ప్రాంతంలో చెత్తాచెదారాలను ఏరిన రవీంద్ర తదితరులు

పెదవాల్తేరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : స్వచ్ సాగర్-స్వచ్ భారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం నగరంలోని లాసన్స్ బే కాలనీ బీచ్ వద్ద ప్లాటిపస్ ఫౌండేషన్-గ్రీన్ పోయేట్స్ సొసైటీ సహకారంతో బీచ్ క్లీనప్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర విచ్చేశారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ అధికారులు తక్షణమే స్పందించి ఈ లాసన్స్ బే డ్రైనేజీని పంప్‌హౌస్ ద్వారా ఫిల్టర్ యూనిట్‌కు పంపించాలని చెప్పి తద్వారా అక్కడ ఫిల్టర్ అయిన తరువాత ఆ జలాలను మాత్రమే సముద్రంలో కలిసేలా చేయాలని, ప్లాస్టిక్ వ్యర్థాల్ని రీ-సైక్లింగ్‌కు పంపాలని, అత్యంత ప్రమాదకరమైన మెడికల్ వ్యర్థాలు సముద్రంలో కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు చెత్తను రహదారులపై, మురుగు కాలవలో వేయకుండా తడి చెత్త, పొడి చెత్త వేస్ట్ చెత్తబుట్టల్లో మాత్రమే వేయాలని సూచించారు. తద్వారా వాతావరణ కాలుష్యం నుంచి విశాఖను రక్షించాలని కోరారు. విశాఖలో పర్యాటక రంగానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని ఒకవైపు ఎత్తైన కొండలు, ఒకవైపు సముద్రం ఉంటాయని వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. ప్లాటిపస్ ఎస్కేప్స్ బృందం వ్యవస్థాపకులు సుభాష్‌చంద్ర మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా స్వచ్ఛ సాగరం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సముద్రంలోకి చేరుకున్న ప్లాస్టిక్ వ్యర్థాలను సుమారుగా రెండు లక్షల కిలోలకు పైగా ఇప్పటికే వెలికి తీశామని తెలిపారు. అయితే ప్రజల్లో మార్పు రానంతవరకూ ఏం చేసినా ప్రయోజనం లేదని, అధికారులు కూడా దీనిపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గీతం యూనివర్శిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

'వక్ఫ్‌బోర్డు సవరణ చట్టం బిల్లును రద్దు చేయాలి'

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి

సిరిపురం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ప్రజాస్వామ్య హక్కులను పాతర వేస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు సవరణ చట్టాన్ని బలవంతంగా పార్లమెంటులో ఆమోదింపజేసుకుందని, మెజార్టీ ఉందన్న మదంతో ఈ బిల్లును పాస్ చేయడం దుర్మార్గమైన చర్య అని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి విమర్శించారు. శనివారం సీపీఐ ఆధ్వర్యంలో వక్ఫ్‌బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు హిందూ ధార్మిక సంస్థల్లో అన్యమతస్థులు ఉన్నారన్న నెపంతో వారిని తొలగిస్తున్న నేపథ్యంలో వక్ఫ్‌బోర్డు సవరణ చట్టం సంబంధించి పార్లమెంటు స్టాండింగ్ కమిటీలో ప్రతిపక్షాలకు చెందిన సభ్యులు అనేక సవరణలు ప్రతిపాదించినా, వాటిని స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ బోర్డులో ముస్లిమేతరులను సభ్యులుగా చేయడం సరైన పద్ధతి కాదన్నారు. తక్షణమే బిల్లును రద్దు చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ.విమల, రెహమాన్, క్షేత్రపాల్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, **ARISETTY VIJAYA LAKSHMI** (Old Name), W/o. Arisetti Gopalakrishna, resident of 1-92, Opp. MIG-1/6, Ratnagiri HB Col, Visakhapatnam. Change my name from **ARISETTY VIJAYA LAKSHMI** (Old Name) to **ARISETTI JAYA LAKSHMI** (New Name). Henceforth I am being called as **ARISETTI JAYA LAKSHMI** (New Name) for all purposes. AJV_231574

CHANGE OF NAME

I, **SARAKAPU RAVI SHANKER** (Old Name), resident of H.No.201/2, Maredipudi Colony, Anakapalli Village, Anakapalli Mandal, Anakapalli Dist - 531001. Change my name from **SARAKAPU RAVI SHANKER** (Old Name) to **SARAKAPU RAVI SANKAR** (New Name). Henceforth I am being called as **SARAKAPU RAVI SANKAR** (New Name) for all purposes.

FLAT FOR SALE

★ **Ready to Occupy** 3 BHK 1495 Sft. Gayathri College back gate. 1050 Sft, 1150 Sft., 1450 Sft. 1st Bus Stop P.M. Palem. Ph: 9440129192, 99087 18999. AJV_231173

★ **Sai Lakshmi Nivasam:** Madurawada Revallapalem 3BHK, North Facing 1450sft + 100sft for car parking. 15years old 48 L. No Bargain. Cont: **90300 31739**. AJV_231116

★ **G+3 Building,** 7000 sft. 3 BHK (1) 2 BHK (5) E/F, Lift, Car Parking at Prasanthi Nagar, Near Sivalayam, PENDURTHI, VSP. Ph: 99492 27994 AJV_231187

★ **2 BHK N/F** 1075 sft. U/D 50 sq.yds. Second Floor, Kirlampudi Layout, Near House of Dosas, Behind Canara Bank. Cont.: 7680945209 AJV_231577

LAND FOR SALE

★ అనకాపల్లి, మారేడుపూడి, లక్ష్మీనరసింహ లేఅవుట్ ప్రక్కన ఎ.2-70 సెంట్లు కలెక్టరు బంగ్లా దగ్గర. సంప్ర॥ 9346292339, 9949948958 AJV_231189

TO-LET COMMERCIAL

★ Commercial Space 1350+ sq.ft. carpet. Lease / Rent. Rushikonda. Near GITAM. Cont.: 7207679228 AJV_231190

JOBS

★ **A Well Estd. Org.** Wanted the below Positions for VSP Branch. 1) Chief Managers: M/F, Qlf: Rtd. Managers and above Cadres State & Central. 2) Business Devopment Managers : M/F, Age: 30 yrs. and above. Minimum 1 Year Exp. in Banking, Non-Banking, Chit Fund Companies and Any Insurance Sectors, 3) Part Time Jobs and Work from Home Jobs are available. Salary Negotiable. Interviews at Office Premises on Today & Tomorrow. Cont.: S.Visweswara Rao - **9985461280**, Saroja - **8143216984** AJV_231175

WANTED

★ **WANTED STAFF & TEACHERS** (Pendurthi) * P.R.O's - SALARY 20,000. * Primary and Higher Teachers for School in Pendurthi. Cont.: 9111772777 AJV_231186

COMMERCIAL SPACE FOR SALE/ LEASE

5,400 Sft COMMERCIAL Single floor at PEDAWALTAIR, Near Visakha Eye hospital, 100 ft Road.
✆ 9177312349

PLOTS FOR SALE

★ లంకెలపాలెం దగ్గరలో మారేడుపూడి L.P.No. 69/2014 డెవలప్డ్ లేఅవుట్ లక్ష్మీనరసింహనగర్‌లో 266, 220, 166, 90 చ॥ ప్లాట్లు కలవు. లోన సదుపాయం కలదు. సంప్ర॥ 9346292339, 9949948958 AJV_231172

★ సుమారు 2500 ఎకరాల లేఅవుట్లలో VUDA అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. 200 చ.గ.లు నుండి 1000 గజాల వరకు, గజం ధర కేవలం 6500/- మాత్రమే. కొత్తవలసకు అతి సమీపంలో. ఈ ఆఫర్ ఈ నెల 30 వరకు మాత్రమే. సంప్ర॥ **9391471241**. AJV_231184

SITE FOR SALE

Prime Farm House Site for Sale 25 Cents with Boundary Wall and Borewell, Atchuthapuram, Anakapalli
8121624309

SITE FOR SALE

Site for Sale: **0.77 Acre** site abutting road North East face at **Bheemannadorapalem** (near Pendurthi) with Mango garden, 1RK house, open well, panchayat tap, electricity connection etc.
CH V RAMAMURTY
9441482390, 9619981390

HOUSE FOR SALE

» **Vijayanagaram, JNTU Jn. towards RK Township** near Orissa Daba, E/F, 222 Sq yards (33.3 x 60) 3 Bed room Individual house for sale. full residential area. Vastu & Bank loan available: **97031 16256** AJB- 64

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడిఐటి

For Advertisement Contact :
9963231176, 9966165093

టెన్నిస్ టోర్నీకి రమణయ్య

విశాఖపట్నం స్పోర్ట్స్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): జర్మనీలో జరగనున్న వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్ (అవయవ మార్పిడి) గేమ్స్‌కు నగరానికి చెందిన రైల్వే పదవీ విరమణ ఉద్యోగి పి.వెంకట రమణయ్య హాజరుకానున్నారు. ఆగస్టులో జరిగే ఈ గేమ్స్‌లో టెన్నిస్ టోర్నీకి రమణయ్య ప్రాతినిధ్యం వహిస్తారు. అంతకుముందుగా ఈ నెల 21 నుంచి బెంగళూరులో జరిగే అఖిల భారత టెన్నిస్ ర్యాంకింగ్ టోర్నీలో పాల్గొంటారు. అనంతరం ఢిల్లీలో జరగనున్న సన్నాహక శిక్షణ శిబిరానికి హాజరవుతారు. జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారునిగా రైల్వేస్‌లో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగంలో చేరి, వాల్తేరు డివిజన్ ప్రధాన కార్యాలయం నుంచి పదవీ విరమణ పొందిన రమణయ్య...వరుసగా రెండోసారి వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్ గేమ్స్‌లో ప్రాతినిధ్యం వహించడంపై పలువురు సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.



శంకరాచార్య విద్యా సంస్థల్లో స్పాట్ అడ్మిషన్లు

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కంచి కామకోటి పీఠాధీశ్వరులు శంకర విజయేంద్ర సరస్వతీ శంకరాచార్య స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా సంస్థల్లో చేరేందుకు శనివారం శంకరమఠంలో అడ్మిషన్లకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించారు. పాఠశాల సమన్వయకర్త లక్ష్మీ మందాత మాట్లాడుతూ అన్ని వర్గాలకు అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్య అందిస్తున్న విద్యాసంస్థల్లో స్పాట్ అడ్మిషన్లను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, అశ్విన్‌కుమార్, లోకేశ్ పాల్గొన్నారు.

మురళీనగర్‌లో నేడు ఉచిత వైద్యశిబిరం

మురళీనగర్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో మురళీనగర్‌లో ఆదివారం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తారు. సెక్టార్-4లోని ప్రశాంతి స్పిరిట్యువల్ పార్క్‌లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సేవలు అందుబాటులో ఉంటాయని వార్వా, నివాస్ ప్రతినిధులు పేర్కొన్నారు. అధిక రక్తపోటు, చక్కెర వ్యాధి, ఈసీజీ పరీక్షలు, స్త్రీలకు గర్భాశయ క్యాన్సర్, దంత, నేత్ర ఇబ్బందులను వైద్యులు పరీక్షిస్తారని తెలిపారు. మందులు కూడా ఉచితంగా అందజేస్తారని పేర్కొన్నారు.

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

తగరపువలస, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): తగరపువలసలోని కొండపేటకు చెందిన ఇంటర్ విద్యార్థి గుండు చరణ్ తేజ (18) పరీక్ష ఫెయిల్ కావడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భీమిలి సీఐ తిరుమలరావు తెలిపిన వివరాలు ప్రకారం... కొంటపేటకు చెందిన శివ ప్రసాద్ ఒడిశాలో కాంట్రాక్ట్ పనులు చేస్తుంటారు. అతనికి భార్య అరుణకుమారి, ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు యశ్వంత్ డిగ్రీ చదువుతుండగా, చిన్న కుమారుడు చరణ్ తేజ తగరపువలసలోని ప్రైవేటు పాఠశాలలో ఇంటర్ చదివాడు. శనివారం విడుదలైన ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో ఫిజిక్స్ తప్పిపోయాడు. ఎంతో బాగా పరీక్ష రాసినా తప్పిపోవడంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఉన్న ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. మృతుడి పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.


చరణ్ తేజ (ఫైల్ ఫొటో)

చిత్రపరిశ్రమ విశాఖ వచ్చేలా కృషి

... 7వ పేజీ తరువాయి

రామానాయుడు స్టూడియో నిర్మాణానికి ప్రభుత్వం భూమి కేటాయించిందన్నారు. ఇప్పుడు అల్లు అరవింద్ వంటి నిర్మాతలు ఇక్కడ స్టూడియోల ఏర్పాటుకు ఆసక్తి చూపిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ, ఈ క్లబ్‌ను ఉన్నత స్థాయిలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చామన్నారు. రాజకీయాలు, గ్రూపులకు తావు లేకుండా చేస్తామని చెప్పారు.

అన్నీ ఉచితం..బోధనలో నైపుణ్యం

జీవీఎంసీ పాఠశాలలో ప్రవేశాల కోసం ఉపాధ్యాయుల వినూత్న ప్రచారం


బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎంఈవో రామారావు, ప్రధానోపాధ్యాయిని పద్మజ రాణి, ఉపాధ్యాయులు

అక్కయ్యపాలెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 26వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీలోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఒకటో తరగతిలో ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. సీతమ్మధార మండల విద్యాశాఖాధికారి రామారావు, ఎస్‌ఎంసీ సభ్యులు కరదీపిక బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఎంఈవో మాట్లాడుతూ ఈ పాఠశాలలో అయిదేళ్ల వయసు పిల్లలందరినీ తప్పనిసరిగా చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారన్నారు. ప్రధానోపాధ్యాయిని కె.పద్మజ రాణి మాట్లాడుతూ 20 మంది ఒకటో తరగతిలో చేరారని తెలిపారు. ప్రవేశ రుసుము లేదని, బోధన, పాఠ్య, రాత పుస్తకాలు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. 3 జతల ఏకరూప దుస్తులు, బూట్లు, సాక్సులు, బెల్ట్, సంచి ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనంలో 5 రోజులు గుడ్డు, మూడు రోజులు పల్లీ చక్కీ, మూడు రోజులు రాగి జావతో కూడిన పౌష్టికాహారం అందిస్తామన్నారు. అర్హత, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు బోధిస్తారని తెలిపారు. విశాలమైన తరగతి గదులు, ఆకర్షణీయమైన బెంచీలు, విశాలమైన ఆట స్థలం, ఆట పరికరాలు ఉన్నాయన్నారు. స్వచ్ఛమైన చల్లని తాగునీటి సదుపాయం, ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు, వారానికి ఒకసారి ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు పంపిణీ చేస్తామన్నారు. డిజిటల్ తరగతి గదులు, విద్యార్థుల కోసం ప్రత్యేక గ్రంథాలయం, బాలురు, బాలికల కోసం పరిశుభ్రమైన మరుగుదొడ్లు, ఆనందదాయకమైన పాఠశాల వాతావరణం, తల్లికి వందనం పథకం వర్తిస్తుందన్నారు. పాఠశాల ప్రాంగణం సీసీటీవీల పర్యవేక్షణలో ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఒకటి నుంచి 5వ తరగతిలో ఇంగ్లీషు మీడియంలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.

అప్పన్న ఉంగరం అపహరణ

- బృందంపై దొంగల దాడి
- భక్తి తత్వాన్ని చాటిన మృగయోత్సవం


నీలుడు (దొంగ)గా సీతారామాచార్యుల బృందం

సింహాచలం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి వార్షిక తిరు కల్యాణ మహోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి మృగయోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా స్వామివారు తన దేవేరులతో, మందిమార్బలంతో కలిసి అడవికి వేటకు వెళ్లారు. ఆ సమయంలో నీలుడు (తిరుమంగై ఆళ్వార్) అనే చోరుడు దారి కాచి ఆ మార్గం గుండా వెళ్లే వారిని దోచుకునే క్రమంలో స్వామివారి బృందాన్ని కూడా అటకాయించి నగలు అపహరిస్తాడు, ఈమేరకు స్వామివారి వేలికి ఉన్న ఉంగరాన్ని కూడా అపహరిస్తాడు. ఈ ఉదంతాన్ని ఆలయ అర్చకులు వేడుకగా నిర్వహించారు. రాత్రి ఆరాధన తరువాత ఉత్సవ మూర్తి గోవిందరాజస్వామిని స్వర్ణాభరణాలతో అలంకరించి అశ్వవాహనం మీద, మరో పల్లకిలో తిరుమంగై ఆళ్వార్ (నీలుడు)ను, అమ్మవార్లను ఇంకొక పల్లకిలో ఉంచి మాడవీధుల మార్గంలో తీసుకువచ్చారు. మార్గ మధ్యలో నీలుడు (చోరుడు)గా ఆలయ పురోహితుడు కరి సీతారామాచార్యులు నటించి హడావిడి చేసిన తీరు భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంలో నీలుడు విగ్రహానికి స్వామి శరసంధానం చేసినట్టు భావించి విగ్రహ మెడను ఒరిగినట్టు చేయడం ఉత్సవంలో విశేషం. అనంతరం అంతరాలయంలో స్వామివారికి పవళింపు సేవ మంగళాశాసనములు జరిపి కావాట బంధనముతో ఆరవ రోజు కార్యక్రమాలు ముగిసాయి. ఉత్సవాన్ని స్థానాచార్యులు రాజగోపాల్ నడిపించగా ఈఓ సుబ్బారావు ఆదేశాల మేరకు ఏఈఓ ఆనందకుమార్, పర్యవేక్షణాధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ ఉత్సవానికి కొనసాగింపుగా ఆదివారం ఉదయం 8 గంటలకు వినోదోత్సవం పేరుతో ఉంగారాన్ని వెతికే ఉత్స వం వేడుకగా నిర్వహించనున్నారు.

ఈస్టర్ పండుగకు వాల్తేర్ సెమిట్రీ సిద్ధం

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈస్టర్ పండుగను జైల్‌రోడ్డులోని వాల్తేర్ సెమిట్రీ సిద్ధమైనట్టు సెమిట్రీ అధ్యక్షుడు జార్జ్ చీడి తెలిపారు. శనివారం చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సెమిట్రీలో ఉన్న డెబ్రీస్ 30 నుంచి 40 టన్నుల వరకు లారీల ద్వారా బయటకు తరలించామన్నారు. క్రైస్తవులు వారి ఆత్మీయుల సమాధుల వద్ద ప్రార్థనలు నిర్వహించుకోడానికి సమాధులను అలంకరించడానికి వీలుగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ నెల 20న ఉదయం 5 గంటల నుంచి బిజెడ్ లూథరన్ చర్చి క్వాయిర్ క్రైస్తవ భక్తి గీతాలను ఆలపిస్తారన్నారు. తమ పితరులను కోల్పోయిన వారి సమాధుల వద్ద వివిధ సంఘాల పాస్టర్లు ప్రార్థనలు చేస్తారని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం మంచినీటిని అందుబాటులో ఉంచారు. సెమిట్రీ గోడలపై బైబిల్ వాక్యాలను రంగులతో తీర్చిదిద్దినట్టు తెలిపారు. ఈస్టర్ పండుగ నాడు సెమిట్రీని విద్యుత్ దీపాలతో అలంకరిస్తామన్నారు. ఈ సమావేశంలో సెమిట్రీ కార్యదర్శి జి.మాథ్యూపీటర్, కోశాధికారి జార్జ్‌ఫులెట్ పాల్గొన్నారు.


సెమిట్రీ అధ్యక్షుడు చార్లీ చీడి

వైభవంగా శోభాయాత్ర


మురళీనగర్‌లో ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

మురళీనగర్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): హనుమాన్ శోభాయాత్రలో శనివారం మురళీనగర్, మాధవధార ప్రాంతాల ప్రజలు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. విశాఖపట్నం హనుమాన్ విజయోత్సవ కమిటీ అధ్వర్యంలో నగరవ్యాప్తంగా అయిదు ప్రాంతాల నుంచి ఆరంభమైన ర్యాలీల్లో ఒకటైన మాధవధార మారియట్ హోటల్ నుంచి విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు జెండా ఊపి ఆరంభించారు. అనంతరం సమీప వార్డుల నుంచి వందలాదిగా ఈ ప్రాంతాన్ని చేరుకుని బైక్ ర్యాలీగా బీచ్‌రోడ్డు పార్క్ హోటల్‌కు చేరుకున్నారు. 50వవార్డులో జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రముఖ న్యాయవాది పృథ్వీరాజ్, వార్డు టీడీపీ అధ్యక్షుడు వరప్రసాద్, 49వ వార్డు బీజేపీ నాయకుడు మున్నా, జనసేన నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. కాషాయ వస్త్ర ధారణతో శోభాయాత్రను జయప్రదం చేశారు.

ఘనంగా సుబ్రహ్మణ్య స్వామి పూజలు


స్వామికి పూజలు చేస్తున్న వెల్లంకి శ్రీ భరత్, కుట్టా కార్తీక్ తదితరులు

కంచరపాలెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సుబ్రహ్మణ్య స్వామివారి చైత్ర పౌర్ణమి సందర్భంగా స్థానిక రవీంద్రనగర్‌లోని ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కృష్ణ ఆధ్వర్యంలో విశిష్ట సేవలు చేపట్టారు. ఉత్తర నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి వెల్లంకి భరత్, 54వ వార్డు టీడీపీ అధ్యక్షుడు కుట్టా కార్తీక్, సీనియర్ నాయకులు సనపల వరప్రసాద్, ఈతలపాక సుజాత, బొడ్డేటి మోహన్, కీర్తి, సంగు వాసు, లలిత, లక్ష్మణ్ తదితరులు దర్శించుకున్నారు. సాయంత్రం స్వామి మాలధారణ భక్తులు పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అగ్నిగుండ ప్రవేశం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

'ఓర్వలేక వైసీపీ ఆరోపణలు'


సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ

మహారాణిపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): గతంలో టీటీడీ చైర్మన్‌గా ఉంటూ భూమన కరుణాకరరెడ్డి అవినీతికి పాల్పడి అనేక ఆస్తులు దోచుకున్నారని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్‌సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండిబాబ్జి ఆరోపించారు. శనివారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోవుల సంరక్షణ కోసం టీటీడీ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తోందని, కరుణాకరరెడ్డి స్వయంగా వెళ్లి పరిశీలించాలని సూచించారు. ఆయన దోపిడీలు బయటపడతాయనే ఎదురుదాడి చేస్తున్నారని అన్నారు. టీటీడీలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారని అన్నారు. టీటీడీ భక్తులకు అన్ని వసతులు కల్పిస్తున్నామని, వైసీపీ నాయకులు ఆరోపణలు చేయటం మానుకోవాలని సలహా ఇచ్చారు. నాయకులు సత్యనారాయణ, భరత్ పాల్గొన్నారు.

'విద్యుత్ ప్రైవేటీకరణపై పోరాడాలి'


మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింగరావు

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌రంగ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్. నరసింగరావు పిలుపునిచ్చారు. శనివారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్రం విద్యుత్ రంగాన్ని ప్రైవేట్‌పరం చేస్తోందని, గత ప్రభుత్వం ఈ రంగానికి నష్టం కలిగించే ఒప్పందాలు చేసిందన్నారు. ప్రజలపై భారం వేయబోమని టీడీపీ హామీ ఇచ్చి, దానికి భిన్నంగా ట్రూఅప్ చార్జీల పేరుతో రూ.15 వేల కోట్లు వసూలు చేస్తోందని విమర్శించారు. విద్యుత్ రంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సదస్సుకు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేపాడ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. సుదర్శన్‌రెడ్డి, సూరిబాబు, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలు మెరుగు

... 7వ పేజీ తరువాయి

ఏడాది ఒకేషనల్ ఫలితాలు కాస్త అటుఇటుగా నమోదయ్యాయి.

కార్పొరేట్ కళాశాలదే పైచేయి

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో మార్కులపరంగా కార్పొరేట్ కళాశాలల విద్యార్థులు ముందువరుసలో నిలిచారు. ఎంపీసీలో శ్రీచైతన్య విద్యార్థులు కూర్మదాసు శ్రీజ (కూర్మన్నపాలెం) 1000కి 992 మార్కులు, ఆకెళ్ల మేఘనాశర్మ 991 మార్కులు, శంబంగి మనస్విని 991, పి.మహేంద్ర 990 మార్కులు తెచ్చుకున్నారు. బైపీసీలో కె.జ్వలిత 990 మార్కులు సాధించింది. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో శ్రీచైతన్య, నారాయణ విద్యా సంస్థల విద్యార్థులు భోగి శ్రీకర్ 470కి 466, బి.భావనికృతి 466, కె.నైనిష 466 మార్కులు, బైపీసీలో కె.మేఘన, కె.మధురిమ, వెంకటసాయి శ్రీకర్, ఎం.ముస్కాన్, ఎంవీ కీర్తన, పి.యామిని, ఎస్.దీపిక, ఎం.భార్గవి 435 మార్కులు సాధించారు.

ఇంటర్‌లో ప్రభుత్వ కళాశాలలు ఫెయిల్

... 7వ పేజీ తరువాయి

తొలి నుంచి హైస్కూలు ప్లస్‌లు ఫలితాల సాధనలో విఫలమవుతూనే ఉన్నాయి. ఈ ఏడాది ప్రథమ సంవత్సరం 167 మందికి 25 మంది (14.97 శాతం), ద్వితీయ సంవత్సరం 111 మందికి 22 మంది (19.81 శాతం) ఉత్తీర్ణత సాధించారు.

గిరిజన సంక్షేమ శాఖ కళాశాల విద్యార్థులు ప్రతిభ

కొమ్మాదిలో గల గిరిజన సంక్షేమ శాఖ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ చూపారు. ప్రథమ ఏడాది 79 మందికి 78 మంది (98.73 శాతం), ద్వితీయ ఏడాది 81 మందికి 78 మంది (96.29 శాతం) మంది పాసయ్యారు. జిల్లాలో మూడు సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం 155 మందికి 110మంది (70.96 శాతం), ద్వితీయ సంవత్సరం 173 మందికి 135 మంది (78.03 శాతం), సింహాచలం బీసీ గురుకుల జూనియర్ కళాశాలలో ప్రథమ ఏడాది 92కి 81 మంది (88.04 శాతం), ద్వితీయ ఏడాది 79కి 74 మంది (93.67శాతం), నగరంలో ఉన్న ఏకైక ఎయిడెడ్ కళాశాలలో ప్రథమ ఏడాది 294కి 202 మంది (68.7శాతం), ద్వితీయ ఏడాది 250కి 180 మంది (72శాతం) ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలోని మూడు కేజీబీవీల్లో ప్రథమ ఏడాది 94 మందికి 60 మంది (63.82 శాతం), ద్వితీయ ఏడాదిలో 90కి 53 మంది (58.88 శాతం) ఉత్తీర్ణులయ్యారు.

వైసీపీకి మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డి కుమారుడు గుడ్‌బై

... 7వ పేజీ తరువాయి

భూమిని ఆక్రమించుకుంటే వారిని బెదిరించి రూ.45 లక్షలు వసూలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. అదే భూమిలో తనకు గతంలో అనుచరుడిగా వ్యవహరించిన వ్యక్తి కల్యాణ మండపం నిర్మిస్తుంటే అధికారులను అటువైపు వెళ్లకుండా ఒత్తిడితెచ్చారు. దీనిపై 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమవడంతో రెవెన్యూ అధికారులు కల్యాణమండపాన్ని తొలగించారు. అదే సర్వేనంబర్‌లో వంశీరెడ్డి కొన్ని షెడ్‌లు నిర్మించి అద్దెకు ఇచ్చినట్టు ఆరోపణలు ఉండడంతో వాటిని తొలగించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఆయా షెడ్లను కాపాడుకునేందుకు వంశీరెడ్డి అన్ని విధాలుగా యత్నిస్తున్నారని, అందులో భాగంగానే వైసీపీని వీడి జనసేనలో చేరాలని నిర్ణయించుకున్నారని ప్రచారం జరుగుతోంది. వంశీరెడ్డి శుక్రవారం మధ్యాహ్నం రామ్‌నగర్‌లోని ఒక హోటల్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారనే ప్రచారం జరిగింది. ఇంతలోనే తిరిగి జనసేనలో చేరుతున్నట్టు ప్రకటించడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

రుషికొండలో అక్రమ నిర్మాణాలు

... 7వ పేజీ తరువాయి

నిర్ణయించారు. అలాగే అటు,ఇటు మరో 10 మీటర్ల చొప్పున గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయాల్సి ఉంది. దాని ప్రకారం రహదారిని అభివృద్ధి చేస్తే ఇప్పుడు అక్కడ నిర్వహిస్తున్న వాణిజ్య సముదాయాలు ఏవీ మిగలవు.

అనధికార నిర్మాణాలు

వాణిజ్య సముదాయం నిర్మించాలంటే తప్పనిసరిగా జీవీఎంసీ నుంచి ప్లాన్ అప్రూవల్ తీసుకోవాలి. అలా ప్లాన్ కోసం దరఖాస్తు చేస్తే...అది మాస్టర్ ప్లాన్ రహదారి కాబట్టి అనుమతులు ఇవ్వరు. విస్తరణలో పోయే స్థలానికి టీడీఆర్ మాత్రమే వస్తుందని, నిర్మాణం చేయకూడదని చెబుతారు. ఈ విషయం తెలిసే అక్కడ ప్రైవేటు (జిరాయితీ) భూమి ఉన్నవారు ఎవరూ ప్లాన్‌కు దరఖాస్తు చేయకుండా అక్రమంగా కట్టేస్తున్నారు. పనిలో పనిగా వెనుక సీఆర్‌జెడ్‌లోని ప్రభుత్వ భూమి కలిపేసుకుంటున్నారు. ఫిర్యాదు వచ్చిన తరువాత కనీసం వాటిపై చర్యలు చేపట్టాల్సిన యంత్రాంగం మిన్నకుండిపోయింది. దీని వెనుక భారీగా నగదు చేతులు మారిందని, ఎనిమిదో వార్డు జీవీఎంసీ సిబ్బందికి లబ్ధి చేకూరిందని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవలె గీతం యూనివర్సిటీని ఆనుకొని కూడా ఇలాగే వాణిజ్య సముదాయం నిర్మించారు. ఎవరూ అనుమతులు తీసుకోవడం లేదు. వీటిని జీవీఎంసీ పట్టించుకోవడం లేదు. అసలు ప్లానింగ్ అధికారులు ఏమి చేస్తున్నారో తెలియడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

ఎస్సీ నిరుద్యోగులకు స్వయం ఉపాధి రుణాలు

... 7వ పేజీ తరువాయి

చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్టు వెల్లడించారు. అభ్యర్థుల వయసు 21 నుంచి 50 ఏళ్లలోపు ఉండాలన్నారు. ఆధార్ కార్డు, పాన్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ట్రాన్స్‌పోర్టు సెక్టార్‌కు దరఖాస్తు చేసుకున్న వారికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని సూచించారు. జిల్లాలో 406 యూనిట్లకు రూ.16.88 కోట్లు మంజూరయ్యాయని, అందులో రూ.6.68 కోట్లు సబ్సిడీగా, రూ.9.35 కోట్లు బ్యాంకు రుణంగా, రూ.0.84 కోట్లు లబ్ధిదారుల వాటాగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు వెల్లడించారు. కనిష్ఠంగా రూ.లక్ష నుంచి గరిష్ఠంగా రూ.4 లక్షల వరకూ సబ్సిడీ (ఐఎస్‌బీ సెక్టార్, ట్రాన్స్‌పోర్ట్, అగ్రికల్చర్‌సెక్టార్) ఉంటుందన్నారు.

ఇవీ యూనిట్లు..

ఫ్లవర్ బొకే మేకింగ్ అండ్ డెకరేషన్, వర్మీ కంపోస్ట్, వెబ్‌సైట్ డెవలప్‌మెంట్ అండ్ ఐటీ సర్వీసెస్, ఎల్‌ఈడీ బల్బులు అండ్ ఎనర్జీ సేవింగ్ డివైజ్ అసెంబ్లింగ్, ప్లంబింగ్ అండ్ ఎలక్ట్రీషియన్ సర్వీసెస్, వాటర్ బాటిల్ రీఫిల్ అండ్ ప్యూరిఫికేషన్ కియోస్క్, వాటర్ రీసైక్లింగ్ అండ్ అప్ సైక్లింగ్ బిజినెస్, మొబైల్ రిపేరింగ్ అండ్ ఎలక్ట్రానిక్ సర్వీసెస్, సోప్, డిటర్జెంట్ మేకింగ్స్, ఫిష్ ఫార్మింగ్ (అగ్రి కల్చర్), అడ్వంచర్ టూరిజం (ట్రెక్కింగ్ అండ్ క్యాంపింగ్), మొబైల్ కార్ వాష్ అండ్ సర్వీస్, బేకరీ అండ్ కన్ఫెక్షనరీ యూనిట్, ఫ్లైయాష్ బ్రిక్ ప్రొడక్షన్, స్కిల్ ప్రొడక్షన్, వాటర్ ప్యూరిఫికేషన్, వెల్డింగ్ అండ్ ఫ్యాబ్రికేషన్, జూట్ బ్యాగ్ అండ్ ఎకో ఫ్రెండ్లీ ప్రొడక్ట్ మేకింగ్, సోలార్ ఎనర్జీ ప్రొడక్ట్ సేల్స్ అండ్ ఇన్‌స్టాలేషన్, సోలార్ ప్యానెల్ అసెంబ్లింగ్ అండ్ ఇన్‌స్టాలేషన్, కాయిర్ ప్రొడక్ట్ మ్యానుఫ్యాక్చరింగ్, ఫొటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ, ఆయుర్వేదిక్ క్లినిక్, జనరిక్ మెడికల్ షాప్, బ్యూటీ పార్లర్, మెడికల్ ల్యాబ్, ఈవీ బ్యాటరీ చార్జింగ్ యూనిట్, పాసింజర్ ఆటో (3 వీలర్-ఈ ఆటో), పాసింజర్ ఆటో (4 వీలర్), పాసింజర్ కార్స్ (4 వీలర్), గూడ్స్ ట్రక్, డ్రోన్స్ ఫర్ అగ్రికల్చర్ (గ్రూప్ యాక్టివిటీ) వంటి వాటికి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

యూజీడీ నిర్వహణపై మహా నిర్లక్ష్యం

... 7వ పేజీ తరువాయి

యూజీడీ వ్యర్థాలను నేరుగా సముద్రంలోకి వదిలేస్తున్నారు. అయితే ఆ విషయం ఇప్పటివరకూ ఉన్నతాధికారులకు తెలియకపోవడం ఆశ్చర్యకరం. నగరంలో యూజీడీ నిర్వహణ పనులకు ప్రత్యేకంగా ఒక సూపరింటెండెంట్ ఇంజనీర్‌తోపాటు ముగ్గురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, జోన్‌లవారీగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఉన్నారు. వీరంతా యూజీడీ నెట్‌వర్క్ పైప్‌లైన్ ద్వారా వ్యర్థాలు సక్రమంగా ఎస్‌టీపీలకు, పంప్‌హౌస్‌లకు ప్రవహించేలా చూడాల్సి ఉంటుంది. ఎక్కడైనా యూజీడీ బ్లాక్ అయి మ్యాన్‌హోల్ నుంచి మురుగునీరు పొంగి రోడ్లపైకి వస్తే, సిబ్బందిని పంపించి సమస్య పరిష్కరించాలి. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది, అధికారుల నుంచి ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందాలి. అలాగే ఏఈ నుంచి ఎస్ఈ స్థాయి అధికారులు తరచూ యూజీడీ పనితీరును క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించాల్సి ఉంటుంది. అయితే యూజీడీ నిర్వహణ విభాగంలో కొంతమంది ఉన్నతాధికారులకు, కిందిస్థాయిలో అధికారులకు మధ్య ఎందుచేతనో సమన్వయం ఉండడం లేదు. అసలు పంప్‌హౌస్‌లు, ఎస్‌టీపీలు ఎలా పనిచేస్తున్నాయనే దానిని అధికారులు గాలికి వదిలేశారు. నిర్వహణ పేరుతో ఏదైనా పని ప్రతిపాదిస్తే దానికి అంచనాలు రూపొందించడం, కాంట్రాక్టర్‌తో పని చేయించడం, తర్వాత బిల్లు చెల్లింపు జరిగేలా చూడడానికి పరిమితం అవుతున్నారు తప్పితే యూజీడీ నెట్‌వర్క్ పనితీరు గురించి పట్టించుకోవడం లేదని సిబ్బందే ఆరోపిస్తున్నారు. పాండురంగాపురం వద్ద ఉన్న పంప్‌హౌస్‌లో మోటార్లు మూడు నెలలుగా పనిచేయకపోవడంతో పైప్‌లైన్ ద్వారా వచ్చే వ్యర్థాలను నేరుగా సముద్రంలోకి వదిలేస్తున్నారు. అలాగే శాంతిపురం, అప్పుఘర్ పంప్ హౌస్‌లలో కూడా తరచూ అదేపని పనిచేస్తున్నారు. సమస్యను పరిష్కరించకుండా మోటార్ల మరమ్మతుల పేరిట నిధులు మాత్రం బొక్కేస్తున్నారు. పాండురంగాపురంలో పంప్‌హౌస్ పనిచేయక పోవడంతో సముద్రంలోకి మానవ మల,మూత్రాలను వదిలేస్తున్నారని ఈనెల పదో తేదీన 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై యూజీడీ నిర్వహణ పనులుచూసే ఏఈ విల్సన్ వివరణ ఇస్తూ, పాండురంగాపురం నుంచి బీచ్‌రోడ్డుకు వెళ్లే పైప్‌లైన్ మరమ్మతుకు గురైందని, అందుకే మోటార్లు ఆపామని వివరించారు. పైప్‌లైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని, పరిపాలనా ఆమోదం రాగానే సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. యూజీడీ ఈఈ సుధాకర్ వివరణ ఇస్తూ, పైప్‌లైన్ పాడైపోవడమే కాకుండా మోటార్లు పనిచేయడం లేదని దీని కోసం ఇప్పటికే అంచనాలు తయారుచేసి కౌన్సిల్ ఆమోదం తీసుకున్నామని, టెక్నికల్ పర్మిషన్ కోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఇంకా ప్రతిపాదనలు తయారు చేస్తామని ఏఈ చెబుతుంటే...ఈఈ మాత్రం ఎప్పుడో కౌన్సిల్ ఆమోదం పొందామని చెబుతున్నారు. ఏది వాస్తవమో అనేది అర్థం కావడం లేదు. ఇంజనీరింగ్ అధికారి స్పందిస్తూ వారిద్దరూ చెప్పిన దాంట్లో వాస్తవం లేదని, బీచ్‌రోడ్డులోని యూజీడీ పంప్‌హౌస్‌లను స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద అప్పగించేశామని, ప్రాజెక్టు ఈఈ ఆ పనులు చూస్తున్నారని అంటున్నారు. దీంతో యూజీడీ విభాగంలో ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

ఇంటర్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులు


ఎస్‌ఎంసీహెచ్ ప్లస్ స్కూల్ విద్యార్థినులను అభినందిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, ప్రిన్సిపాల్ రాంప్రసాద్, ఉపాధ్యాయినులు

సీతమ్మధార, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సీతమ్మధార పి అండ్ టి కాలనీలో గల జీవీఎంసీ ఎస్‌ఎంసీహెచ్ ప్లస్ స్కూల్‌లో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న ఎం.సంజాన 470 మార్కులకు 462 సాధించింది. కె.నాగభూమిక 442, టి.సాహితి 422, జె.యోగిత 420 మార్కులు సాధించారు. బైపీసీలో బి.మల్లేశ్వరి 440 మార్కులకు 403 మార్కులు సాధించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పి.కనకమహాలక్ష్మి 782, ఎల్.దుర్గా 780 మార్కులు, బైపీసీలో ఎస్.నిహారిక 629, పి.పద్మ 610 మార్కులు సాధించారు. వీరిని ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు అభినందించారు. ప్రిన్సిపాల్ రాంప్రసాద్ విద్యార్థులకు మిఠాయిలు తినిపించారు. ఉపాధ్యాయులు అభినందించారు.

బుల్లయ్య జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

లంకపల్లి బుల్లయ్య జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఎన్.హరిణి 449, సత్య సంతోషి హర్షిణి 442 మార్కులతో, బైపీసీ విభాగంలో రేష్మ ప్రియ 411, సీఈసీలో నజియ 467 మార్కులు, ఎంఈసీలో డి.ఎస్ సిద్ధార్థ నదన్ 312 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ నుంచి పి.సౌందర్య 981, కె.జోష్నాజి లక్ష్మి 980 మార్కులు, బైపీసీలో ఎస్.కావ్యశ్రీ 951, ఎన్.హేమంత్ ఈశ్వరి 950, ఎం.ఆశాదివ్య 926 మార్కులు సాధించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.మధుకుమార్, ప్రిన్సిపాల్ కె.సోమేశ్వర్ రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.



విద్యార్థినులను అభినందిస్తున్న మాస్టర్ మైండ్ కళాశాల ప్రిన్సిపాల్ అంజిరెడ్డి

మాస్టర్‌మైండ్ విద్యార్థుల ఘనత

డాబాగార్డెన్స్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మాస్టర్‌మైండ్ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించినట్టు బ్రాంచ్ అడ్మిన్ ప్రిన్సిపాల్ సీహెచ్.అంజిరెడ్డి తెలిపారు. జూనియర్ ఇంటర్మీడియట్‌లో జి.గీతిక, కె.చంద్రకళ, శిల్ప బరిక్‌లకు 491, ఎం.కులదీప్ 490, బి.నిత్యశ్రీ 489, బి.మహిమ, ఎం.పూజిత లకు 488, ఎం.చార్మీ, సుంకర బాంధవిలు 486 మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్మీడియట్‌లో బి.రక్షిత 978, జి.సాయిసూరజ్ 976, కె.పూర్ణచందు, ఎల్.వర్షిణిదేవి 974 వంతున, ఎన్.కావ్య స్వరూపిణి 973, జి.సూర్య హర్ష 970 మార్కులు సాధించారన్నారు. వీరిని ప్రత్యేకంగా అభినందించారు.

మినీ పార్కుల అభివృద్ధికి ఎట్టకేలకు కదలిక

» ఎమ్మెల్యే 'పల్లా' చొరవతో పనులు చేపట్టేందుకు ముందుకువచ్చిన వీఎంఆర్డీఏ అధికారులు

గాజువాక, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇక్కడి వుడా డబుల్ రోడ్డులో అభివృద్ధికి నోచుకోని వీఎంఆర్డీఏ పార్కులకు ఎట్టకేలకు మోక్షం కలగనున్నది. ఈ పార్కుల అభివృద్ధిపై వీఎంఆర్డీఏ ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇందులో భాగంగా పార్కుల్లో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలను మొత్తం తొలగించే పనులకు శ్రీకారం చుట్టింది. గాజువాక కణితి రోడ్డు నుంచి పంప్ హౌస్ వరకు వినాయకనగర్ వుడా కాలనీకి ఆనుకుని ఉన్న సుమారు రెండు కిలోమీటర్ల మేర రోడ్డులో ఏడేళ్ల క్రితం తొమ్మిది మినీ పార్కులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలను రూపొందించారు. అప్పట్లో పార్కు స్థలాల చుట్టూ ప్రహరీలు నిర్మించి వదిలేశారు. ఆ తరువాత ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టలేదు. దీంతో ఆయా స్థలాలు పిచ్చిమొక్కలతో నిండిపోవడంతో పాటు, వాహనాల పార్కింగ్‌కు, ప్రైవేటు కార్యక్రమాల కోసం స్థానికులు వినియోగించుకుంటున్నారు. పార్కుల నిర్మాణ పనులు జరగకపోవడంతో ఆయా ప్రాంతాల్లో అపరిశుభ్రంగా మారాయి. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పల్లా శ్రీనివాసరావు గెలిచాక మినీ పార్కుల అభివృద్ధిపై దృష్టిసారించి వీఎంఆర్డీఏపై ఒత్తిడి తెచ్చారు. దీంతో సంబంధిత అధికారులు స్పందించి పార్కుల అభివృద్ధి పనులను చేపట్టేందుకు ముందుకు వచ్చింది. పార్కులకు కావాల్సిన హంగులు, ఆకర్షణీయమైన మొక్కలు, సందర్శకులు కూర్చునేందుకు వీలుగా బెంచీలను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మినీ పార్కుల నిర్మాణం పూర్తయితే స్థానికులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పలువురు పేర్కొంటున్నారు.


పిచ్చిమొక్కలను తొలగించి పార్కు స్థలాన్ని చదును చేసిన దృశ్యం


ర్యాలీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న పీవీఎన్ మాధవ్, కరణంరెడ్డి, తదితరులు


శోభాయాత్ర ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు, తదితరులు

గాజువాకలో ప్రారంభమైన హనుమాన్ శోభాయాత్ర ర్యాలీ

గాజువాక, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): హనుమాన్ జయంతిని పురస్కరించుకుని శ్రీహనుమాన్ విజయోత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీని గాజువాకలో మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక కల్యాణార్థం ఏటా మాదిరిగానే ఈసారి కూడా ర్యాలీ నిర్వహించడం గొప్ప విషయమన్నారు. అనంతరం ర్యాలీ పాత గాజువాక, బీహెచ్‌పీవీ, షీలానగర్, ఎన్ఏడీ కూడలి మీదుగా నగరం వైపు సాగింది. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, నాయకులు దీనంకొండ కృష్ణంరాజు, గంధం వెంకటరావు, గూటూరు శంకరరావు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, మునలయ్య, బొండా యల్లజీరావు, తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: హనుమాన్ శోభాయాత్రలో భాగంగా బీజేపీ నాయకుడు కలిదండి బద్రీనాథ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టారు. తొలుత గాజువాక ఆర్టీసీ డిపో వద్దనున్న ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశాక సింధియా వరకు ర్యాలీగా వెళ్లారు. అక్కడ నుంచి మల్కాపురం మీదుగా షీలానగర్, అక్కడ నుంచి బీచ్ రోడ్డులోని కాళీమాత ఆలయం వద్దకు చేరుకున్నామని బద్రీనాథ్ తెలిపారు.

గోపాలపట్నం: హనుమాన్ జయంతి సందర్భంగా పెందుర్తి నుంచి నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు పాల్గొన్నారు. పెందుర్తి నుంచి గోపాలపట్నం చేరిన ర్యాలీకి గణబాబు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు.

పెందుర్తి కళాశాలలో ఇంటర్ ఉత్తీర్ణత 47.47 శాతం

పెందుర్తి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ఫలితాల్లో పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల 47. 47 శాతం ఉత్తీర్ణత సాధించిందని ప్రిన్సిపాల్ లలితకుమారి తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 170 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 80 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో 62 మందిలో 24, బైపీసీలో 43 మందికి 25, సీఈసీలో 33 మందికి 15, హెచ్ఈసీలో 32 మందికి 16 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ద్వితీయ సంవత్సరంలో బైపీసీ గ్రూపులో ఎ.స్నేహ వెయ్యి మార్కులకు 950 సాధించి కళాశాల టాపర్‌గా నిలిచిందన్నారు. 10 మంది విద్యార్థులు 900 పైబడి మార్కులు సాధించారన్నారు. మొదటి సంవత్సరంలో ఎల్.లిఖిత ఎంపీసీలో 439 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారని తెలిపారు.

జడ్పీ హైస్కూల్ ప్లస్‌కు ఈ ఏడాదీ నిరాశే

గోపాలపట్నం: ఇంటర్మీడియట్ ఫలితాల్లో స్థానిక జెడ్పీ హైస్కూల్ ప్లస్ ఫలితాలు ఈ ఏడాది కూడా నిరాశ పరిచాయి. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ నుంచి 15 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 8 మంది, బైపీసీ నుంచి 22 మందిలో 12 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ నుంచి 16 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా నలుగురు, బైపీసీ నుంచి 17 మందిలో నలుగురు ఉత్తీర్ణులయ్యారు.

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో..

స్థానిక మేహాద్రిగెడ్డ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ నుంచి 20 మంది విద్యార్థుల్లో 16 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీ నుంచి ఎం.పూజిత 888 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. బైపీసీ నుంచి 33 మంది విద్యార్థులలో 26 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎస్.ప్రమీల 955 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. ఫస్టియర్ ఎంపీసీ నుంచి 23 మందిలో 8 మంది, బైపీసీ 36 మందిలో 26 మంది పాసయ్యారు.

అగనంపూడి కళాశాలలో..

అగనంపూడి: అగనంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో 45 శాతం, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 68 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ సుధాకర్‌బాబు తెలిపారు. ఫస్టియర్‌లో 130 మందికి గాను 59 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారన్నారు. ఫస్టియర్ ఎంపీసీ గ్రూపునకు చెందిన కె.నిహారిక (456) మార్కులు సాధించి టాపర్‌గా, సీఈసీ గ్రూపునకు చెందిన సోనూసిద్ధు 451 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచాడన్నారు. అలాగే సెకండియర్ 91 మందికి 62 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. ఎంపీసీకి చెందిన బి.సిరిజోయ్ 926 మార్కులు సాధించి కాలేజీ టాపర్‌గా, సీఈసీకి చెందిన బీసీహెచ్ సిరి 861 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

గాజువాక హైస్కూల్ ప్లస్‌లో..

గాజువాక: గాజువాక హైస్కూల్ ప్లస్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎంపీసీలో 41 శాతం, బైపీసీలో 26 శాతం ఫలితాలు వచ్చాయి. ఎంపీసీ సెకండియర్‌లో అత్యధికంగా 812, బైపీసీలో 794 మార్కులను విద్యార్థులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ 29 శాతం, బైపీసీలో 7 శాతం ఫలితాలు వచ్చాయి. కాగా ఇస్లాంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 35 శాతం, ప్రథమ సంవత్సరంలో 22.5 శాతం ఫలితాలు వచ్చాయి.

క్రైం... crime news

చినగంట్యాడకు చెందిన వ్యక్తిపై పీడీ యాక్ట్


గాజువాక, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సంఘ విద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్న గాజువాకలోని చినగంట్యాడ ప్రాంతానికి చెందిన మేడూరి వినయ్‌కుమార్ (30)పై పీడీ (ప్రివెంటివ్ డిటెన్షన్) యాక్ట్ విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నిందితుడు చట్ట విరుద్ధ పనులకు పాల్పడుతూ మరింత మొండిగా మారడంతో అతడి నేర చరిత్రను పరిశీలించిన సీపీ శంఖబ్రత బాగ్చీ పీడీ వినయ్ కుమార్‌పై యాక్ట్ విధించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయడంతో అనుమతి అనుమతి ఇచ్చింది. కాగా వినయ్‌కుమార్‌పై గాజువాక పోలీస్ స్టేషన్‌లో నాలుగు క్రిమినల్ కేసులు ఉన్నాయి. నిందితుడి ప్రవర్తనలో మార్పు తెచ్చేందుకు పోలీసులు ఎంత ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోగా సమాజానికి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తిస్తుండడంతో పలు సెక్షన్ల కింద గతంలో పోలీసులు కేసులు నమోదు చేశారు.

కట్నం వేధింపులకు వివాహిత ఆత్మహత్య

ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): వరకట్న వేధింపులకు ఓ వివాహిత బలైంది. కట్నం వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన తర్వాత పలుసార్లు కౌన్సెలింగ్ నిర్వహించినా అత్తింటి వారిలో మార్పు రాకపోవడంతో ఆమె ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇందుకు సంబంధించి ఎంవీపీ సీఐ మురళి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా మబగాం గ్రామం ధర్మానవీధికి చెందిన ధర్మాన భాస్కరరావు తన మూడో కుమార్తె కల్పన కుమారి(28)ని నగరంలోని మద్దిలపాలెంలో గల చైతన్యనగర్ నారాయణ రెసిడెన్సీలో ఉంటున్న సిమ్మా రాంబాబుతో 2022 ఫిబ్రవరిలో వివాహం జరిపించారు. వివాహం సమయంలో కట్నం కింద రూ.ఏడు లక్షలు ఇచ్చారు. అయితే.. తర్వాత కూడా అత్తమామలు సిమ్మా భాస్కరరావు, సిమ్మా వరలక్ష్మి కుటుంబ సభ్యులు అదనపు కట్నం కోసం వేధిస్తుండడంతో పలుసార్లు పెద్దల సమక్షంలో కౌన్సెలింగ్ చేశారు. అయినా వారిలో మార్పు రాకపోవడంతో ఈ ఏడాది ఫిబ్రవరిలో శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల కౌన్సెలింగ్‌లో తాము బాగా ఉంటామని మామ సిమ్మా భాస్కరరావు హామీ ఇవ్వడంతో కుమార్తెను తిరిగి విశాఖ పంపించారు. అంతా సర్దుకుంటుందని కుమార్తె జీవితం గాడిన పడుతుందని భాస్కరరావు దంపతులు ఆనందపడ్డారు. అంతలోనే మీ కుమార్తె ఉరి వేసుకుని చనిపోయిందంటూ అల్లుడు శుక్రవారం రాత్రి ఫోన్ చేసి సమాచారం అందించడంతో వారు విశాఖ చేరుకున్నారు. అత్తింటి వేధింపుల వల్లే తమ కుమార్తె చనిపోయిందంటూ భాస్కరరావు దంపతులు విలపిస్తూ ఆరోపించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ మురళి తెలిపారు.

ఆటోవాలాపై హత్యాయత్నం

అపస్మారక స్థితిలో కేజీహెచ్‌లో చికిత్స


ఆవాల నరసింగరావు (ఫైల్ ఫొటో)

సీతంపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): అక్కయ్యపాలెం అబిడ్‌నగర్‌కి చెందిన ఒకరిని గుర్తు తెలియని వ్యక్తులు బండరాయితో మోది హత్య చేయడానికి ప్రయత్నించారు. ఈ ఘటన శుక్రవారం రాత్రి జరిగి ఉంటుందని పలువురు అనుమానిస్తున్నారు. నాలుగో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అబిడ్‌నగర్‌కి చెందిన ఆవాల నరసింగరావు (40) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఏం జరిగిందో గాని.. శనివారం ఉదయం అక్కయ్యపాలెం ప్రాంతంలో ఓ వ్యక్తి రక్తపు మడుగులో పడి ఉండి మూలుగుతున్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. సంఘటన స్థలానికి సీఐ సత్యనారాయణ తన సిబ్బందితో కలిసి వెళ్లి దర్యాప్తు చేపట్టారు. గాయపడిన వ్యక్తి పక్కన బండరాయి ఉండటం, ఆ రాయికి రక్తం, వెంట్రుకలు అంటుకొని ఉండటంతో రాయితో మోది ఉంటారని భావిస్తున్నారు. గాయపడిన నరసింగరావును చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కి తరలించారు. అతడు అపస్మారక స్థితిలో ఉండటంతో ఎవరు, ఎందుకు కొట్టారో తెలియలేదు. సీఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

వేతనాల కోసం కోరమాండల్ సూపర్‌వైజర్ల ఆందోళన

మల్కాపురం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కోరమాండల్ అంతర్జాతీయ ఎరువుల కర్మాగారంలో కౌంటింగ్ సూపర్‌వైజర్లు (ట్రాలీ క్లర్కులు)గా విధులు నిర్వహిస్తున్నవారు శనివారం సంస్థ మెయిన్ గేటు వద్ద ఆందోళనకు దిగారు. ప్రతి రెండేళ్లకోసారి వేతన సవరణ చేస్తుంటారు. మార్చి 31న వేతన ఒప్పందం జరగకపోవడంతో సంబంధిత కాంట్రాక్టర్‌ను ప్రశ్నించారు. ఆయన ఎవరికీ చెప్ప కుండా కాకినాడ ప్రాంతం నుంచి కొంతమంది సూపర్‌వైజర్‌లను తీసుకొచ్చి శుక్రవారం రాత్రి నుంచి పనిచేయిస్తున్నారు. పాత సూపర్‌వైజర్‌లకు ఈ సమాచారం అందడంతో కోరమాండల్ మెయిన్ గేటు వద్దకు చేరుకుని కాంట్రాక్టర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సూపర్‌వైజర్లుగా పనిచేస్తున్న 34 మందికి 25 శాతం వేతన సవరణ జరగాలి. దీని ప్రకారం ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించాలి. ప్రస్తుతం ఉదయం టిఫిన్ నిమిత్తం ఇస్తున్న రూ.30లను రూ.50లకు పెంచాలని డిమాండ్ చేశారు.

పదేళ్లుగా ఆ కాంట్రాక్టర్‌కే లోడింగ్ పనులు

హైదరాబాద్‌కు చెందిన అవంతి వేర్ హౌసింగ్ సర్వీస్ సంస్థనే బ్యాగింగ్ లోడింగ్ పనులు చేయించడంపై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకే కాంట్రాక్టర్‌కు ఇంతకాలం పని అప్పగించడమేమిటని పలువురు ప్రశ్నించడంతో ఇదే కాంట్రాక్టర్ అవంతికి బదులు ఆవేజ్ వేర్ హౌసింగ్ సర్వీస్ సంస్థ అని పేరుమార్చి పనులు చేయించడం మొదలుపెట్టారు. దీని వెనక పలువురి అధికారుల హస్తం ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందువల్ల సంస్థ ఉన్నతాధికారులు విచారణ జరపాలని పలువురు కోరుతున్నారు.

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంటులో తొలగించిన కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని ఇంటక్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు కె.వంశీకృష్ణ డిమాండ్ చేశారు. ప్లాంటులో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల తొలగింపు ప్రక్రియను యాజమాన్యం కొనసాగిస్తుందని, దీనిని ఆపాలన్నారు. ఎన్నో ఏళ్లగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులను తొలగించడం భావ్యం కాదని, దీంతో కార్మిక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉక్కు యాజమాన్య వైఖరిని నిరసిస్తూ ఈ నెల 16 నుంచి తలపెట్టిన కార్మికుల నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు అప్పారావు, రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చందనోత్సవానికి 51 ప్రత్యేక బస్సులు: ఆర్టీసీ ఆర్ఎం

ద్వారకాబస్‌స్టేషన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సింహాచల వరాహలక్ష్మీనృసింహస్వామి చందనోత్సవానికి 51 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ప్రణాళికను రూపొందించామని ఆర్టీసీ విశాఖ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు పేర్కొన్నారు. ఇందుకోసం బాగా ఫిట్‌గా ఉన్న బస్సులను ఎంపిక చేయాలని సింహాచలం డిపో అధికారులు, మెకానికల్ ఇంజనీర్లకు ఆయన ఆదేశించారు. శనివారం ఆయన సింహాచలం డిపోను, గ్యారేజీని సందర్శించారు. అనంతరం డిపో ఆవరణలో అధికారులు, సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. ఈ నెల 30న జరగనున్న చందనోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారు కాబట్టి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సింహాచలానికి షెడ్యూల్ సర్వీసులతో పాటు 51 ప్రత్యేక బస్సులను నడుపుతామన్నారు. గోశాల నుంచి సింహాచలం కొండపైకి 35, అడవివరం నుంచి సింహాచలం కొండపైకి 12 బస్సులు, కొండ దిగువ నుంచి సింహాచలం కొండపైకి నాలుగు షటిల్ సర్వీసులను ఆపరేట్ చేయనున్నట్టు పేర్కొన్నారు. షటిల్ సర్వీసుల్లో భక్తులు ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ రాజశేఖర్, ఏఈ నాయుడు, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్ ఎంఎస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవలందించడమే సీఎం చంద్రబాబు లక్ష్యం

గాజువాక, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): క్షేత్ర స్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలందించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. ఇక్కడి పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుటుంబ సాధికార సభ్యుల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అతి త్వరలోనే పార్టీ సంస్థాగత ఎన్నికలు జరుగుతాయన్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ ఆనందంగా ఉండాలని, ప్రజలకు ప్రశాంత వాతావరణాన్ని కల్పించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. సమావేశంలో నాయకులు బలగ బాలునాయుడు, విల్లా రామ్మోహన్ కుమార్, బెల్లంకొండ రాజన్‌రాజు, నమ్మి అప్పారావు, గోమాడ వాసు, రాజు, తదితరులు పాల్గొన్నారు.


మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది

ఆటోనగర్ ఎఫ్-బ్లాక్ కంపెనీలో అగ్ని ప్రమాదం

సుమారు రూ.8 లక్షల ఆస్తి నష్టం

కూర్మన్నపాలెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఆటోనగర్ ఎఫ్-బ్లాక్‌లోని శ్రీరామ ఇంజనీరింగ్ బోర్‌వెల్ వర్క్స్ కంపెనీలో శనివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పరిశ్రమలోని యంత్రాలు దగ్ధమయ్యాయి. మధ్యాహ్నం సిబ్బంది విధులు భోజనాలకు వెళ్లిన సమయంలో ఒక్కసారిగా పరిశ్రమ నుంచి మంటలు వ్యాపించాయి. దీంతో సిబ్బంది అపెరల్ పార్కు అగ్నిమాపక స్టేషన్‌కు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.8 లక్షల ఆస్తి నష్టం వాటిల్లి ఉంటుందని ఏడీఎఫ్‌వో ఎన్.గోపీకృష్ణ తెలిపారు.

అన్నదానానికి రూ.లక్ష విరాళం


విరాళాన్ని అందజేస్తున్న సోమేశ్వరరావు దంపతులు

అక్కిరెడ్డిపాలెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): షీలానగర్ ఎన్‌టీబీఎల్ ప్రాంగణంలోని తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో ప్రతి శనివారం నిర్వహించే అన్న సమారాధనకు షీలానగర్‌కు చెందిన బొత్స సోమేశ్వరరావు దంపతులు లక్షా నూట పదహారు రూపాయలను విరాళంగా అందజేశారు. శనివారం జరిగిన శ్రీవారి పల్లకీ సేవ అనంతరం దివ్యక్షేత్రం పాలకమండలి చైర్మన్ గుత్తికొండ బాలాజీ వీరభద్రరావుకు ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో అందించారు.

'బెంజాల్ ప్లాంటులో ఉక్కు ఉత్పత్తిని కొనసాగించాలి'

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఉక్కు కర్మాగారం కోక్ ఓవెన్ విభాగంలో గల బెంజాల్ ప్లాంటులో పూర్తి స్థాయి ఉత్పత్తిని కొనసాగించాలని కోరుతూ డైరెక్టర్ (ఆపరేషన్స్)కు సీఐటీయూ నాయకులు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. ప్లాంట్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు బెంజాల్ ప్లాంటులో ఉత్పత్తి జరుగుతుందని, అయితే ఇప్పుడు ఈ విభాగంలో ఉత్పత్తిని నిలిపివేసేందుకు యాజమాన్యం తీసుకుంటున్న చర్యలను విరమించుకోవాలన్నారు. బెంజాల్ ప్లాంటును ఉక్కు యాజమాన్యం నుంచి కొనుగోలు చేసేందుకు అనేక మంది ట్రేడర్స్ ఎదురుచూస్తున్నారని, ఫార్మా పరిశ్రమల్లో కీలకంగా మారిన బెంజాల్ ఉత్పత్తిని కొనసాగించాలని కోరారు. డైరెక్టరుకు వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు జె.అయోధ్యరామ్, వైటీ దాసు, యు.రామస్వామి, రాజు, తదితరులు ఉన్నారు.

సినిమా గైడ్

- **గుడ్, బ్యాడ్, అగ్లీ :** శ్రీవెంకటేశ్వర, సంగం, నరసింహ (గోపాలపట్నం), ఊర్వశి (కంచరపాలెం), మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం) అరుణ (పెదగంట్యాడ)
- **జాక్ :** జగదాంబ, శ్రీకన్య, కామేశ్వరి, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం),
- **రాబిన్‌హుడ్ :** శ్రీ లీలామహల్, గోకుల్,
- **మ్యాడ్ :** జగదాంబ, శరత్, కన్య (గాజువాక),
- **పెళ్ళికాని ప్రసాద్ :** శ్రీ వెంకటేశ్వర-2, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం), తాతా (తగరపువలస)
- **కోర్ట్ :** జగదాంబ, మినీ మోహిని (గాజువాక), సప్తగిరి (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 20, టమాటా 17, వంకాయలు (తెలుపు) 18, వంకాయలు (నలుపు) 18, బెండకాయలు 30, పచ్చిమిర్చి 30, కాకరకాయలు 34, బీరకాయలు 42, ఆనపకాయ 12, కాలీఫ్లవర్ 18, క్యాబేజి 12, క్యారెట్ 28 దొండకాయలు 22, బంగాళ దుంపలు 17, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 34, అల్లం (పాతది)48, బరబాటి 26, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 125, బద్దచిక్కుడు 62, దోస కాయలు 26, వెల్లుల్లి (పెద్దవి) 100, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 52, కీరదోస 24, కాప్సికమ్ 46, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 28 చిలగడదుంపలు 36, కంద 64, దేముడు చిక్కుడు 64, గోరు చిక్కుడు 38, కూర పెండలం 26, బ్రకోలి 45 , నూల్‌కోల్ 32, పనసపొట్టు 200, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 45, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 3, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 50, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 18, మామిడి అల్లం 48, బొప్పాయి 42, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	415
విజయనగరం	419
శ్రీకాకుళం	419

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	110
లైవ్ ధర	130
విత్ స్కిన్	230
స్కిన్‌లెస్	240

ప్రజాదర్బార్‌ను వినియోగించుకోవాలి: ఎమ్మెల్యే పంచకర్ల

పెందుర్తి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రజాదర్బార్‌లో అందిన అర్జీల్లో సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు పేర్కొన్నారు. సుజాతనగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలపై 75 వినతులను స్వీకరించారు. ఎమ్మెల్యే పంచకర్ల మాట్లాడుతూ వినతులిచ్చిన వారు తమ ఆధార్, మొబైల్ నెంబర్లను దరఖాస్తులో పేర్కొనాలన్నారు. వినతులను కంప్యూటరీకరించి సీఎం డాష్ బోర్డుకు పంపుతామన్నారు. అర్జీదారులకు సీఎం కార్యాలయం నుంచే కాల్ చేసి సమస్య పరిష్కరిస్తారన్నారు. జనసేన నేతలు అయితి సింహాచలం, పిళ్లా జగన్మోహనపాత్రుడు, గొర్లె అప్పారావు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ

పెదగంట్యాడ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): టీడీపీ సభ్యత్వ నమోదు కార్డులను శనివారం సీతానగరం ఎస్సీ కాలనీలో పార్టీ మండల కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దాడ సోమునాయుడు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పి.అప్పలస్వామి, యు.అప్పలరాజు, టీకేటి అప్పారావు, జి.పోలయ్య, పి.రామలింగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పెంటమాంబ ఊరేగింపునకు ఆహ్వానం

పెదగంట్యాడ, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): నెల్లిముక్కు నిర్వాసిత కాలనీల్లో ఈ నెల 14వ తేదీ సాయంత్రం జరగనున్న ఊరేగింపునకు సిద్ధం కావాలని 14 గ్రామాల పెద్దలు శనివారం శ్రీపెంటమాంబ అమ్మవారిని ఆహ్వానించారు. దల్లివానిపాలెంలోని అమ్మవారిని సుందరంగా అలంకరించి మేళతాళాలు, సాంస్కృతిక ప్రదర్శనల నడుమ ఊరేగింపునకు తీసుకురావాలని అమ్మవారి ఆలయ పూజార్లను కోరారు. కార్యక్రమంలో 14 గ్రామాల పెద్దలు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు జి.మహేశ్వరెడ్డి, పులి వెంకటరమణారెడ్డి, అప్పలరెడ్డి, సత్యారావు, శ్రీనివాసరావు, పైడిరాజు, రమణ, కుంచారావు, తదితరులు పాల్గొన్నారు.

లంకా గ్రౌండ్‌లో నేడు హిందూ మహా సభ

గాజువాక, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): హిందూ ధర్మాన్ని పరిరక్షించడంలో భాగంగా ఆదివారం గాజువాక లంకా గ్రౌండ్‌లో హిందూ మహాసభను నిర్వహిస్తున్నట్టు నిర్వాహక కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. సాయంత్రం 4 గంటలకు సభ ప్రారంభమవుతుందని, హిందూ ధర్మానికి సంబంధించి పలువురు వక్తలు ప్రసంగిస్తారన్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మహా సభను విజయవంతం చేయాలని కమిటీ విజ్ఞప్తి చేసింది.

జనరల్ పబ్లిక్ నోటీసు

పశ్చిమగోదావరి జిల్లా వాస్తవ్యులు శ్రీ ముళ్ళపూడి దత్తాత్రేయ వరప్రసాద్ గారి కుమారుడైన ముళ్ళపూడి రత్నాకర రావు గారి తరుపున యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా,

నాక్లయింటైన ముళ్ళపూడి రత్నాకర రావు గారు ఈ దిగువ షెడ్యూలులో వివరించిన ఆస్తికి సంపూర్ణ హక్కుదారులైవున్నారు. సదరు ఆస్తిపై శ్రీ బొమ్మారెడ్డి రామచంద్ర రెడ్డి గారు వారి జి.పి.ఏ. ఏజెంటైన రెడ్డి రామకృష్ణ గారి ద్వారా గాజువాక సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఓ.యస్. 228/2016 గల దావాను అన్నీ అబద్ధపు అంశములతో మరియు తప్పు హద్దులతో వేసినారు. కోర్టు వారు పూర్తి విచారణ జరిపి సదరు దావాను కొట్టి వేసినారు. సదరు బొమ్మారెడ్డి రామచంద్ర రెడ్డి గారు ఏ.యస్. 27/2022ను గాజువాక 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో వేసినారు. సదరు అప్పీల్ పెండింగ్‌లో ఉండగా షెడ్యూలు ఆస్తిని వారు ప్రజలను మోసంచేసే ఉద్దేశ్యంతో అమ్మజూపుతున్నారని తెలియవచ్చినది. సదరు ఆస్తిని అమ్మే హక్కు వారికిలేదు. సదరు ఆస్తి నా క్లయింటైన ముళ్ళపూడి రత్నాకర రావు గారిది. కావున సదరు ఆస్తిపై ఎవరైనా ఎటువంటి లావాదేవీలు జరిపినా అవన్నియు చెల్లవనియు, నా క్లయింటును బంధింపజాలవనియు, కొనేవారు మోసపోవుదురనియు ఇందు మూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు ఆస్తి వివరము

విశాఖపట్నం జిల్లా, గాజువాక మండలం, వడ్లపూడి గ్రామం, సర్వే నెం.60 పార్ట్ మరియు 61 పార్టులలో చేరిన వుడా లేఅవుట్ ఎల్.పి. నెం.23/ 1996 మరియు శ్రీ తిరుమల నగర్ లేఅవుట్ లోని రోడ్డు నెం. 9లో చేరిన ప్లాట్ నెం. 292, 293 & 294లో గల మొత్తం 888 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలము నాలుగు వైపులా ప్రహరీ గోడ మరియు గేటుతో కూడిన మరియు ఏ.సి.షీట్స్ షెడ్ సహితమైన మొత్తం ఆస్తికి హద్దులు: **తూర్పు:** 33 అ॥ల రోడ్డు, **దక్షిణం:** 33 అ॥ల రోడ్డు మరియు ప్లాట్ నెం. 291, **పడమర:** ప్లాట్ నెం.295 & ప్లాట్ నెం.291, **ఉత్తరం:** 33 అ॥ల రోడ్డు అవల ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఏరియా వారి స్థలం.

Smt. K. PRABHAVATHI, Advocate
G-6, A-Block, Ramalakshmi Estates, Peda Waltair
Visakhapatnam. **Cell: 94404 35309**

AJC CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, **ARISETTY VIJAYA LAKSHMI** (Old Name), W/o. Arisetti Gopalakrishna, resident of 1-92, Opp. MIG-1/6, Ratnagiri HB Col, Visakhapatnam. Change my name from **ARISETTY VIJAYA LAKSHMI** (Old Name) to **ARISETTI JAYA LAKSHMI** (New Name). Henceforth I am being called as **ARISETTI JAYA LAKSHMI** (New Name) for all purposes.
AJV_231574

CHANGE OF NAME

I, **SARAKAPU RAVI SHANKER** (Old Name), resident of H.No.201/2, Maredipudi Colony, Anakapalli Village, Anakapalli Mandal, Anakapalli Dist - 531001. Change my name from **SARAKAPU RAVI SHANKER** (Old Name) to **SARAKAPU RAVI SANKAR** (New Name). Henceforth I am being called as **SARAKAPU RAVI SANKAR** (New Name) for all purposes.

FLAT FOR SALE

★ **Ready to Occupy** 3 BHK 1495 Sft. Gayathri College back gate. 1050 Sft, 1150 Sft., 1450 Sft. 1st Bus Stop P.M. Palem. Ph: 9440129192, 99087 18999.
AJV_231173

★ **Sai Lakshmi Nivasam:** Madurawada Revallapalem 3BHK, North Facing 1450sft + 100sft for car parking. 15years old 48 L. No Bargain. Cont: **90300 31739**.
AJV_231116

★ **G+3 Building,** 7000 sft. 3 BHK (1) 2 BHK (5) E/F, Lift, Car Parking at Prasanthi Nagar, Near Sivalayam, PENDURTHI, VSP. Ph: 99492 27994
AJV_231187

★ **2 BHK N/F** 1075 sft. U/D 50 sq.yds. Second Floor, Kirlampudi Layout, Near House of Dosas, Behind Canara Bank. Cont.: 7680945209
AJV_231577

LAND FOR SALE

★ అనకాపల్లి, మారేడుపూడి, లక్ష్మీనరసింహ లేఅవుట్ ప్రక్కన ఎ.2-70 సెంట్లు కలెక్టరు బంగ్లా దగ్గర. సంప్ర॥ 9346292339, 9949948958
AJV_231189

TO-LET COMMERCIAL

★ Commercial Space 1350+ sq.ft. carpet. Lease / Rent. Rushikonda. Near GITAM. Cont.: 7207679228
AJV_231190

JOBS

★ **A Well Estd. Org.** Wanted the below Positions for VSP Branch. 1) Chief Managers: M/F, Qlf: Rtd. Managers and above Cadres State & Central. 2) Business Devopment Managers : M/F, Age: 30 yrs. and above. Minimum 1 Year Exp. in Banking, Non-Banking, Chit Fund Companies and Any Insurance Sectors, 3) Part Time Jobs and Work from Home Jobs are available. Salary Negotiable. Interviews at Office Premises on Today & Tomorrow. Cont.: S.Visweswara Rao - **9985461280**, Saroja - **8143216984**
AJV_231175

WANTED

★ **WANTED STAFF & TEACHERS** (Pendurthi) * P.R.O's - SALARY 20,000. * Primary and Higher Teachers for School in Pendurthi. Cont.: 9111772777
AJV_231186

COMMERCIAL SPACE FOR SALE/ LEASE
5,400 Sft COMMERCIAL Single floor at PEDAWALTAIR, Near Visakha Eye hospital, 100 ft Road.
✆ 9177312349

PLOTS FOR SALE

★ లంకెలపాలెం దగ్గరలో మారేడుపూడి L.P.No. 69/2014 డెవలప్ లేఅవుట్ లక్ష్మీనరసింహనగర్‌లో 266, 220, 166, 90 చ॥గ॥ ప్లాట్లు కలవు. లోను సదుపాయం కలదు. సంప్ర॥ 9346292339, 9949948958
AJV_231172

★ సుమారు 2500 ఎకరాల లేఅవుట్లలో VUDA అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. 200 చ.గ.లు నుండి 1000 గజాల వరకు, గజం ధర కేవలం 6500/- మత్రమే. కొత్తవలసకు అతి సమీపంలో. ఈ ఆఫర్ ఈ నెల 30 వరకు మాత్రమే. సంప్ర॥ **9391471241**.
AJV_231184

SITE FOR SALE
Prime Farm House Site for Sale 25 Cents with Boundary Wall and Borewell, Atchuthapuram, Anakapalli
8121624309

SITE FOR SALE
Site for Sale: **0.77 Acre** site abutting road North East face at **Bheemannadorapalem** (near Pendurthi) with Mango garden, 1RK house, open well, panchayat tap, electricity connection etc.
CH V RAMAMURTY
9441482390, 9619981390

HOUSE FOR SALE

» Vijayanagaram, JNTU Jn. towards RK Township near Orissa Daba, E/F, 222 Sq yards (33.3 x 60) 3 Bed room Individual house for sale. full residential area. Vastu & Bank loan available: **97031 16256**
AJB- 64

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

For Advertisement Contact :
9963231176, 9966165093

మెరిసిన ఇంటర్ విద్యార్థులు

ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో విద్యార్థులు మెరుపులు కురిపించారు. శనివారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు 'ఆంధ్రజ్యోతి' వద్ద తమ మనోగతాన్ని వెల్లడించారు.

▶ వైద్యురాలినవుతా..



పేరు: తాటిపూడి లిఖితశ్రీ
గ్రూపు: బైపీసీ మొదటి సంవత్సరం
మార్కులు: 433
ఊరు: చినముషిడివాడ (శాంతినగర్)
లక్ష్యం: డాక్టర్ కావడమే..
కుటుంబ నేపథ్యం: తండ్రి తాటిపూడి సత్య నారాయణ సామాజిక సేవకుడు, తల్లి రామలక్ష్మి గృహిణి.

▶ ఐఐటీ సాధిస్తా



పేరు: ఎం.సంజన
గ్రూపు: ఎంపీసీ మొదటి సంవత్సరం
మార్కులు: 462/470
ఊరు: సీతమ్మధార పీ అండ్ టీ కాలనీ
లక్ష్యం: ఐఐటీ
తండ్రి: పార్థసారథి ప్రైవేట్ కళాశాలలో ఫ్యాకల్టీగా చేసి మానేశారు. **తల్లి:** దీప్తి, గృహిణి

▶ ఐఐటీ చేయాలనుకుంటున్నా..



పేరు: ఈటి వీవీ కిషాంక్ సాయి
గ్రూపు: ఎంపీసీ ఫస్టియర్
మార్కులు: 464/470
ఊరు: మింది
లక్ష్యం: ఐఐటీ చేస్తా..
కుటుంబ నేపథ్యం: తండ్రి ఈటి శ్రీహరి ప్రైవేటు ఉద్యోగి, తల్లి పుష్పలత గృహిణి.

▶ ఇంజనీరింగ్‌లో రాణిస్తా...



పేరు : జె. లోకేశ్‌బాబు
గ్రూపు : ఎంపీసీ (రవీంద్ర భారతి కళాశాల)
మార్కులు : 986/1000
ఊరు : మందనపురం, బుర్జి మండలం, శ్రీకాకుళం జిల్లా
లక్ష్యం : ఇంజనీరింగ్
కుటుంబ నేపథ్యం: తండ్రి జె.శ్రీనివాసరావు ప్రభుత్వ ఉపాధ్యాయుడు, తల్లి గౌరీశ్వరి గృహిణి.

▶ ఐఐటీ సాధనకు కృషి



పేరు: దొడ్డి అమృత లక్ష్మీగౌరి
గ్రూపు: ఎంపీసీ సెకండియర్ (శ్రీచైతన్య కాలేజీ)
మార్కులు: 985/1000
ఊరు: బుచ్చిరాజుపాలెం
లక్ష్యం: ఐఐటీ పూర్తి చేశాక ఇంజనీర్ అవుతా.
కుటుంబ నేపథ్యం: తండ్రి దొడ్డి సతీశ్ జీవీఎంసీ వాటర్ వర్క్స్ విభాగంలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి. తల్లి లక్ష్మి గృహిణి.

▶ ఎంబీబీఎస్ సాధిస్తా..



పేరు : కె. ధనలక్ష్మి
గ్రూపు : బైపీసీ
మార్కులు : 988 (బాసర కళాశాల)
ఊరు : తగరపువలస
లక్ష్మం : ఎంబీబీఎస్
కుటుంబ నేపథ్యం : తల్లిదండ్రులు ఇద్దరూ రైతులు

▶ సివిల్ ఇంజనీర్ అవుతా...



పేరు : ఎం. అలేఖ్య
గ్రూపు : ఎంపీసీ
మార్కులు : 987 (బాసర కళాశాల)
ఊరు : తగరపువలస
లక్ష్మం : సివిల్ ఇంజనీర్
కుటుంబ నేపథ్యం : గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు. మధ్య తరగతి కుటుంబీకులు

▶ బ్యాంక్ ఆఫీసర్ అవ్వాలని ఉంది



పేరు : మైలపల్లి త్రిలోచన
గ్రూపు : ఎంపీసీ (ప్రభుత్వ జూనియర్ కళాశాల)
మార్కులు : 981/1000
ఊరు : భీమిలి మండలం అన్నవరం పంచాయతీ ఎర్రయ్యపాలెం
లక్ష్యం : ఎంసెట్ రాసి, ఇంజనీరింగ్ చేసి బ్యాంకింగ్ రంగంలోకి వెళతా
కుటుంబ నేపథ్యం : తండ్రి మైలపల్లి లక్ష్మణ ఫిషింగ్ చేస్తారు, తల్లి ఎల్లమ్మ గృహిణి,

▶ నర్సింగ్‌లో రాణిస్తా..



పేరు : ఎరుపిల్లి అనిత
గ్రూపు: బైపీసీ (ప్రభుత్వ జూనియర్ కళాశాల)
మార్కులు : 976/1000
ఊరు : భీమిలి, ఎగువపేట
లక్ష్యం : నర్సింగ్
కుటుంబ నేపథ్యం : తండ్రి జగన్ గీతం కాలేజీ క్యాంటీన్‌లో వర్క్ చేస్తారు. తల్లి దేవి గృహిణి

▶ డాక్టర్ చదవాలనుకుంటున్నా..



పేరు : సిరపరపు ప్రణతి
గ్రూపు : బైపీసీ
మార్కులు : 434/440 (గొల్లలపాలెం కేజీబీవీ)
ఊరు : ఎస్. కోట సమీపంలో ధర్మవరం
లక్ష్యం: డాక్టర్ చదవాలని ఉంది
కుటుంబ నేపథ్యం : తండ్రి లేరు, తల్లి మోహినీకుమారి, అంగన్‌వాడీ కార్యకర్త

▶ సివిల్స్‌కు ప్రిపేరవుతా..



పేరు : సంబంగి మనస్విని
గ్రూపు : ఎంపీసీ సెకండియర్ (శ్రీచైతన్య కళాశాల)
మార్కులు: 991/1000
ఊరు: పెదగంట్యాడ
లక్ష్యం: ఐఐటీ పూర్తి చేశాక సివిల్స్‌కు ప్రిపేర్ అవుతా.
కుటుంబ నేపథ్యం: తండ్రి మురళీకృష్ణ ప్రైవేటు కళాశాల డీన్, తల్లి అనురాధ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు.

▶ ఐఐటీ సాధనే ధ్యేయం



పేరు: బోగి శ్రీకర్
గ్రూపు: ఎంపీసీ (శ్రీచైతన్య కళాశాల)
మార్కులు: 466/470
ఊరు: గాజువాక
లక్ష్యం: ఐఐటీ చేయాలనుకుంటున్నా..
కుటుంబ నేపథ్యం: తండ్రి కిరణ్‌కుమార్ ఓ ప్రైవేటు సంస్థ బ్రాంచి మేనేజర్, తల్లి స్వప్న గృహిణి.

▶ వైద్య వృత్తిలో రాణిస్తా...



పేరు: బిర్లంగి ఎంవీజే కీర్తన
గ్రూపు: బైపీసీ ఫస్టియర్ (శ్రీచైతన్య కళాశాల)
మార్కులు: 435/440
ఊరు: కూర్మన్నపాలెం
లక్ష్యం: ప్రముఖ వైద్యురాలుగా స్థిరపడాలన్నదే కోరిక
కుటుంబ నేపథ్యం: తండ్రి సుధాకర్ ప్రవేటు ఉద్యోగి, తల్లి కృష్ణవేణి ప్రభుత్వ ఉపాధ్యాయురాలు.

▶ ఐఐటీకి చేయాలనుకుంటున్నా..



పేరు: ఆకెళ్ల మేఘన శర్మ
గ్రూపు: ఎంపీసీ (శ్రీచైతన్య కళాశాల)
మార్కులు: 991/1000
ఊరు: అనకాపల్లి
లక్ష్యం: ఐఐటీ చేయాలన్నదే లక్ష్యం
కుటుంబ నేపథ్యం: తండ్రి శశికుమార్ రైల్వే ఉద్యోగి, తల్లి సుజాత ప్రైవేటు స్కూల్ టీచర్.

▶ ఎంసెట్‌లో మంచి ర్యాంకు సాధించాలి



పేరు: డి.తేజేశ్వరి
గ్రూపు: ఎంపీసీ
మార్కులు: 992/1000
ఊరు: కూర్మన్నపాలెం
లక్ష్యం: ఎంసెట్‌లో మంచి ర్యాంకు వస్తే ఇంజనీరింగ్ చేస్తా.
కుటుంబ నేపథ్యం: తండ్రి త్రినాథ్ ప్రైవేటు ఉద్యోగి, తల్లి మీనా గృహిణి.

▶ ఐఐటీపై దృష్టి సారిస్తా..



పేరు: కురందాసు శ్రీజ
గ్రూపు: ఎంపీసీ
మార్కులు: 992/1000
ఊరు: నక్కపల్లి మండలం జాకనీపేట
లక్ష్యం: ఐఐటీ సాధించడంపై దృష్టి కేంద్రీకరిస్తా
కుటుంబ నేపథ్యం: తండ్రి మోహన్ ట్రాలీ డ్రైవర్, తల్లి గృహిణి.

▶ వైద్య వృత్తిలో స్థిరపడాలి



పేరు: కామదాని మేఘన
గ్రూపు: బైసీసీ
మార్కులు: 435/440
ఊరు: పెందుర్తి
లక్ష్యం: నీట్‌లో మంచి ర్యాంకు సాధించి వైద్యురాలిగా స్థిరపడాలనుకుంటున్నా.
కుటుంబ నేపథ్యం: తండ్రి రాజు (లేటు), తల్లి అలివేణి ప్రైవేటు స్కూల్ టీచర్.

ఇంటర్ ఫలితాల్లో 'శ్రీచైతన్య' హవా



ఉత్తమ మార్కులుసాధించిన విద్యార్థులతో శ్రీచైతన్య విద్యాసంస్థల డీన్స్

మద్దిలపాలెం, ఏప్రిల్ 25 : ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు తమ హవా కొనసాగించారు. శనివారం విడుదలైన ఫలితాల్లో మార్కుల పంట పండించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో బి.శ్రీకర్ 466, బి.భువన కృతి 466, 42 మంది విద్యార్థులు 465 మార్కులకు పైగా, 460కి పైగా 562 మంది, 450కి పైగా 1552 మంది, 400కి పైగా మార్కులను 5331 మంది విద్యార్థులు సాధించారు. బైపీసీలో కె.మేఘన, కె.మధురిమ, సాయి సుకీర్తి, ఎం.ముస్కాన్, కీర్తన, పి.యామిని, ఎస్.దీపిక 435 మార్కులు సాధించారు. 119 మంది విద్యార్థులు 430 మార్కులకు పైగా, 425కి పైగా 230 మంది, 420కి పైగా 332మంది, 410కి పైగా 531 మంది, 400 పైగా మార్కులు 701 మంది విద్యార్థులు సాధించారు. ఎంఈసీలో ఆర్.అకిల్ 487 మార్కులు, 1450 మంది విద్యార్థులు 480కి పైగా మార్కులు తెచ్చుకున్నారు.

ద్వితీయ సంవత్సరంలో..

ద్వితీయ సంవత్సరం ఫలితాల్లోనే శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు సత్తా చాటారు. ఎంపీసీలో కె.శ్రీజ 992, ఎ.మేఘనశర్మ, ఎస్.మనస్విని 991 మార్కులు సాధించారు. 103 మంది విద్యార్థులు 985 మార్కులకు పైగా, 289 మంది 980 మార్కులకు పైగా, 775 మంది 970కి పైగా, 1868 మంది 950 పైనా, 5460 మంది 900 పైగా మార్కులు సొంతంచేసుకున్నారు. బైపీసీలో కె.జ్వలిత 990 మార్కులు సాధించింది. 72 మంది విద్యార్థులు 980 మార్కులకుపైగా సాధించారు. 129 మంది 975 పైగా, 187 మంది 970 పైగా, 322 మంది 960పైగా, 434 మంది 950 పైగా, 874 మంది 900 మార్కులకుపైగా తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శ్రీచైతన్య విద్యాసంస్థల ఏజీఎం కేవీ రమణ, డీన్లు కె.బంగారుబాబు, ఎస్.రఘుకుమార్ అభినందనలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించడంలో కృషి చేసిన అధ్యాపకేతర సిబ్బందికి కృతజ్ఞతలు చెప్పారు.

నారాయణ విద్యార్థుల విజయకేతనం



మారిసార్ల భార్గవి (435/440) ఉమా సత్యఈశ్వరి (988/ 1000) కొర్ని వైష్ణవి (985/ 1000) సతివాడ జాహ్నవి (983/ 1000)



ఎం.రష్మిక (981/ 1000)

సిరిపురం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియట్ ఫలితాల్లో నారాయణ విద్యార్థులు విజయకేతనం ఎగురవేసినట్టు నారాయణ విద్యా సంస్థలు ఉత్తరాంధ్ర పర్యవేక్షణాధికారి డి.హనుమంతురావు తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో నారాయణ సిటీ డే స్కాలర్ బ్రాంచ్‌లో మారిసార్ల భార్గవి బైపీసీలో 435/440 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభను చాటారన్నారు. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో బైపీసీ గ్రూప్‌లో కాళ్ల ఉమా సత్యఈశ్వరి 988/ 1000 మార్కులు, 1000 మార్కులకు కొర్ని వైష్ణవి 985 మార్కులు, సతివాడ జాహ్నవి 983 మార్కులు, ఎం.రష్మిక 981 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచారన్నారు. విద్యార్థులు మేథస్సును అర్థం చేసుకుని ఎప్పటికప్పుడు వారి సందేహాలను నివృత్తి చేయడం ద్వారా ఈ ఘనత సాధించడం జరిగిందని తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు, ఇందుకు దోహదపడిన ప్రిన్సిపాల్ జి.వెంకట్ అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేశారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీవిశ్వ



ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థులు

విశాఖపట్నం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ పరీక్షల్లో శ్రీవిశ్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. జూనియర్ ఇంటర్‌లో ఎంపీసీలో 470 మార్కులకు గాను ఎల్.తనుష్క, వి.శ్రీలయ, సీహెచ్ శరత్‌కుమార్, బి.జాహ్నవి, జి.కౌశిక్, సీహెచ్ సంయుక్త, జి.మీనాక్షి, ఎ.భవ్యశ్రీలు 465 మార్కులు సాధించారు. అలాగే 43 మంది విద్యార్థులు 464కు పైగా, 146 మంది 460కు పైగా, ,374 మంది 450కు పైగా మార్కులు సాధించారు. అలాగే బైపీసీ ఫస్టియర్‌లో 440 మార్కులకు గాను ఎం.లక్ష్మీప్రసన్న 435 మార్కులు, పీడీ జ్యోతి మాన్విత, ఎస్.పూజా కృష్ణవేణి 434, జి.భార్గవి 433 మార్కులు సాధించారు. 15 మంది విద్యార్థులు 430కు పైగా, 34 మంది 420కు పైగా మార్కులు సాధించారు.

అదేవిధంగా ఎంపీసీ సెకండియర్‌లో 1,000 మార్కులకు గాను బి.రోహిత్, కె.న వ్యశ్రీ 989, పి.మేఘన భానుతేజ, డి.పల్లవిలు 988 మార్కులు సాధించారు. బైపీసీలో 1,000 మార్కులకు గాను ఆర్.రేష్మ 984 మార్కులు సాధించింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విద్యా సంస్థల ఛైర్మన్ కేఎస్‌హెచ్‌ఆర్‌కే ధర్మరాజు, డైరెక్టర్ పి.సూర్యనారాయణ, తదితరులు అభినందించారు.

బాత్‌రూమ్‌లో పాము పిల్లలు

» భీతిల్లిన కుటుంబ సభ్యులు



పాము పిల్లలతో స్నేక్ క్యాచర్ కిరణ్

ఉక్కుటౌన్‌షిప్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్ సెక్టార్-8లో గల ఓ క్వార్టర్స్‌లోని బాత్ రూమ్‌లో పాము పిల్లలు ఆ కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనకు గుర య్యారు. శనివారం తెల్లవారుజామున బాత్ రూమ్‌లో ఒక పాము పిల్ల కనిపించ డంతో నివాసితులు వెంటనే స్నేక్ క్యాచర్ కిరణ్‌కుమార్‌కు సమాచారం అందించారు. ఆయన వచ్చి బాత్ రూమ్‌ను పరిశీలించగా నాలుగు పాము పిల్లలు కనిపించాయి. ఎంతో చాకచక్యంగా అయన వాటిని పట్టుకోవడంతో నివాసితులు ఊపిరి పీల్చుకున్నారు.



వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



ఆర్కే బీచ్‌లో హనుమాన్ శోభాయాత్రలో భాగంగా బైక్ ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న సీఎం రమేశ్, విష్ణుకుమార్‌రాజు, జీవీఎల్, మాధవ్, తదితరులు

» భారీగా తరలి వచ్చిన భక్తులు
» ఆకట్టుకున్న బైక్ ర్యాలీ

బీచ్ రోడ్డు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : హనుమంతుడు లంకలో సీతా మాతను కనుగొని ఆ నగరాన్ని దహనం చేసే రోజుకు గుర్తుగా ప్రతి ఏటా హనుమాన్ జయంతిని జరుపుకోవడం మన సంప్రదాయమని ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం ఆర్కే బీచ్ వద్ద హనుమాన్ శోభాయాత్ర ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరాశర సంహిత ప్రకారం.. వైశాఖ మాసం బహుళపక్ష దశమి రోజున హనుమాన్ జన్మించారని తెలిపారు. భారతీయ హిందూ సంప్రదాయ పండుగగా హనుమాన్ జయంతి జరుపుకోవడం గొప్ప విషయమన్నారు. భారతదేశంలోని ప్రతి రాష్ట్రంలో హనుమాన్ జయంతి వేడుకలు సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారని తెలిపారు. బీజేపీ నగర అధ్యక్షుడు ఎంఎంఎన్ పరశురామ్‌రాజు మాట్లాడుతూ ఏటా హనుమాన్ జయంతి వేడుకలు జరుపుకోవడం ఆచారంగా వస్తోందన్నారు. అనంతరం పార్కు హోటల్ నుంచి బీచ్ రోడ్డులోని కాళీమాత ఆలయం వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, బీజేపీ నేతలు జీవీఎల్ నరసింహారావు, పీవీఎన్ మాధవ్, తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఆంజనేయ విగ్రహం

సమసిన ఇసుక రవాణా వివాదం

భీమునిపట్నం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : శ్రీకాకుళం, విశాఖ జిల్లాల ఇసుక క్వారీ లారీల అసోసియేషన్ సభ్యుల మధ్య తలెత్తన వివా దం శనివారం పరిష్కారమైంది. భీమిలి ఆర్‌డీఓ కార్యాలయంలో రెండు జిల్లాల సభ్యులు చర్చలు జరిపారు. ఇద్దరూ ఒక అంగీకారానికి వచ్చారు. ప్రతిరోజూ శ్రీకాకుళం నుంచి ఇసుక లోడుతో వస్తున్న లారీలను ఆనందపురం జంక్షన్‌లో అర్ధరాత్రి వేళ విశాఖ జిల్లాకు చెందిన అసోసియేషన్ సభ్యులు (సుమారు 200 మందికి పైగా) అడ్డుకోవడంతో వివాదం తలె త్తింది. దీంతో శ్రీకాకుళం జిల్లా యజమానులు పోలీసు కమిషనరుకు ఫిర్యాదు చేశారు. సిపి శంఖబ్రత బాగ్చి ఆదేశాలమేరకు నార్త్ ఏసీపీ అప్పలరాజు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఈమేరకు భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్ సమక్షంలో చర్చలు జరిపారు. విశాఖ జిల్లా క్వారీ లారీల అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ తక్కువ టన్నుల లారీల్లో ఎక్కు వ టన్నుల ఇసుక రవాణా చేస్తూ, నగరంలో అమ్మకాలు చేస్తున్నారని ఆరోపించారు. వారికి శ్రీకాకుళంలో ఇసుక లభ్యం కావడంతో తక్కువ ధరకు ఇస్తున్నారని, విశాఖ జిల్లా వారు శ్రీకాకు ళం వెళ్లి ఇసుక తీసుకురావలసి వుందన్నారు. దీనిపై చాలా వరకూ వాదోపవాదనలు జరిగిన తర్వాత, ఆర్డీవో మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక రవాణా చేయాలని, ఓవర్ లోడుతో రవాణా చేయడం నిబంధనలకు విరుద్ధమేనని స్పష్టం చేశారు.నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దీంతో నాలుగు యూనియన్లు ఏకాభిప్రాయానికి వచ్చి నిబంధనల ప్రకారం ఇసుక రవాణా చేస్తామని అంగీకరిస్తూ పత్రాలను ఆర్డీవోకు అందజేశారు. అనంతరం అంగీకార పత్రాన్ని ఆనందపురం సీఐ వాసునాయుడుకు కూడా అందజేశారు. ఈ కార్య క్రమంలో విశాఖ క్వారీ లారీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మద్దిల వెంకటరమణ, ఆనందపురం సింహాద్రి లారీ అసోసియేషన్ అధ్యక్షుడు బంక శ్రీను, ఆనందపురం మణికంఠ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు బోడసింగి రాంబాబుతో పాటు శ్రీకాకుళం జిల్లా క్వారీ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్, ఆయా యూనియన్ల సభ్యులు, మైనింగ్, ఆర్టీఏ అధికారులు, భీమిలి, ఆనందపురం సీఐలు తిరుమలరావు, వాసునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ఫలితాల్లో 'ఎసెంట్ ' విజయకేతనం

సిరిపురం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ఎసెంట్ జూనియర్ కాలేజీ ప్రభంజనం సృష్టించిందని కళాశాల ప్రిన్సిపాల్స్ బి.శ్రీనివాసరావు, ఎం.గౌరినాయుడు తెలిపారు. ఎంపీసీ గ్రూప్ ప్రథమ సంవత్సరంలో తమ విద్యార్థులు 95.8 ఉత్తీర్ణతా శాతం, ద్వితీయ శాతం ఎంపీసీ గ్రూప్‌లో 98.2 శాతం విద్యార్థులు సాధించారన్నారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో కె.నైనిష 466/470, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూప్‌లో కె.వాసవీప్రియ 988/1000 మార్కులు సాధించినట్టు తెలిపారు. 811 మంది ప్రథమ సంవత్సరంలో విద్యార్థులకు 193 మంది విద్యార్థులు 95 శాతానికి పైగా మార్కులను, 378 మంది విద్యార్థులు 90 శాతంపైగా స్కోర్‌ను సాధించారన్నారు. మొత్తం 655 మంది విద్యార్థులు ఏ గ్రేడ్ మార్కులను సాధించారన్నారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూప్ విద్యార్థులకు 18 మంది విద్యార్థులు 98 శాతం పైగా స్కోరును, 157 మంది విద్యార్థులు 95 శాతం స్కోరు, 370 మంది విద్యార్థులు 90 శాతం మార్కులను సాధించినట్టు తెలిపారు. మొత్తంగా 661 మంది విద్యార్థులు ఏ గ్రేడ్ సాధించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఈ విధంగా మార్కులు సాధించేందుకు అధ్యాపకుల కృషి ఎంతో ఉందని అభినందించారు.



కె.నైనిష కె.వాసవీప్రియ

కి'లేడీ' దేవీరావు అరెస్టు

ఎంవీపీ కాలనీ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : కిలేడీ దేవీరావును ఎంవీపీ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కకు తరలించారు. దేవీరావు అనే మహిళ తనను మోసం చేసిందని భీమిలి ప్రాంతానికి చెందిన అత్తిలి తరుణ్‌కుమార్ అనే వ్యక్తి ఫిర్యాదు చేయడం, తాను సొమ్మును ఎంవీపీ స్టేషన్ పరిధిలో ఇచ్చానని చెప్పడంతో కేసును ఇక్కడి పోలీసులు నమోదు చేశారు. తాను ఆదాయ పన్నుల శాఖలో అధికారినని, ఉద్యోగాలు వేయిస్తానని చెప్పుకోవడంతో పాటు నకిలీ కాల్ లెటర్లు కూడా సృష్టించినట్లు పోలీసుల విచారణలో బయట పడింది. అలాగే ఈమె బాధితులు చాలా మంది ఉన్నట్లు విచారణలో వెల్లడైంది. కాగా, కొద్ది కాలం క్రితం ఆరిలోవ పోలీసులు కూడా ఓ కేసులో ఈమెను అరెస్టు చేయడం గమనార్హం.

SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్ 2),భవనం సంఖ్య 02,వేరం క్యూ పార్క్,జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలంపాటను మేము వేలం వేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యల ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

AUCTIONDATE 22.04.2025,SHRIRAM FINANCE LTD,ZONAL OFFICE,D.NO-14-1-2/B,GROUND FLOOR,NOWROJI ROAD,MAHARANI PETA, VISAKHAPATNAM - 530002,

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
CHWTRPJ2410010001	CHINTAPALLI NOOKARAJU	VZGCTPJ2410140001	VENKATA SIDDHARTHA DANDE
CHWTRPJ2410280007	KUMAR BODDURU	MRNPTPJ2410080004	SRINU YAMMALA
CHWTRPJ2406260007	UJADA UMAMAHESWARARAO	MRNPTPJ2410210002	SANTHOSH KUMAR KORADA
		VIZA2PJ2410190003	MULA CHAITANYA
VZGCTPJ2410090001	RAVI TEJA	GJWKAPJ2410160007	CHALLA MOUNIKA

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ ఎ.జగదీష్‌ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిభంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబందించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 12.04.2025 అధీకృత అధికారి
స్థలం: విశాఖపట్నం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

